ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## బుధవారం, డిసెంబర్ 26, 2001

**11శా. స. VI స. వాల్యూం -- III సంబరు --6**

**శకసంవత్సరము – 1923, పుష్యం –5**

***WEDNESDAY, THE 26th DECEMBER, 2001***

**11 L.A. VI S. VOL-- III No. 6**
**5 - PAUSH , 1923 - S.E.**

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము : ఆరవరోజు )

## బుధవారము, డిసెంబర్ 26, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. సభాసమక్షంలో ఉంచిన పత్రము
6. ప్రభుత్వ బిల్లు

   2001, సాధారణ అమ్మకపు పన్ను (రెండవ సవరణ) బిల్లు
7. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

1.రాష్ట్రంలోని ఎయిడెడ్ అధ్యాపకుల సమస్యలను గురించి

2. కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్.డి.డి.బి. లోగోను ఉపయోగించుట గురించి

8. ప్రకటన

బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

9. 3o4వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో హెచ్.ఐ.వి. (ఎయిడ్స్) నివారణకు తీసుకున్న చర్యల గురించి

-------

## సభా కార్యక్రమము

(సభ ప్రారంభం అయిన వెంటనే కాంగ్రెస్ పార్టీ మరియు సిపిఐఎం పార్టీ సభ్యులు ''ఎస్.సి., ఎస్.టి., బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, స్వర్ణాంధ్ర నాటకం-నిరుద్యోగాంధ్ర నిజం, ఖాళీగా వున్న 4500 గ్రూపు-2 పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న 1.50లక్షల పోస్టులను భర్తీ చేయాలి'' అని వ్రాసి వున్న పేపర్ ప్లేకార్డ్స్‌ను ప్రదర్శిస్తూ తమ తమ సీట్లలో నిలబడ్డారు.)

SRI B. GOPAL KRISHNA REDDY: They can raise the issue in appropriate form.

MADAM SPEAKER: Let me read the adjournment motions. The adjournment motion given notice of by ……

**(Interruptions)**

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) : అధ్యక్షా, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న ఎస్.సి., ఎస్.టి. పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోర్టు స్పష్టంగా చెప్పడం జరిగింది. వీరు కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరిస్తున్నారు. ఉపాధి లేక నిరుద్యోగ యువకులు ప్రక్కదారి పడుతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : అధ్యక్షా, నీళ్ల కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణిస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్ ఏమోగాని రాష్ట్రం శవాంధ్రప్రదేశ్‌గా మారుతోంది. దాన్ని గమనించడం లేదు ప్రభుత్వం .

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం ఇదే హౌస్‌లోనే స్టేట్‌మెంటు ఇచ్చింది. ఈరోజు, రేపు అనుకుంటూ ఎన్నాళ్లు ఈవిధంగా ప్రొలాంగ్ చేస్తారు? అక్కడ నిరుద్యోగ యువకులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ప్రభుత్వమేమో దున్నపోతు మీద వర్షం కురిసినట్లు వ్యవహరిస్తోంది. ఈ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుందా? లేదా? దయచేసి చెప్పండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) : అధ్యక్షా, ఇది కానిస్టిట్యూషనల్ రైట్. ఖాళీగా వున్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకపోతే ఎలా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈ పోస్టులను భర్తీ చేయాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. నోటిఫికేషన్ ఇచ్చి కూడా భర్తీ చేయడం లేదు. ఈరోజు రేపు అని ఎప్పటికపుడు ప్రభుత్వం దాటేస్తోంది. నిరుద్యోగ యువకులంతా ఉపాధి లేక ప్రక్కదారి పడుతున్నారు. వాళ్లంతా బాగా చదువుకున్న వాళ్లు. ఒక్కొక్కరు రూ.30వేలు, 40 వేలు ఖర్చు పెట్టి కోచింగ్ కూడా తీసుకున్నారు. ప్రభుత్వం పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఏడుగురు నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తునారు. అయినప్పటికీ ప్రభుత్వానికి ఎటువంటి కన్‌సర్న్ లేదు. దీని మీద డిస్‌కస్ చేయాలని మీరు ప్రభుత్వానికి డైరెక్షన్ ఇస్తే మీకు కూడా మంచి పేరు వస్తుంది అధ్యక్షా .

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రూల్ 77 ఒక సారి చూస్తే,... Rule 277 (ix) " shall not obstruct proceedings hiss or interrupt and shall avoid making running commentaries when speeches are being made in the House. " Similarly, the sub rule (xv) says that " shall not display flags, emblems or any exhibits in the House without the permission of the Speaker. " అధ్యక్షా, మనం ప్రతిరోజూ చూస్తున్నాం . క్రిందటి సారి కూడా నేను చెప్పడం జరిగింది. ప్రతి రోజు ఎజెండా కాకుండా వేరే సబ్జెక్ట్ తీసుకొచ్చి, స్పీకర్ పర్మిషన్ ఇవ్వకుండానే డిస్‌ప్లే కార్డ్సు తీసుకొచ్చి ప్లెజర్స్ తీసుకరావడం రూల్స్‌కు, సాంప్రదాయానికి వ్యతిరేకం . ప్రతి రోజు కూడా 15నిముషాలు, 20 నిముషాలు క్వశ్చన్ అవర్‌లో వృధా చేసే కార్యక్రమాలు చేపడుతన్నారు వీళ్లు. ఇది ఎంతవరకు సమంజసం? I request the Hon'ble Speaker to give a ruling on this specific point. ప్రతి రోజూ స్పీకర్ పర్మిషన్ లేకుండా, రూల్స్, సాంప్రదాయాలు పాటించకుండా ఈవిధంగా వ్యవహరిస్తుండడం వల్ల మిగతా ఎజెండా అంతా కూడా మూలన పడి క్యారీఫర్‌వర్డ్ అవుతోంది. వాళ్లకు ఏదైనా కావాలనుకున్నపుడు రెండు, మూడు గంటలు మాట్లాడి కాలాన్ని వృధా చేసున్నారు. ఈవిధంగా ప్రతి రోజూ సాంప్రదాయాలను, రూల్స్‌ను వాయిలేట్ చేస్తూ వారికిష్టమైన పద్ధతిలో నడుచుకోవడం మంచి పద్ధతి కాదు. మీరు దానిపై రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. We have already given notice of adjournment motions. ఆ విషయాన్ని ప్రక్కన పెట్టి గవర్నమెంటును save చేయడం కోసం Legislative Affairs Minister గారు ఈవిధంగా advocacy చేయడం మంచిది కాదు. ఇది ఎంతో ప్రాధాన్యత గల పబ్లిక్ ఇష్యూ. It is clearly

mentioned in the rules. Being the Minister for Legislative Affairs, he knows every thing. మేము adjournment motion ఇచ్చిన తర్వాత దాన్ని మిస్ఇంటర్‌ప్రిట్ చేసి చెప్పడం సరైనది కాదు.

SRI D. NAGENDER: Madam, point of clarification. Hon'ble Minister for Finance and Legislative Affairs has just now told us the Rule position. We are also aware of the Rules. This is an important issue. దీన్ని ప్రక్కదారి పట్టించే విధంగా బాధ్యత గల మినిస్టర్‌గారు మాట్లాడితే ఎలా?

మేడమ్ స్పీకర్: రాజశేఖర్ రెడ్డిగారూ, ఈవిధంగా చేస్తే ఎలా? మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

(ఈ దశలో నిలబడి వున్న కాంగ్రెస్ మరియు సిపిఐఎం పార్టీ సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నారు.)

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి (పులివెందల) : అధ్యక్షా, ఈరోజు మొత్తం గ్రూప్-2 పోస్టులను భర్తీ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. గ్రూప్-2 రిక్రూట్‌మెంటు కోసం దాదాపు మూడు లక్షల మంది రిటెన్ ఎగ్జాము వ్రాశారు. ఆ పోస్టులను భర్తీ చేయకపోవడంలో వారందరి తరఫున ఏడుగురు నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ విషయానికి సంబంధించి మనం బిఏసిలో చర్చించి ఒక షార్ట్ డిస్కషన్ కూడా ఏర్పాటు చేసుకున్నాం . కాని దురదృష్ట వశాత్తు they are not seeing the light of the day.

మేడమ్ స్పీకర్: రాజశేఖర్ రెడ్డిగారూ, మీరు డీవియేట్ అవుతున్నారు. దయచేసి కూర్చోండి. నేను చెప్పేది కూడా వినండి. మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను, ముందు నేను చెప్పేది వినండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా,ఈ విషయానికి సంబంధించి మనం బిఏసిలో మాట్లాడుకుని షార్ట్ డిస్కషన్ పెట్టుకున్నాం . but they are not seeing the light of the day. అసెంబ్లీ సెషన్స్ ఒక్క రోజు కూడా ఎక్స్‌టెండ్ చేయరు, ఈవెనింగ్స్ కూర్చోరు. షార్ట్ డిస్కషన్స్ టేకప్ చేయడానికి అవసరమనుకుంటే ఈవెనింగ్స్ కూర్చుందాం .
ఉ. 8.40

ఈ రోజు నుండి 31వ తేది వరకు ఆరు రోజులున్నాయి. ఈ ఆరు రోజులైనా సాయంత్రం పూట కూర్చుందాము. కనీసం 1 లేక 2 డిస్కషన్సు అయిన అవడానికి అవకాశం ఉంటుంది. సబ్జక్ట్సు అవడం లేదు. ప్రభుత్వ మొండి వైఖరి తగ్గడం లేదు. కనీసం ఈవినింగ్సు కూర్చుని ప్రజాసమస్యలు చ ర్చించాలంటే వినడం లేదు. షార్ట్ డిస్కషన్స్ ఈ రోజు ఎజెండాలో ............

మేడమ్ స్పీకర్: ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్ . ఐ హావ్ గివెన్ యు యాంపుల్ టైమ్.

(కాంగ్రెసు సభ్యులు నుండి అంతరాయం)

ఎంతసేపండీ? నేను టైమ్ ఇవ్వలేదా? ఎంత అవకాశం ఇచ్చానండీ? నేను చెప్పేది వినకుంటే ఎలా? ఐ హవ్ గివెన్ యాంపుల్ టైమ్. మీరెంత సేపు మాట్లాడితే అంత సేపు మైకు ఇవ్వమంటే ఎలా? ఇటీజ్ నాట్ కరెక్ట్. నన్ను బిజినెస్ నడపమంటారా, లేదా? కనీసం నేను చెప్పేది వినాలా, వద్దా? అలాంటప్పుడు స్పీకర్ ఎందుకండీ?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: వి ఆర్ ఆల్‌సో మెంబర్స్.

మేడమ్ స్పీకర్ః ఐ నో ఇట్. ఐ హావ్ గివెన్ యు యాంపుల్ టైమ్. ఏమి చేయమంటారు? స్పీకర్ చెప్పింది వినాలి కదా.

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డిః మేడమ్, వాళ్లు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) ః ప్రజా సమస్యల గురించి వినాలి కదమ్మా. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి మైకు ఇవ్వండమ్మా.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః మైకు కోసం ప్రతి రోజు మేము కొట్లాడ వలసి వస్తుంది.

( కొంతమంది పాలకపక్ష సభ్యుల నుండి అభ్యంతరం)

మేడమ్ స్పీకర్ః నేను చెప్పేది వినాలి కదా. స్పీకర్ సేస్ సమ్‌థింగ్. స్పీకర్ అంటే గౌరవం లేకపోతే ఎలా? నేను ఏమి చెప్పబోతున్నాననేది వినాలి కదా. మేము వినమంటే ఎలా? ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్.

(సభ్యులంతా వారి వారి సీట్లలో కూర్చున్నారు.)

గౌరవ సభ్యులకు ఒక్కటే మనవి చేస్తున్నాను. బిఏసిలో క్లియర్‌గా మాట్లాడడం జరిగింది. అన్ని విషయాలు చర్చించాలని అనుకున్నాము. రూల్ 74 మీద చర్చ 20 నిమిషాలు, 304 మీద 40 నిమిషాలలో చర్చ పూర్తి చేయాలని అనుకున్నాము. పార్టీకి సంబంధించినప్పుడు ఆ పార్టీ వారు పది లేక పదిహేను నిమిషాల సేపు , గవర్నమెంట్ రిప్లై పది లేక పదిహేను నిమిషాల సేపు ఉంటుంది. పార్టీలకు సంబంధించిన వారికి మూడు నిమిషాల చొప్పున 304లో అవకాశం ఇవ్వడం జరుగుతుంది. పూర్తి చేసుకొని షార్ట్ డిస్కషన్సుకు వెళదామంటే అనుకున్న టైమ్‌లో ఏది పూర్తి చేయడం లేదు. 304 కాని రూల్ 74కాని మనం అనుకున్న టైమ్‌లో ఏదీ పూర్తి కావడం లేదు. ఆ విధంగా అయ్యేసరికి షార్ట్ డిస్కషన్సు చర్చకు రావడం లేదు. సభ్యులంతా సహకరించినట్లయితే అన్ని విషయాలపై మాట్లాడే అవకాశం ఉంటుంది. రూల్ 74, 304లో త్వరగా పూర్తి చేసుకుంటే షార్ట్ డిస్కషన్సు కూడా పూర్తి చేయవచ్చు. ఆ విధంగా జరిగినట్లయితే మీకు నచ్చినట్లు చేయడం జరుగుతుంది. ఆ విధంగా చేయకుండా అన్ని విషయాలు కావాలంటే ఇటీజ్ వెరీ డిఫికల్ట్. ఈ విధంగా చేస్తే స్పీకర్ ఏమి చేయగలుగుతుంది. సభ్యులందరూ సహకరించాలి. ఆల్ పార్టీస్ మెంబర్స్ అందరూ సహకరించినట్లయితే, అన్నిటి మీద డిస్కషన్సు చేయడానికి అవకాశం ఉంటుంది. అందరూ ఆ విధంగా సహకరించాలని కోరుతున్నాను. ఫ్లోర్ లీడర్సు అందరూ బిఏసిలో నా ఛాంబర్‌లో లోపలికి వచ్చి మాట్లాడడం జరిగింది. ఒక ఇష్యూ గురించి అవకాశం ఇచ్చిన తరువాత వేరే ఇష్యూపై మాట్లాడుతూ ఉంటే, ఏ విధంగా టైమ్ సేవ్ చేయగలము? ఏ విధంగా డిస్కస్ చేయగలము? ఆల్ ఫ్లోర్ లీడర్సు అందరూ వారి సభ్యులతో కోపరేట్ చేయమని చెప్పండి. ఆ విధంగా చేస్తే అన్ని విషయాలపై మాట్లాడే అవకాశం ఉంటుందని చెబుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః గవర్నమెంటుకు చెప్పలేదు.

మేడమ్ స్పీకర్ః వారు కూడా సభ్యులేనండీ.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మీరు చెప్పింది కరెక్ట్. ఖచ్చితంగా , కరెక్ట్‌గా మాట్లాడారు. మీరు మాట్లాడిన దానిలో ఇసుమంతైనా తప్పు లేదు. రూల్ 74 ఇరవై నిమిషాలలో అయిపోవాలి. రూల్ 304 నలభై నిమిషాలలో అయిపోవాలి. వి విల్ కోపరేట్. ప్రతి రోజు రెండు లేక మూడు షార్ట్ డిస్కషన్సు రావాలి. వీలైనన్ని సమస్యలు అసెంబ్లీ ద్వారా చర్చించాలి. సబ్జక్ట్ మేటర్‌ను బట్టి ప్రభుత్వం వైపు నుండి వచ్చే రెస్పాన్స్‌ను బట్టి ఒక్కో సబ్జక్టు ఎక్కువ టైమ్ ఎక్కువ తీసుకుంటుంది. పార్లమెంటులో కాని, విదేశాలకు సంబంధించిన పార్లమెంటులో కాని, వేరే రాష్ట్రాల అసెంబ్లీలలో కొన్ని సబ్జక్టుల మీద ఎక్కువ టైమ్ తీసుకుంటాయి. ఎయిడ్స్ మీద కాని, ఫ్యామిలీ ప్లానింగ్ మీద కాని చర్చ త్వరగా పూర్తి చేయవచ్చు. యునానిమస్ రెజల్యూషన్ చేసుకొని త్వరగా పూర్తి చేయవచ్చు. ఒక్కోసారి కాంట్రవర్షియల్ సబ్జక్ట్స్ ఎక్కువ సమయం తీసుకుంటాయి. నెంబర్ ఆఫ్ డేస్ పెంచమని అడుగుతున్నాము. దానికి సంబంధించి ప్రభుత్వం ఏ కొంచెం కూడా స్పందించడం లేదు. ఎట్టి పరిస్థితులలోను పెంచమంటున్నారు. దీనికి బాధ్యత ప్రభుత్వానిదే. నెంబర్ ఆఫ్ డేస్ పెంచకపోతే కనీసం సాయంత్రం సమయంలో కూర్చుందాము. సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు కూర్చుందాము. నెంబర్ ఆఫ్ వర్కింగ్ అవర్స్ పెంచుకుందామంటే ఒప్పుకోకుంటే ఎలా? ప్రజాస్వామ్యంలో అతి ముఖ్యమైనది **చర్చ.** ఆ చర్చ ద్వారా పరిష్కారం రావాలి. రాష్ట్రంలో చాలా అత్యున్నతమైనది సభ. దీనికి వీలైనంత ఎక్కువగా సమయం కేటాయించాలి. ఇక్కడ ప్రజా సమస్యలు ఎక్కువగా చర్చించాలి. నెంబర్ ఆఫ్ డేస్ ఒప్పుకోవడం లేదు. నెంబర్ ఆఫ్ వర్కింగ్ అవర్స్‌కు ఒప్పుకోండి. నెంబర్ ఆఫ్ డేస్ పెంచమంటే, యువార్ వెరీ అడమెంట్ ఆన్ దట్. ఇంకా ఆరు రోజులుంది. 1 లేక 2 సమస్యలు చర్చించుదాము. ఏడుగురు విద్యార్థులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. అనెంప్లాయ్‌మెంట్ ప్రాబ్లమ్ గురించి షార్ట్ డిస్కషన్ ఉంది. రేపు చర్చకు వస్తుందని నమ్మకం లేదు. 22వ తేది, 23వ తేది డిస్కస్ చేయవలసినవి ఇంకా పూర్తి కాలేదు.

ఉ. 8-50

ఇవన్ని కూడా పెండింగు వున్నాయి . ఇంకా ఫైనాన్షియల్ ఇరెగ్యులారిటీస్‌కు సంబందించి పెండింగు వున్నాయి . కృషి బ్యాంకు కూడా వుంది . 610 జీవో కూడా పెండింగు వుంది . నేను అనేది ఏమిటంటె, ఇవన్ని కూడా డిస్కస్ చేయాల్సిన అవసరం వుంది . ప్రతి రోజూ సాయంత్రం కూర్చుందాము . సా . 4 గంటల నుంచి 8 గంటలవరకు కూర్చుందాము . ఆ మేరకు ఒప్పుకోండి, సమస్య వుండదు .

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, my point of order relates to Rule 38. The House has to start with the Question Hour unless the Hon'ble Speaker decides otherwise. మాకు కూడా ప్లామ్ వుంది . బి.ఎ.సి.లో కూడా తమకు ఒక విజ్ఞప్తి చేశాము . All the rules are violated in letter and spirit and the blame is thrown on others. తమకు విజ్ఞప్తి ఏమి చేశామంటె – Time of the House in any Parliamentary Democracy anywhere in the world is divided among various political parties according to their strength. Now, this has been violated in this 11th House with impunity. తమకు విజ్ఞప్తి ఏమి చేశామంటె, దయచేసి ఈరోజు టైమ్ ఎలా వినియోగించుకున్నాము అని రేపు పొద్దున తమకు చెప్పగలిగితే హౌసులో it will be an exposure as to who is doing what. మేము ఏదో తప్పు చేసినట్లు, రూల్సు వయలెట్ చేయడం– అభాండాలు స్పీకరుగారిపై పెట్టడం న్యాయమైన పద్ధతి కానే కాదు . We are deprived of Question Hour and Zero Hour mentions. తమరు ఇచ్చిన బులిటిన్ ప్రకారం జరగాలి . No allegation of defamatory nature is supposed to be raised in Zero Hour. Despite the same, it is being raised. People's problems are not brought here. Who is responsible for this? One Member of a Party has come to the Podium of the House and stalled the business. Placards are being brought regularly day in and day out. These are the scenes that we are witnessing every day. Rule 63 is very clear as to what should be the Adjournment Motion. That is being flouted with impunity. They are trying to hold the House to ransom. దీని నుంచి తమరు దయచేసి రక్షించాలి . In any democracy, the

Opposition has the right to say what it wants. The Government of the day has to respond to the same because the people have given to the Government the responsibility to function. ఇవన్ని మర్చిపోయి, మేము చెప్పిందే జరగాలి అంటె – This is a feudal attitude. I request you to give a ruling so that these people who are in disguse of being democrats are exposed.

డా . ఎం .వి . మైసూరారెడ్డి (కమలాపురం) ః మేడమ్ స్పీకర్ , రూలు 38లో క్లియర్‌గా వుందని తెలుసు . కాని, మమ్మల్ని మాత్రం శ్రీ అశోకగజపతిగారి నుంచి రక్షించండి మేడమ్.

SRI Y. RAMAKRISHNUDU: They are bringing every day placards without permission of the Hon'ble Speaker. This type of attitude is not good. It is totally in violation of the rule. No Member shall bring anything inside the House.

MADAM SPEKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding un-employment problem due to non-filling up of Group-II and other posts and abolition of posts in the State; and another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding non-filling up of Group-II posts and postponment of DSC stating various reasons thereby causing agitation in the minds of the un-employed youth in the State have been dis-allowed.

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి ః అమ్మా, స్పీకరుగారు నేను అడిగింది – కారణాలు చెప్పి, ఈవినింగు కూర్చుందామని అడిగాను . ఆరు రోజులు మాత్రమే అసెంబ్లి సమావేశాలు ఉన్నాయి . చర్చించాల్సిన అంశాలు చాలా వున్నాయి . నంబర్ ఆఫ్ డేస్ పెంచడానికి ఇష్టం లేకుంటె, కనీసం వున్న నంబర్ ఆఫ్ డేస్‌లో ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు కూర్చుందాము . ప్రతి రోజు కనీసం రెండు షార్టు డిస్కషన్స్ కంపిట్ అవుతాయని అడిగాను . దయచేసి రెస్పాండు కావాలి .

శ్రీ వై. రామకృష్ణుడు ః ఫస్టు రోజు, బిఎసి . మీటింగు రోజునే డిసైడ్ చేశాము . ఈ హౌసు ఎన్ని రోజులు, ఎన్ని గంటలు కూర్చోవాలని డిస్కస్‌చేసి, ఫైనలైజ్ చేయడం జరిగింది . ప్రతి రోజు కూడా, ఇంకో గంట ఎక్కువ కూర్చుంటాము అనడంలో, ఆ విధానంతో వుంటె, ఏదో ఇక్క డ ప్రభుత్వం కూర్చోవడం లేదు అనే ఆలోచన కాదు . ఏదో చెప్పాలని చెప్పడం తప్పపప – ఒకసారి ఆలోచిస్తే, ఎన్ని రోజులు జరిగినా, అసెంబ్లి సమావేశాలలో ఒకసారి పరిశీలించి చూడాల్సిన అవసరం వుంది . ఈరోజు 30 నిమిషాలు వృధా అయింది . ప్రతి రోజు 15 – 30 నిముషాలు వృధా చేస్తూ న్నారు . ఫస్టు రోజు క్వశ్చన్ అవర్ లేదు . రోఆ 15 – 30 ని . వృదా చేస్తూ వుంటె, ఇంచుమించు 2 గంటల సమాయాన్ని ఇప్పటివరకు వృధా చేసింది ఎవరు అని అడగాలి . ఈ రెండు గంటలు సమయాన్ని వృధా చేయకుంటె, మన్న అన్ని విషయాలు కూడా చర్చించే అవకాశం వుంటుందా లేదా అనేది ఒక పాయింటు . మొదటి రోజు చూశాము – రెండవ రోజు మాకు 100 రోజులు కావాలని ఇంచుమించు ఒక గంట వేస్టు చేయడం జరిగింది . రెండు గంటలు క్వశ్చన్ అవర్‌ను పాడుచేయడం జరిగింది . నిన్నగాక మొన్న రూలు 74కు ఎంత టైమ్ తీసుకున్నారో తెలుసు . రూలు ప్రకారం మినిష్టరుగారు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత ఒకటి, రెండు క్లారిఫికేషన్స్‌కు సమయం తీసుకోవాలి . అంతకంటె, ఇంకా ఎక్కువ సమయాన్ని, 15 ని . ఎక్కువ తీసుకోవడం, సుమారు 2 గంటల 10 ని . మాట్లాడిన తరువాత ఒక సొల్యూషన్ లేకుండాపోతే ఎలా? ఇష్యూ ఇంపార్టెంటు కావచ్చు . Government is always prepared to answer whatever questions they raise on the Floor of the House. మీరు టైమ్ వృధా చేసుకుంటూ, రూల్సు పాటించకుండా, టైమ్‌ను పాటించకుండా స్పీకరుగారిని గౌరవించకుండా, ఈ విధంగా ప్రవర్తిస్తాము – మాకు ఇంకా ఎక్కువ రోజులు పెట్టండి? ఇంకా ఎక్కువ గొడవ చేయడానికి అవకాశం వుంటుందనే విధంగా మాట్లాడడం మంచిది కాదు . బిఎసి .మీటింగులో క్యాటగారికల్‌గా చెప్పాము . Eleven days will be our working days and these are the Hours of the House.

(ఇంటరప్షన్స్ )

ఈ అసెంబ్లిని ఇష్టం వచ్చినట్లు నడిపించడానికి చూడకూడదు .  రూల్సుకు అబైడ్ కావాలి . రూల్సును అందరూ పాటించాల్సిన అవసరం వుంది .  గవర్నమెంటు కూర్చోవడం లేదని కాదు .  బిల్సు ఉన్నాయి– రేపు కంప్లీట్ చేయాలి .  గవర్నమెంటు బిజినెస్ కూడా వుంది .  మీ బిజినెస్ కాదు గవర్నమెంటు బిజినెస్ కూడా వుంది . Government is never afraid of discussing any issue on the Floor of the House provided they discuss in a proper way. ఇష్టం వచ్చినట్లు హౌసును ఇన్ని రోజులు పెట్టండి? అని అనడం సం ప్రదాయం కాదు . I want a ruling to be given by the Speaker as to how the Opposition Leader should behave.
ఉ. 9.00

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్ స్పీకర్, I am extremely sorry about the observations made by the Hon. Minister. మేము అసెంబ్లీని ఎక్కువ రోజులు పెట్టమని, ఎక్కువగా గొడవ చెయ్యడానికి అవకాశం వస్తుందని అన్నామట. ఎక్కువ రోజులు పెట్టండి, ఎక్కువ గొడవలు చేస్తాము అని అన్నామా? చాలా అన్యాయం. ఈ విషయం ఎప్పుడయిన అన్నామా? క్లారిఫై చెయ్యాలి. సభలో కానీ బి.ఎ.సిలో కానీ ఎక్కువ రోజులు పెట్టండి, మేము ఎక్కువ గొడవ చేస్తాము అన్నామని ఆయన గారు అంటున్నారు. మేము అన్నామా? అనని మాటలు అన్నట్లుగా చెప్పడం చాలా తప్పు. I am absolutely sorry. మేము హౌస్ సమయాన్ని వృధా చేస్తున్నాము అంటున్నారు. సమయం వృధా కావడానికి ఏ ఒక్కరూ బాధ్యులు కాదు కేవలం ప్రభుత్వం తప్పు. ప్రభుత్వం యొక్క ఇన్సెన్సిటివ్‌నెస్, స్పందన లేకపోవడం, పూర్తిగా మొండి వైఖరి, పూర్తిగా వాస్తవాలను వక్రీకరించడం, సత్యదూరం అయిన విషయాలు మటుకే మాట్లాడడం, ఏదయినా మాట్లాడితే విషయాలు బయటకు వస్తాయని భయం వారిలో ఉండడం, అసెంబ్లీ ఎక్కువ రోజులు జరిగితే కుంభకోణాలు బయటకు వస్తాయని అనుమానం ఉండడం, వీటి వల్ల ఎక్కువ రోజులు సభ నడపడానికి ఒప్పుకోవడం లేదు. మేము అంటున్నాము.

(అధికార పక్షం నుండి అంతరాయం )

మంత్రిగారు ఒప్పుకున్నారు. కొన్ని కొన్ని సమస్యల మీద ఎక్కువ సమయం అవసరం వస్తుందని అన్నారు. కొన్ని సమస్యల ఇంపార్టెన్స్‌ను బట్టి తీసుకోవలసి వస్తుంది. అటువంటి సమస్యల ప్రాముఖ్యతను బట్టి, అజెండా మధ్యాహ్నం గం. 1.30కు కాకపోతే సాయంత్రం గం.4.00 నుంచి కూర్చుందాము అని అంటున్నాము. సాయంత్రం కూడా ఎక్కువ సమయం శ్రమ పడడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వారు కూడా సిద్ధపడాలి. ప్రతి ఒక్కరు సిద్ధపడాలి. ఇటువంటి ప్రజా ప్రాముఖ్యం గల విషయాలు వచ్చినప్పుడు సాయంత్రం కూర్చుందాము అంటే ప్రభుత్వానికి ఏం ఇబ్బంది? నాలుగు గంటలు సాయంత్రం ఎక్కువ కూర్చుంటే అడిషినల్‌గా ఏమీ ఇవ్వనక్కర లేదు కదా? స్టాఫ్ ఎక్కువ ఇవ్వరు కదా? ముఖ్యమంత్రిగారు 18 గంటలు పని చేస్తున్నారు. 12 గంటలు మనం అయినా మనం పని చెయ్యలేమా? దయచేసి ఆలోచించండి. 12 గంటలు పని చెయ్యడానికి ఏం ఇబ్బంది? కాస్త ఎక్కువ కష్టపడడానికి సిద్ధపడండి మంత్రిగారూ. మేము సిద్ధంగా ఉన్నాము. మీరు కూడా ఎక్కున కష్టపడండి. ఈ ఆరు రోజులు సాయంత్రం కూర్చుందాము.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ . . .

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్ మంత్రిగారు రెస్పాండ్ కూడా కారా?

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## అనంతపురం జిల్లాలో కదిరి–హిందూపురం రోడ్డు నుండి తుమ్మల వరకు రోడ్డును వేయుట

ప్రశ్న నెం.41 (3551– డబ్ల్యు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) అనంతపురం జిల్లా, నల్లమడ నియోజక వర్గంలోని కదిరి, హిందూపురం రోడ్డు నుండి తుమ్మల వరకు వయా బి–కుంటపల్లి రోడ్డును వెయ్యడానికి ప్రతిపాదన ఉన్నదా?
ఆ) అయితే, దానిన ఎప్పుడు చేపట్టి, ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు)**

అ) (ఆ) ఈ రోడ్డును 1999వ సంవత్సరం నుందు పంచాయతీరాజ్ శాఖ నుండి చేపట్టడం జరిగింది. ఈ రోడ్డు అభివృద్ధి పనులు అంచెలవారీగా చేపట్టడం జరుగుతుంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, నా నియోజక వర్గంలో ఇది అతి ప్రధానమైన రోడ్డు.ఈ రోడ్డు పొడవు సుమారు 26 కి.మి. అందులో 3 కి.మి బి.టి రోడ్డు, 5.73 కి.ను మెటల్ రోడ్డు, మిగతా 17.27 కి.మి అప్పర్ సర్ఫేస్ రోడ్డు. మూడు మండలాలలోని ప్రజలకు రవాణా సౌకర్యం కలుగుతుంది. 25 గ్రామాలకు సౌకర్యం కలుగుతుంది. నేషనల్ స్టేట్ హైవే, డిస్ట్రిక్ట్ మేజర్ రోడ్‌కు మధ్యలో ఉంది. 20.12.99న నాబార్డ్‌కు ప్రతిపాదనలు పంపారు. అటువంటి ప్రధానమైన రోడ్డును నిర్మాణం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః 26.60 కి.మి పొడవు గల రోడ్డులో డబ్ల్యుబిఎం అన్‌మెటల్ రోడ్డును కరవు నిధుల క్రంద చేస్తున్నాము. మిగతాది నాబార్డ్ క్రింద ఇచ్చాము. శాంక్షన్ కాగానే చేపడతాము.

శ్రీ బి. జనార్ధన్ (చిన్నూరు) ః చాలా ముఖ్యమైన రోడ్లను పంచాయతీరాజ్ నుంచి ఆర్ అండ్ బికి బదిలీ చేశారు. అటువంటి రోడ్స్ మీద ఆర్ అండ్ బి ఒక్క పైసా కూడా ఖర్చు చెయ్యడం లేదు. ఆగిపోతున్నాయి. వాటికి ప్రత్యేకంగా నిధులు ఇచ్చి వాటిని ఆర్ అండ్ బి డెవలప్ చేస్తుందా, లేదా?

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) ః అధ్యక్షా, గత 2 సంవత్సరాలుగా రాష్ట్రంలో చాలా పంచాయతీ రాజ్ రోడ్స్‌ను ఆర్ అండ్ బి తీసుకున్నా కానీ ఏ శాఖ కూడా ఒక్క పైసా ఖర్చు చేసి పని చెయ్యడం లేదు. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని, ఆ రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి కనుక మరమ్మత్తులకయినా కొంత డబ్బు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః కదిరి–హిందూపూర్ – మడకసిర రోడ్డు చాలా ముఖ్యమైనది. హిందూపూర్‌లో ఇప్పుడు ఎలక్షన్స్ వస్తున్నాయని కొంత చేస్తున్నారు. కనీసం ఎలక్షన్స్ టైంలోనయినా చెయ్యండి. మడకసిర వరకూ గల రోడ్డును దివాకర రెడ్డిగారు మంత్రిగా ఉండగా వేశారు. తరువాత ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. చాలా ప్రధానమైన రోడ్డు. సెరికల్చర్, ట్యామెరిన్

మార్కెట్ అక్కడ చాలా పెద్దది. కర్నాటక నుంచి వచ్చే వెహికిల్స్ మడకసిర నుంచి హిందూపూర్‌కు వస్తాయి. ఆ రోడ్డును పూర్తి స్టాండర్డ్‌తో డబుల్ రోడ్డు చెయ్యాలని మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: 17,883 కి.మి టేకోవర్ రోడ్స్ క్రింద వస్తుందనేది వాస్తవం. బి.టి రోడ్లు 3,715 కి.మి, డబ్ల్యుబిఎంవి 9988 కి.మి, అన్‌మెటల్‌వి 4180 కి.మి లాస్ట్‌ఇయర్ టేకప్ చేశాము. వాటన్నిటిని త్వరలోనే వెడల్పు చెయ్యడం, ఎర్తెన్ రోడ్స్ ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం క్రింద గ్రావెల్ రోడ్స్‌గా చెయ్యడం, డబ్ల్యుబిఎంవి బి.టిగా మార్చడం కోసం ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేసి, నిధులు సమకూరుస్తున్నాము. ఫేజ్డ్ మేనర్‌లో మూడు సంవత్సరాలలోటేకప్ చేస్తాము. రఘువీరా రెడ్డిగారు చెప్పారు. వారు చెప్పింది తప్పకుండా టేకప్ చేస్తాము. దాంతో పాటు స్టేట్ హైవే ప్రాజెక్ట్స్ నాబార్డ్, పి.ఎం.జి.ఎస్.పై క్రింద తీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యమైన రోడ్స్‌ను గుర్తించి, ట్రాఫిక్‌వైజ్‌గా, రైతాంగానికి అవసరమైన రోడ్స్‌ను ప్రాధాన్యతనిచ్చి నాబార్డ్, పి.ఎం.జి.ఎస్.పై క్రింద టేకప్ చేస్తాము.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి (నగరి) : మేడమ్ స్పీకర్, మంత్రిగారు చెబుతూ వీలయినంత వరకూ నాబార్డ్ క్రింది పి.ఎం.జి.ఎస్.పై క్రింద తీసుకుంటామని అన్నారు. ఇంటర్‌స్టేట్ రోడ్స్ – తమిళనాడు, కర్నాటక, మీ జిల్లా ప్రక్కన ఒరిస్సా ఉంది, ఆ రోడ్స్ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి అనేది మీ దృష్టికి వచ్చిందా? నాబార్డ్, ప్రపంచ బ్యాంక్, పి.ఎం.జి.ఎస్.పై క్రింద ఎందుకు తీసుకోవడం లేదు? తీసుకోడానికి ప్రతిపాదనలున్నాయా? కొన్ని చోట్ల మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఉండే ప్రాంతాలలో కొంత వరకూ చేశారు. మిగతా చోట్ల చెయ్యలేదు. తమిళనాడు, కర్నాటక ఇంటర్‌స్టేట్ రోడ్స్ చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వాటి విషయంలో ఏవయినా ప్రతిపాదనలున్నాయా?

ఉ. 9.10

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : మేడమ్ స్పీకర్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రెండు శాఖలూ కూడా రోడ్లను పట్టించుకోవడం లేదు. రెండు సంవత్సరాల క్రితం పంచాయతీరాజ్ రోడ్స్‌ను ఆర్ అండ్ బికి ఇచ్చారు. నా నియోజక వర్గం భద్రాచలంలో 8 మండలాలలో 6 రోడ్లను పంచాయతీరాజ్ నుంచి ఆర్ అండ్ బికి ఇచ్చారు. వాటికి ఇంత వరకూ నిధులు ఇవ్వడం కానీ రిపైర్స్ చెయ్యడం కానీ, నిర్మాణం కానీ ఏ కార్యక్రమమూ చెయ్యడం లేదు. ఆంధ్రా నుంచి చత్తీస్‌ఘడ్ రోడ్డును వైడెన్ చెయ్యాలి. మాది ఎక్కువగా అటవీ ప్రాంతము. ఆ ప్రతిపాదన ఏదయినా ఉందా? వెంకటాపురం–వాగేడు, కుంట –చత్తీస్‌ఘడ్ రోడ్స్ విస్తరించే కార్యక్రమం ఉందా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: చెంగారెడ్డిగారు అడిగారు. ఇంటర్‌స్టేట్ రోడ్స్, మేజర్ డిస్ట్రిక్ట్స్ రోడ్స్‌కు ఫస్ట్ ప్రయారిటీ ఇవ్వడం జరుగుతుంది. ట్రాఫిక్ డెన్సిటీని బట్టి వాటిని బాగు చెయ్యాలని ఆలోచిస్తున్నాము. వారేదయినా స్పెసిఫిక్‌గా ఇస్తే ప్రత్యేక కార్యక్రమంగా చేపడతాము. రాజయ్యగారు అడిగారు. రూరల్ రోడ్స్‌ను రు. 117 కోట్లతో 1000 కి.మి టేకప్ చెయ్యడానికి ఖర్చు చేస్తున్నాము. నాబార్డ్, పి.ఎం.జి.ఎస్.పై క్రింద ప్రాజెక్ట్స్ రిపోర్ట్స్ తయారు చేయించి, ప్రపంచ బ్యాంక్ నుంచి కూడా తీసుకుని రాబోయే రోజులలో టోటల్‌గా టేకోవర్ చేసిన రోడ్స్‌ను స్ట్రెంగ్తెన్ చేసి, బి.టి చెయ్యాలనే ఆలోచన ఉంది.

## రాష్ట్రంలోని గురుకుల విద్యా సంస్థలు

ప్రశ్న నెం. 42 (3572)

శ్రీమతి జి. కుతూహలమ్మ (వెపంజరి) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో జిల్లాల వారీగా వున్న గురుకుల విద్యాసంస్థల సంఖ్య ఎంత?
ఆ) ఆ గురుకుల విద్యాసంస్థలకు ప్రభుత్వ భవనములను సమకూర్చినారా?
ఇ) ఆ సంస్థలలో విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరము తగ్గుముఖము పడుతున్న విషయం కూడా వాస్తవమేనా?
ఈ) అయినచో అందుకు గల కారణము లెవ్వి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్)**

అ) జిల్లావారీగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయముల సంఖ్య దిగువ ఇవ్వబడినది.

| వరుస నెం. | జిల్లా | విద్యాలయముల సంఖ్య |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 12 |
| 2. | విజయనగరం | 10 |
| 3. | విశాఖపట్నం | 9 |
| 4. | తూర్పుగోదావరి | 12 |
| 5. | పశ్చిమ గోదావరి | 7 |
| 6. | కృష్ణా | 9 |
| 7. | గుంటూరు | 10 |
| 8. | ప్రకాశం | 9 |
| 9. | నెల్లూరు | 9 |
| 10. | కడప | 9 |
| 11. | కర్నూలు | 10 |
| 12. | అనంతపురం | 13 |
| 13. | చిత్తూరు | 13 |
| 14. | వరంగల్ | 11 |
| 15. | ఖమ్మం | 9 |
| 16. | కరీంనగర్ | 10 |
| 17. | అదిలాబాద్ | 12 |
| 18. | హైదరాబాద్ | 4 |

| | | |
|---|---|---|
| 19. | రంగారెడ్డి | 7 |
| 20. | మెదక్ | 14 |
| 21. | మహబూబ్‌నగర్ | 13 |
| 22. | నిజామాబాద్ | 9 |
| 23. | నల్గొండ | 9 |
| | | ------ |
| | | 230 |

---

ఆ) 94 ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయములు ప్రభుత్వ సముదాయములలో,82 విద్యాలయములు ప్రభుత్వ భవనములలో, 54 విద్యాలయములు అద్దె భవనములలో నడుపబడుచున్నవి.

ఇ) లేదండీ. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరము పెరుగుచున్నది.

ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి జి. కుతూహలమ్మ: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్‌ఫేర్ గురుకుల పాఠశాలలు రాష్ట్రస్థాయిలో230 ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. వాటిలో 82 ప్రభుత్వ భవనాలు, 54 ప్రైవేట్ భవనాలలో ఉన్నాయన్నారు. 136 పాఠశాలలు ఎక్కడ నడుస్తున్నాయో చెప్పలేదు. ఈ 54 ప్రైవేట్ విద్యాలయాలకు ఎప్పుడు ప్రభుత్వం స్వంత భవనాలు నిర్మిస్తుంది? ప్రతి సంవత్సరం కూడా విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని అన్నరు. 1999-2000, 2000-01 నాటికి అయిన స్ట్రెంగ్త్ పొజిషన్ ఇస్తే బాగుంటుంది. 230 గురుకుల విద్యార్థులలో బాలికలకు ఎన్ని గురుకుల విద్యాసంస్థలున్నాయి? ప్రత్యేకంగా చిత్తూరు జిల్లాలో 13 విద్యాలయాలు ఉన్నాయన్నారు. 1994లో కాంగ్రెస్ గవర్నమెంట్‌లో వెపంజెరిలో, నెల్లూరులో గంగాధరలోని మండల కేంద్రాలలో బాలికల పాఠశాలలు శాంక్షన్ కాబడి, ప్రభుత్వ భూమి 23.39 ఎకరాల ఇచ్చింది. సోషల్ వెల్‌ఫేర్ శాఖ వచ్చి సర్వే చేసి హ్యాండోవర్ చెయ్యడం జరిగింది. కానీ ఇంత వరకూ 1994 తరువాత తెలుగుదేశం ప్రభుత్వం రెండు సార్లు వచ్చినా చర్యలు తీసుకోలేదు. వెపంజెరి రిజర్వ్డ్ కాన్‌స్టిట్యుయెన్సీ. బాలికల విద్యాలయాలను ఎప్పుడు నిర్మిస్తారు? అందుకు చర్య తీసుకుంటారా? దీని మీద నిర్దిష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రభుత్వ సముదాయాలలో నడుస్తున్న వాటికి మెయిన్‌టనెన్స్ గ్రాంట్ ఏదయినా ఇస్తున్నదా? ఇస్తే ఎంత ఇస్తున్నారు సంవత్సరానికి? కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటు వస్తుంది. సంవత్సరానికి రు. 5 కోట్లు ఇస్తుంది. నాకున్న సమాచారం ప్రకారం కేంద్రం నుంచి వచ్చే రు. 5 కోట్లు కూడా గత నాలుగు సంవత్సరాల నుంచి జమ చేసుకుంటున్నా ఒక్క రూపాయి కూడా మెయిన్‌టెనెన్స్‌కు గాను హాస్టల్స్ కోసం రిలీజ్ చెయ్యలేదు. ఇది వాస్తవమేనా? మా నియోజక వర్గంలోని అచ్చంపేటలో సోషల్ వెల్‌ఫేర్ స్కూల్ 1994లో పెట్టారు. అది జూనియర్ కాలేజ్ కూడా అయింది. ఈ హాస్టల్ బిల్డింగ్స్ గాలా దారుణంగా ఉన్నాయి. ఫ్యాన్స్ లేవు, డార్మిటరీస్ లేవు, కిటికీలు, తలుపులు లేవు. స్టాఫ్ క్వార్టర్స్‌లో స్టాఫ్ చేరలేదు. అవి పూర్తి కాలేదు. కరెంటు ఇచ్చిన పరిస్థితి లేదు. చుట్టూ ఫెన్సింగ్ కూడా హాస్టల్స్‌కు, స్కూల్స్‌కు లేదు. మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ ఏమయినా రిలీజ్ చేస్తారా? ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) : అధ్యక్షా, విశాఖపట్నంలో, నా నియోజక వర్గంలో కోనాం అనే గ్రామంలో బాలికల కోసం గురుకుల పాఠశాలలు పెట్టారు. బస్సు సౌకర్యం చాలా తక్కువ. కొండల ప్రక్కన ఉండడం వల్ల చలి ఎక్కువగా ఉంది బాలికలు ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామంలో బస్సు సౌకర్యం ఏర్పాటు చెయ్యాలి.

డా. డి. శివరాం (కందుకూరు) ః ప్రకాశం జిల్లాలోని నా నియోజక వర్గం కందుకూరులో బాలికల రెసిడెన్షియల్ కాలేజ్ ఉంది. 5వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకూ ఉంది. రెండు నెలల క్రితం టైఫాయిడ్ వచ్చి 550 మంది స్టూడెంట్స్‌లో 270 నుండి 280 వరకూ టెస్ట్ చేయిస్తే పాజిటివ్ వచ్చిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందో, లేదో కానీ మేము చెప్పాము. కలెక్టరు గారు మేము వెళ్లి ప్రతి రోజు అక్కడే ఉండే పరిస్థితి వచ్చింది. తరువాత కూడా నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. అక్కడ హాస్టల్ మార్చి, డెవలప్ చెయ్యాలి. ఎవరో అసిస్టెంట్ సెక్రెటరీ వచ్చారు కానీ తరువాత ఎటువంటి కార్యక్రమం లేదు. దాని మీద మంత్రి గారు చూసి, తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజుః అధ్యక్షా, బాలబాలికలకు ఎన్ని విద్యాలయాలు ఉన్నాయన్నారు. 230 విద్యాలయాలలో బాలురకు 92, బాలికలకు 138 రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రారంభించడం జరిగింది. చిత్తూరు జిల్లాకు సంబంధించి 13 ఇన్‌స్టిట్యూషన్స్ ఆల్‌రెడీ ప్రారంభించాము. దానిలో డి.పి.ఇ.పి ప్రోగ్రాం క్రింద, వెలుగు పథకం క్రింద 6 జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. అదిలాబాదు, మహబూబ్‌నగర్, అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం మరియు విజయనగరంలలో ఎక్కడయితే పేదరికం ఉందో అక్కడ 24 రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా చిత్తూరు జిల్లాలో కూడా సత్యవీడు, పుత్తూరు, మదనపల్లి, కుప్పంలను తీసుకున్నాము. సత్యవీడు, పుత్తూరు, మదనపల్లిలలో బ్రిడ్జి కోర్సులను ప్రారంభించారు. కుప్పంలో రెసిడెన్షియల్ స్కూలును ఆల్‌రెడీ ప్రారంభించాము.
ఉ. 9.20

గౌరవసభ్యురాలు వేపంజెరికి సంబంధించిన అంశం ప్రస్తావించడం జరిగింది. చిత్తూరులో గర్ల్స్ కొరకు రెసిడెన్షియల్ స్కూల్‌ను 1992లో ప్రారంభించడం జరిగింది. గవర్నమెంట్ హాస్టల్ బిల్డింగ్స్ మూడింటిలో స్టార్ట్ చేయడం జరిగింది. పీలేరులో 1994లో రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్ బాలికల కొరకు ప్రారంభించడం జరిగిందని మనవిచేస్తున్నాను. 1996లో రు. 57 లక్షలు పెట్టి స్కూల్ బిల్డింగ్స్, ఫ్యామిలీ క్వార్టర్స్ ప్రారంభించడం జరిగింది. 1997లో రు. 24 లక్షలతో ప్రిన్సిపల్ క్వార్టర్స్, అడిషనల్ క్లాస్ రూమ్స్, కాంపౌండ్ వాల్స్ మొదలగు మౌలిక సదుపాయాలు పీలేరులో కలిగించడం జరిగింది. పీలేరులో ఆల్‌రెడీ గవర్నమెంట్ బిల్డింగ్‌లో ప్రారంభించినందున, పీలేరులో రెంటెడ్ బిల్డింగ్‌లో స్టార్ట్ చేయడం జరిగింది కనుక అక్కడ పర్మనెంట్ కన్‌స్ట్రక్షన్ చేపట్టడం జరిగిందని సభకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యురాలు కుతూహలమ్మ ఒక సూచన చేశారు. వేపంజెరి నియోజకవర్గంలో గరల్స్ స్కూల్ ప్రారంభించాలని వారన్నారు. ఈ అంశాలన్నింటిని ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను. పీలేరులో బాలికల రెసిడెన్షియల్ స్కూల్ పెట్టడం జరిగిందని మరొకసారి మనవిచేస్తున్నాను. అదేమాదిరిగా శివరాం గారు సూచన చేశారు. సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన ఉన్నత అధికారిని అక్కడికి పంపించి పూర్తిగా పరిశీలన చేయిస్తానని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: నేను స్పెసిఫిక్‌గా అడిగాను, నాకు సమాధానం రాలేదు.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, 2000 -2001 ఆర్థిక సంవత్సరంలో రు. 3.5 కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ క్రింద రిలీజ్ చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా ఈ ఎమౌంట్ రిలీజ్ చేయడం జరగలేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: నేను ఈ అంశానికి సంబంధించి సెక్రటరీ గారిని కలవడం జరిగింది. గత నాలుగు సంవత్సరాలుగా కేంద్రం నుండి వచ్చే మెయిన్‌టెనెన్స్ ఆఫ్ బిల్డింగ్స్ గ్రాంట్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఎడ్జస్ట్ కావడం లేదని

తెలిసింది. గవర్నమెంట్ లెక్కలో వేసుకొని యుటిలైజేషన్ సర్టిఫికేట్ సెంట్రల్ గవర్నమెంట్‌కు ప్రొవైడ్ చేస్తున్న మాట వాస్తవం . సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో బీద పిల్లలు వుండి చదువుకుంటున్నారు. వారి నోరు కొట్టే పరిస్థితి వుంది.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా రిలీజెస్ ఆపడం లేదు. ఫస్ట్ క్వార్టర్, సెకండ్ క్వార్టర్స్‌కు సంబంధించిన యుటిలైజేషన్ కూడా చూడకుండానే అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించిన మూడు, నాలుగు క్వార్టర్స్ ఎమవుంట్ రిలీజ్ చేయడమే కాకుండా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన స్పెషల్ ప్యాకేజ్ క్రింద రు. 152 కోట్లు కూడా ఆల్‌రెడీ రిలీజ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వ నిధులను ఏవిధంగా కూడా ఇతర హెడ్స్‌కు డైవర్ట్ చేయడం లేదని గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

## ఎ.పి.పి.ఎస్.సిలో కాలేజ్ సర్వీస్ కమిషన్ విలీనం

ప్రశ్న నెం.43(2962)

SRI G. BUTCHAIAH CHOWDARY (Rajahmundry) : Will the Chief Minister be pleased to state;

(a) Whether it is a fact that the Government has decided to merge the College Service Commission with A.P. State Public Service Commission?
(b) Whether it is also a fact that the Government have proposed that all types of recruitments in future will be made through Public Service Commission only; and
(c) if so, the manner in which the College Service posts will be absorbed?

**MINISTER FOR REVENUE, (SRI P. ASHOKGAJAPATHI RAJU:) (DEPUTISING THE CHIEF MINISTER)**

(a) No, Sir. The A.P. College Service Commission was abolished with effect from 26-05-2001 by Act 17/2001.
(b) No, Sir.
(c) The absorption of the members of Staff of the erstwhile A.P. College Service Commission is under examination separately by the Education Department.

## జిల్లా గ్రంథాలయాల సంస్థలలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛను చెల్లింపు

ప్రశ్న నెం. 44( 3593)

శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి (చాంద్రాయణగుట్ట) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలోని రిటైరైన జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు నియతకాలికంగా ప్రభుత్వ పింఛను చెల్లించడం లేదనే విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఈ విషయంలో తీసుకునే చర్యలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వరరావు):**

అ. జిల్లా గ్రంథాలయ సంస్థలు ఈ పింఛను వ్యయాన్ని తమ వనరులపైన " సెస్సు వసూళ్లు" నుండి భరించవలసి వుంటుంది. ఆ మొత్తాన్ని ప్రభుత్వం నుండి సర్దుబాటు చేయడం జరుగుతుంది.

ఆ. జిల్లా గ్రంథాలయ సంస్థలకు ఎప్పటికప్పుడు పింఛను గ్రాంటును తిరిగి చెల్లించడానికై నిధులను విడుదల చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, what I would like to know from the Hon'ble Minister is that for the last two years, no monthly salary is given to them. Once in two months they are getting salaries. Am I right to say that since last three years, they were not allowed to encash their Earned Leave? At the same time, why did they not give festival advance and educational advance? For the last three months, pension, gratuity and dearness allowance are also not provided to them. In the answer given by the Hon'ble Minister it is mentioned that all these, they have to meet out from their own resources. What kind of resources do they have? It is highly impossible for them to meet all this expenditure from their own resources. Therefore, I request the Hon'ble Minister to give a specific reply to my question.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లుగా పెన్షన్ మొదలైనవి వారికి వున్న సెస్ రిసోర్సెస్ నుండి పే చేయాలి. తదుపరి శాలరీస్, పెన్షన్స్ రియంబర్స్ చేస్తున్నాము. గతంలో 50 శాతం రియంబర్స్ మెంట్ వుండేది. ఇప్పుడు నూటికి నూరు శాతం గవర్నమెంట్ రియంబర్స్‌మెంట్ చేసే కార్యక్రమం నడుస్తోంది. మా దగ్గరున్న సమాచారం ప్రకారం మూడు జిల్లాలలో తప్ప, మిగతా అన్ని జిల్లాలలో శాలరీస్ పే చేయడం జరిగింది. ఈస్ట్ గోదావరి, మహబూబ్‌నగర్, నెల్లూరు జిల్లాలలో మాత్రం రు. 46 లక్షలు శాలరీస్‌కు సంబంధించి పే చేయవలసి వున్నది. పెన్షన్స్‌కు సంబంధించి ఈస్ట్ గోదావరి జిల్లాలో రు. 4 లక్షలు, గుంటూరు జిల్లాలో రు. 9 లక్షలు, మహబూబ్‌నగర్ జిల్లాలో రు. 4 లక్షలు, నెల్లూరు జిల్లాలో రు. 7.7 లక్షలు , నిజామాబాదు జిల్లాలో రు. 2.43 లక్షలు పెన్షన్స్ పే చేయవలసి వున్నది. వీటన్నింటి క్రింద నిన్న రు. 5 కోట్లు పే చేయడం జరిగింది. దాదాపు శాలరీస్, పెన్షన్స్ ఇందువల్ల ఎక్కడా డ్యూ వుండవు. గౌరవసభ్యులు చెప్పినట్లుగా లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ విషయంలో రు. 63 లక్షలు డ్యూ వున్నట్లు డిటెయిల్స్ వున్నాయి. గ్రాట్యుటీ పేమెంట్స్ కూడా డ్యూ వున్నాయి. వీటిని పే చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## నెల్లూరు టి.బి. ఆసుపత్రి ఆధునికీకరణ

ప్రశ్న నెం . 45(3555)

S.SRI ANAM VIVEKANANDA REDDY(Nellore), S.UDAY BANU(Jaggaiahpeta), ANAM RAMANARAYANA REDDY(Rapur), K. VENKATA REDDY(Nalgonda), G. CHINNA

REDDY(Wanaparthi) AND K. PRABHAKAR REDDY(Thamaballapalli) : - Will the Minister for Medical and Health be pleased to state;

(a) The number of T.B. Hospitals under A.P. Vaidya Vidhana arishad;
(b) Whether there are any proposals to develop and modernise Nellore T.B. Hospital;
(c) Whether it is a fact that an amount of Rs. 14 lakhs and Rs. 18 lakhs released in 1999-2000 and 2000-2001 repsectively got lapsed without utilisation; and
(d) if so, the action taken by the Government in this regard?

**MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE( DR. N. JANARDHAN REDDY:)**

(a) Two. Nellore and Ananthapur.
(b) Yes Sir.
(c) No Sir.
(d) Does not arise.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో వున్న టిబి హాస్పిటల్‌కు ప్రకాశం, కడప జిల్లాల నుండి, నెల్లూరు జిల్లా నుండి కూడా పేషెంట్స్ వస్తూ వుంటారు. ఎముకల గూళ్లుగా మారిన శరీరాలతో వారు వస్తూ వుంటారు. అక్కడి టిబి హాస్పిటల్ 1915లో స్టార్ట్ అయింది. 1987లో వైద్య విధాన పరిషత్‌కు యిచ్చారు. అప్పటి నుండి అది ఏ డెవలప్‌మెంట్‌కు నోచుకోలేదు. బ్లడ్ బ్యాంక్‌లో బ్లడ్ వుండదు. దాతలు యిచ్చిన బ్లడ్ స్టోర్ చేయడానికి అవకాశం లేక పారబోసే పరిస్థితి ఏర్పడింది. మంత్రిగారేమో ' నోసర్, యస్ సర్ ' అంటున్నారు. నిధులు వున్నప్పటికి టిబి కి సంబంధించిన ఎస్సెన్షియల్ డ్రగ్స్ గత రెండు సంవత్సరాల నుండి సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుండి రిలీజ్ చేయడం లేదు.
ఉ.9.30

మీరు ఇక్కడ ఆన్సర్‌లో లేదన్నారు. కాని 1999-2000 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అలొకేషన్‌లో దాదాపు 14 లక్షల రూ.లు ల్యాప్స్ అయింది. అదే విధంగా, 2000-01 సంవత్సరంలో కూడ 18 లక్షల రూ.లు ల్యాప్స్ అయింది. దీనికి మాత్రం మీరు కరెక్టుగా సమాధానం చెప్పండి. ఈ సంవత్సరం కూడ ల్యాప్స్ కాబోతున్నది. అదే విధంగా ఇ.సి.జి. మెషీన్‌ను కూడ ఈ హాస్పిటల్ నుండి తీసుకొనిపోయి గవర్నమెంట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లిపోయారు. అదే విధంగా 20 సంవత్సరాల క్రిందట తీసుకొని వచ్చిన బాయిలింగ్ ఇన్‌సినేరటర్ ఇప్పుడు దాదాపు కండెమ్ అయిపోయింది. స్పూటమ్ కలెక్షన్ కూడ సరిగా జరగడం లేదు. దీని వల్ల అక్కడ ఉన్నటువంటి వారందరూ చాల ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా కావలసిన స్టాఫ్ లేరు. దాదాపు 46 నాన్-మెడికల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇటువంటి లోపాలు ఉండగా, టి.బి. హాస్పిటల్‌ను ఏ విధంగా అభివృద్ధి చేయబోతున్నారు? తరువాత మంత్రిగారు మాట్లాడుతూ, ఒక పథకం ఉందన్నారు. దానిని ఎప్పుడు అమలు చేయబోతున్నారు? నాకు తెలిసి, అనంతపురం, నెల్లూరుల్లో టి.బి. హాస్పిటల్ నిర్వహణను ఏయిడ్స్ కంట్రోల్ బోర్డుకు అప్పజెప్పబోతూ జి.ఓ. ఇష్యూ చేసినట్లుగా తెలిసింది. అదే విధంగా బడ్జెట్ ల్యాప్స్ కాలేదని కూడ మంత్రిగారన్నారు. ఈ సంవత్సరం కూడ బడ్జెట్ అలొకేషన్ ల్యాప్స్ కాబోతున్నది. వీటన్నింటిని మీరు ఏమైన రెక్టిఫై చేస్తారా లేదా?

డా.ఎన్.జనార్దన రెడ్డి : మేడమ్ స్పీకర్, 44 లక్షల 55 వేల రూ.లకు గాను నెల్లూరులోని టి.బి. హాస్పిటల్ సూపరింటెండెంట్ కొన్ని ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఇందులో రోడ్స్, ఫ్లోరింగ్, దోబీఘాట్, డిగ్గింగ్ ఆఫ్ వెల్స్ అన్నీ ఉన్నాయి. అదే విధంగా 12 లక్షల రూ.ల ఎస్టిమేట్‌తో ఇంటర్నల్ రోడ్స్ కూడ ఉన్నాయి. వాటన్నింటిని పరిశీలించి, హాస్పిటల్ ఇంప్రూవ్‌మెంట్ కొరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుంది. తరువాత, డ్రగ్స్‌గురించి చెప్పారు. రాష్ట్రంలో టి.బి. హాస్పిటల్స్‌లో ఎక్కడా

మందుల షార్టేజ్ లేదు.  బడ్జెట్ అలొకేషన్ గురించి వారు చెప్పారు.  1999-2000 సంవత్సరానికి సంబంధించి 18 లక్షల రూ.ల అన్‌స్పెంట్‌గా ఉన్న మాట వాస్తవమే.  ఈ సంవత్సరం కూడ ఇప్పటికే 14 లక్షలరూ.లు అన్‌స్పెంట్‌గా ఉంది.  అదే విధంగా బాయిలింగ్ ఇన్‌సినేరటర్,  స్పూటమ్ కలెక్షన్ గురించి చెప్పారు.  నాన్-మెడికల్ స్టాఫ్ పోస్టుల భర్తీ గురించి చెప్పారు.  మొత్తం రెవ్యూ చేసి, హాస్పిటల్ సర్వీసులను ఇంప్రూవ్ చేసి, వాటన్నింటిని పూర్తిగా వినియోగించుకొనేందుకు అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : మేడమ్  స్పీకర్, పండగ పూట (వైకుంఠ ఏకాదశి) కూడ మంత్రిగారు అసత్యాలు చెప్పడం బాగోలేదమ్మ.  దోబీఘాట్ ఎందుకమ్మా?  అసలు అక్కడ సానిటేషనే సరిగ్గా లేదు.  రెండు సంవత్సరాల నుండి పేషెంట్స్‌కు మందులు ఇవ్వడం లేదు.  ఎప్పుడో ఎన్నో సంవత్సరాల క్రింద ట ఇచ్చిన డ్రగ్స్ అక్కడ ఈ రోజుకీ  ఉన్నాయి.

డా.ఎన్.జనార్దనరెడ్డి :  ఎపివివిపి కమీషనర్‌ను  అక్కడకు పంపించి, సమగ్రమైనటువంటి రిపోర్టు తెప్పించుకొని, ఆ హాస్పిటల్‌ను బాగు చేసేందుకు అన్ని చర్యలు చేపడతాం .

MADAM SPEAKER: Question No.46 (2633) is postponed at the request of the Member.

## ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఇచ్చే సబ్సిడీని పెంచుట

ప్రశ్న  నెం .47(3552-ఎల్ )

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ) - గౌ.పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం పేదలకు ఇస్తున్న రూ. 500/-ల సబ్సిడీ ఏ మాత్రం సరిపోవడం లేదన్న విషయం వాస్తవమేనా?
(ఆ) ఒక్కొక్క మరుగుదొడ్డికి ఇచ్చే సబ్సిడీని రూ. 2000/-లకు పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?
(ఇ) అయితే, సబ్సిడీని ఎప్పుడు పెంచుతారు?

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి (శ్రీ పి. శ్రీనివాస రెడ్డి):-**

(అ) లేదండి. ప్రభుత్వం కర్నూలు జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.2000/-ల సబ్సిడీని అందిస్తుంది.
(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.
(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద మహిళలు  మరుగుదొడ్లు లేకపోవడం వల్ల చాల సమస్యలెదుర్కొంటున్నారు.  మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ, ఇంకా మహిళలు ఇటువంటి సమస్యలెదుర్కొంటున్నారంటే,  నిజంగా ఒక మహిళా శాసనసభ్యురాలిగా చాల విచారంగా ఉంది.  గతంలో ప్రభుత్వం ఇండివిడ్యుయల్ లెట్రీన్స్ పథకం క్రింద ఒక్కొక్క లెట్రీన్‌కు రెండు వేల రూ.లాగా ఇచ్చింది.  అయితే ఆ డబ్బులు సరిపోక,

కట్టుకోలేకపోయారు. మీరు చెప్పినట్లుగా రెండు వేల రూ.లు ఇవ్వడం లేదు కేవలం 500 రూ.లు మాత్రమే ఇస్తున్నారు మా జిల్లాలో . ఇక్కడ మాత్రం రెండు వేలు ఇస్తున్నట్లుగా చెప్పారు. మీరు చెప్పిన 2 వేల రూ.లు కూడ సరిపోదు కాబట్టి ఇంకా దానిని పెంచేందుకు ప్రభుత్వం ఏమైన ఆలోచిస్తున్నదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అంతేకాకుండా, ఈ రోజు మా జిల్లాలోని డి.పి.ఓ. గారు, ఇప్పుడు ఏవయితే లెట్రీన్స్ ఉన్నాయో వాటన్నింటిని వెంటనే పడగొట్టేయండి, అక్కడి ప్రజలకు హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి అని అంటూ ఆదేశాలిచ్చారు. దానితో నేను కూడ అంగీకరిస్తాను. అయితే ఇప్పుడు ఉన్న లెట్రీన్స్‌ను పడగొట్టే ముందు ఆ లెట్రీన్స్‌ను ఇప్పటి వరకు ఎంత మంది మహిళలు ఉపయోగించుకొంటున్నారో అంత మందికి ప్రత్యామ్నాయంగా ఇండివిడ్యుయల్ లెట్రీన్స్‌ను కట్టించి ఇచ్చేంతవరకు ఇప్పుడు ఉన్న లెట్రీన్స్ పడగొట్టవద్దని మా జిల్లా డి.పి.ఓ.ను ఆదేశించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రత్యామ్నాయం లేకుండా ఇప్పుడు ఉన్న లెట్రీన్స్ పడగొట్టితే, మహిళ లు చాల ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది.

అంతేకాకుండా, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2000 రూ.ల స్కీమ్ క్రింద ఎన్ని లెట్రీన్స్ శాంక్షన్ చేశారు? కంప్లీట్ అయినవి ఎన్ని ? కంప్లీట్ కాని వాటిని ఈ రెండు వేల రూ.ల స్కీమ్‌లో చేర్చి కంప్లీట్ చేయిస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి : గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా, గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన జీవించే వారి ఆరోగ్య పరిరక్షణ కోసం మరియు గ్రామాల్లోని పారిశుద్ధ్యం విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, జన్మభూమి కార్యక్రమం మొదలు పెట్టినప్పటి నుండి పెద్ద ఎత్తున గ్రామాల్లో ఇప్పటి వరకు 10 లక్షల 200 లెట్రీన్స్‌ను పూర్తి చేయడం జరిగింది. అంతేకాకుండా, ఈ సంవత్సరం హడ్కో ప్రోగ్రామ్ క్రింద మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మరో 10 లక్షల లెట్రీన్‌ల నిర్మాణానికి అనుమతి ఇవ్వడం జరిగింది. దాని గురించి నిధుల విషయంలో టై అప్ చేసుకుంటున్నాం . అదే విధంగా గౌ.శాసనసభ్యురాలు అడిగినట్లుగా, వారి నియోజకవర్గంలో హడ్కో ప్రోగ్రామ్ క్రింద 5500 లెట్రీన్స్‌ను శాంక్షన్ చేయడం జరిగింది. ఇప్పటికే, 1360 కంప్లీట్ అయ్యాయి. మిగతా వాటిని కూడ ఈ 2 వేల రూ.ల స్కీమ్ క్రింద చేర్చి, పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం . అదే విధంగా వారు చెప్పినట్లుగా, ఇండివిడ్యుయల్ లెట్రీన్సే కాకుండా, కమ్యూనిటీ లెట్రీన్స్ ఎక్కడయితే ఉన్నాయో అవి సరిగ్గా లేకపోవడం, పారిశుద్ధ్యం లేకపోవడం, వాటర్ ఫెసిలిటీ లేకపోవడం వల్ల సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ వారు వాటి వల్ల ఇబ్బందులు వస్తున్నాయని చెప్పి కంప్లయిట్ చేశారు. అటువంటి వాటిని పడగొట్టండని ఆదేశించారు. వాటికి ప్రత్యామ్నాయంగా 10 లక్షల ఇండివిడ్యుయల్ లెట్రీన్స్‌ను నిర్మించేందుకు హడ్కో ప్రోగ్రామ్ క్రింద శాంక్షన్ ఇస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి : ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేంతవరకు, ఇప్పుడు ఉన్న లెట్రీన్స్ పడగొట్టవద్దని మీరు మా జిల్లా డి.పి.ఓ.కు స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి : గౌరవ శాసనసభ్యురాలు ఆ గ్రామాల వివరాలు ఇస్తే, తగు చర్యలు తీసుకొంటాం .

ఉ. 9.40

## ఉస్మానియా ఆసుపత్రికి అస్వస్థతా నిధిని ఉపసంహరించుట

ప్రశ్న నెం.48(3601)

SRI YOUNIS SULTAN (Khammam) - Will the Hon'ble Minister for Health, Medical & Family Welfare be pleased to state:

a) Whether it is a fact that Rs.35.00 lakhs with Osmania General Hospital, Hyderabad has been withdrawn at the end of March, 2001.
b) Whether it is also a fact that due to this Bypass heart surgeries and kidney operations have not been performed on the poor white card holders since 1st April, 2001; and
c) If so, action taken for release of funds for the said purpose.

**DR.N.JANARDHAN REDDY :**

a) During 1998-99, Rs.1.17 Crores was released to Osmania General Hospital. Rs.69.50 lakhs was spent. Unspent balance Rs.47,49,956 was withdrawn from Osmania General Hospital.
b) Rs.25.00 lakhs have been released this year. Patients have been identified under this Scheme.
c) Already released.

SRI YOUNIS SULTAN: Madam Speaker, the Hon'ble Minister says that during the year 1998-99, an amount of Rs.47.5 lakhs was returned. When thousands of patients were waiting for kidney and bypass operations, I would like to know the reason as to why the money was returned. What is the amount unspent during the years 1999- 2000 and 2000-2001 when the demand for patients has increased. Now, at the fag end of the year, the Minister says that Rs.25 lakhs has been released. I would like to know as to what is the procedure for disbursing the State Illness Fund and whether the Central Government component is also included in this. My last question is that under the Chief Minister's Relief Fund, how many sanctions were made and what is the quantum of money released? Madam Speaker, NIMS and SVIMS have started collecting money from the poor patients. Like that, there are so many private corporate hospitals also. Poor patients are being asked to pay. Where from they would get the money?

Dr. N.JANARDHAN REDDY: Madam Speaker, an amount of Rs.1.17 Crores was released during the year 1998-99. Only the unspent balance was withdrawn. Again because there was a demand from the other hospitals in the State, an amount of Rs.2.25 Crores was reallocated to different hospitals in the State. Madam Speaker, last time, of Rs. 1.17 Crores allocated, an amount of Rs.35 lakhs was allocated to heart surgeries. I am proud to say that 98 by pass surgeries were done. By pass surgeries are being done at the rate of Rs.25,000/-. The results are also encouraging. That is why again, this year, an amount of Rs.25 lakhs was released. We are treating all the poor patients free of cost. Even the Chief Minister's Fund, if it is given to Osmania General Hospital, we will treat the cases. There is no problem. Treatment was not stopped for want of money.

SRI YOUNIS SULTAN: Madam Speaker, I would like to know as to the amount released from the State Illness Fund during the years 1999 - 2000 and 2000 - 2001. The Minister is mentioning about the amount released for the year 1998-99 and the number of operations conducted during the said year. This includes sponsors from ESI and Singareni Collieries. The Hon'ble Minister is misleading the House. I am also talking about the kidney operations.

Dr. N.JANARDHAN REDDY: Certain amount was allocated to Neurology Department. Similarly, Cardiology and Eurology Departments were also allocated certain amount. This includes Central Government component also. Madam Speaker, this is only one time grant we got from the Central Government and that was given in the year 1998-99. It is not an year-wise grant and also it is not a continuous programme. That was a one time grant we got from the Central Government.

SRI YOUNIS SULTAN: Only a few days back, at the fag end of the year, an amount of Rs.25 lakhs was released. There are number of people who are waiting to undergo bypass surgeries and kidney operations.

Dr. N.JANARDHAN REDDY: Madam Speaker, my answer is very clear. This is only one time grant given to the hospitals under the State Illness Assistance Fund. Even during the year 1998-99, an amount of Rs.10 lakhs was released to Eurology Department, an amount of Rs.10 lakhs was released

to Nephrology Department, an amount of Rs.35 lakhs was released to Cardio Thoracic Surgeries and an amount of Rs.15 lakhs was released to Cardiology Department. Where is the need for releasing further amount? There was certain amount unspent and that unspent balance of Rs.2.25 Crores has been reallocated to the hospitals in the entire State.

MADAM SPEAKER: Question No.49(3328) is postponed at the request of the Member. Question No.50(3645) is postponed at the request of the Member. Now let us go to Short Notice Questions. Short Notice Question No. 50 - A (3809 - Q) is postponed at the request of the Member.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 50 – బి (3809–హెచ్)

సర్వశ్రీ సున్నం రాజయ్య, ఎన్. నరసింహయ్య – గౌరవనీయులైన పెద్ద తరహా, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. వరంగల్లు జిల్లా, ఏటూరు నాగారం మండలం, దేవాదుల గ్రామం వద్ద గోదావరి నదిపై ఎత్తిపోతల ప్రాజెక్టు వివరాలేమిటి?

ఆ. ఇందుకోసం సమీకరించిన నిధుల మొత్తం ఎంత, అది ఎప్పటిలోగా పూర్తి కాగలదు?

ఇ. ఈ ప్రాజెక్టు నిర్వహణ కోసం వివిధ అంశాల నిమిత్తం ఏదైనా కాల పరిమితి నిర్ణయించారా?

**పెద్ద తరహా, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి) :**

అ. ఈ పథకం, కరీంనగర్, వరంగల్లు, మెదక్, నల్గొండ జిల్లాలలో ఖరీఫ్ ఆరుతడి మెట్ట కోసం 5.00 లక్షల ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందించడానికి గోదావరి నది నుండి 50 టిఎంసిల నీటిని ఎత్తిపోసేందుకు ఉద్దేశిస్తున్నది.

ఆ. ఈ పథకం తాత్కాలిక వ్యయాన్ని రూ.1800 కోట్లుగా లెక్క కట్టడమయింది.

ఇ. కేంద్ర జలసంఘం నుండి సూత్ర ప్రాయంగా ఆమోదం అందింది. సవివరమైన దర్యాప్తును కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కొత్త ఢిల్లీలోని వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీస్ (ఇండియా) లిమిటెడ్ (డబ్ల్యుఎపిసిఓఎస్) కు అప్పగించాలని ప్రతిపాదించడమైంది. పై సంస్థకు ఈ రంగంలో గణనీయమైన అనుభవం ఉంది. సవివరమైన దర్యాప్తు కోసం కాంట్రాక్టును త్వరలోనే కుదుర్చుకోవడమవుతుంది.

శ్రీ సున్నం రాజయ్య :– అధ్యక్షా, వరంగల్లు జిల్లా ఏటూరు నాగారం మండలం దేవాదుల వద్ద గోదావరి నది వద్ద ఈ ప్రాజెక్టు కోసం 6 నెలల క్రితం ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆ ప్రాంత ప్రజలు కరీంనగర్, నల్గొండ, వరంగల్, మెదక్ లకు చెందిన వారు ఆశగా చూస్తున్నారు. ముఖ్యంగా నల్గొండ ప్రజానీకం, రైతాంగం 6 నెలల నుంచి ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందని, తమ దాహార్తి తీరుతుందని ఆశగా ఉన్నారు. ఇది 6 నెలలైనా ఇంకా గడప దాటలేని స్థితిలో ఉంది. ఇంకా ప్రాజెక్టు ఎస్టిమేట్సే దాని కొరకు చేయలేదు. ఈ బడ్జెటులో రూ.50 కోట్లు దీనికి కేటాయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అసలు అది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? సర్వే పనులు 6 నెలలైనా ఇంకా గడప దాటని పరిస్థితి ఉంది. మంత్రి గారు ఢిల్లీ నుంచి సర్వే చేయిస్తున్నామని చక్కని సమాధానం ఇచ్చారు. చిత్తశుద్ధితో సర్వే పనులు, ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తారా? దుమ్ముగూడెం హైడల్ ప్రాజెక్టు పనులు గోదావరి మీద ఇప్పటి వరకూ చేయలేదు. ఈ పనులు ఎప్పటిలోగా చేస్తారు. ఇది కేవలం ఎన్నికల కోసమే చేస్తున్నారా? వరంగల్లు జిల్లాలో లక్షా 95 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే పనులు, ఎత్తిపోతల ద్వారా నీరిచ్చే పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, దేవాదుల గ్రామం వద్ద గోదావరి నదీ జలాలను ఉపయోగించుకోవడం కొరకు లిఫ్ట్ ఇరిగేషనును ప్రపోజ్ చేయడం జరిగింది. 16 జూన్ 2001 నాడు ముఖ్యమంత్రి గారు ఈ స్కీముకు శంకుస్థాపన చేశారు. ఈ దేవాదుల వద్ద గోదావరి లిఫ్ట్ ఇరిగేషను పథకాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తోంది. కేంద్రప్రభుత్వం అధీనంలోని వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ను టోటల్ ఇన్వెస్టిగేట్ చేయడానికి ఉపయోగించుకోవడం జరుగుతోంది. జనవరి మొదటివారంలో వారితో అగ్రిమెంటు చేసుకుంటున్నాము. వారు సంవత్సర కాలంలో ఇన్వెస్టిగేషను పూర్తి చేస్తామని చెప్పారు. కాని 9 మాసాలలో పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని మేము వారిని అభ్యర్థిస్తున్నాము. జనవరిలో అగ్రిమెంటు చేసుకోగానే ఇన్వెస్టిగేషను పని చేయడం జరుగుతుంది. ఫండ్స్ టై అప్ చేసుకుని తెలంగాణా ప్రాంతంలో వరంగల్, కరీంనగర్, నల్గొండ, మెదక్ జిల్లాలకు సాగునీరు అందించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటాము.

ఉ 9 . 50

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారిని మేము అడిగిన ప్రశ్నలో చాలా సూటిగా అడిగాము . బి ప్రశ్న లో ఇందుకోసం సమీకరించిన నిధులు మొత్తం ఎంత ? ఎప్పటిలోగా పూర్తి కాగలదు ? దీనికి సమాధానం, ఈ పథకానికి తాత్కాలిక వ్యయంగా రు 18 వందల కోట్లు గా లెక్క కట్టబడింది . ముక్కు ఎక్కడ ఉందంటే తలచుట్టూ తిప్పి చూపించ వద్దు . నేను అడిగేది రు 1800 కోట్లు ఖర్చు పెడతామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు . మా దగ్గర ఒక పెద్ద మనిషి తూ తూ మంత్రం తుమ్మకాయ మంత్రం అని నోటితో ఉఫ్ మని వూది నీ రోగం పోయింది అంటారు . ఎన్నికల ముందు స్థానిక ఎన్నికల్లో గెలవాలని 5 లక్షల ఎకరాలకు వరంగల్, నల్గొండ, మెదక్, కరీంనగర్ జిల్లాలకు సంబంధించి చేస్తున్నామని చెప్పారు . ఇది పెద్ద ప్రాజెక్టు అన్నారు . మీ దగ్గర డబ్బు లేదు . ఎప్పటివరకు ఖర్చు చేస్తారని అడిగితే ఎకరానికి రు. 36 వేలు ఖర్చవుతుంది పెట్టగలము తీసుకుని వస్తామని చెప్పి 16 కిలోమీటర్లు నడుచుకుంటూ పోయి చాలా హంగామా చేశారు . మేము చాలా సంతోషించాము . అన్ని రాజకీయపార్టీలతో మీరు మీటింగ్ పెట్టినపుడు మీ మిత్రపక్షం తప్ప అంతా కలిపిచెప్పాము . ఇది మాటలే కానీ బోగస్ అన్నాము . దీనికి ఇప్పటివరకు కార్యరూపం లేదు . మీరు ఇచ్చిన మాటల వలన ఆ ప్రాంతప్రజలు ఎండిపోతున్నారు . సాగునీరు లేక ఆ ప్రాంతంలో ఉద్యమాలు జరిగే పరిస్థితి ఉంది . గోదావరి నుండి 1800 టిఎంసి కి గాను కేవలం 687 టిఎంసి మాత్రమే వాడుకుంటున్నాము . మీరు చేస్తారా చేయరా ? తెలంగాణా ప్రజలను ఎంతకాలం మోసంచేస్తారు ? చేస్తారా చేయరా వివరంగా చెప్పాలని కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు . ఈ విషయం క్లియర్‌కట్‌గా చెప్పాలి . ప్రజలు ఆందోళనతో వున్నారు .

శ్రీ కడియం శ్రీహరి : తెలంగాణా ప్రజలను మోసం చేసింది ఎవరో అందరికీ తెలుసు . సాగునీరు అందించిడానికి మాత్రమే ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడింది . 1400 టిఎంసి కి 687 మాత్రమే వాడుకుంటున్నాము . ఇచ్చంపల్లి ప్రాజెక్టు ద్వారా తెలంగాణాలోని ఎక్కువ ప్రాంతాలకు నీరు అందించాలని ప్రతిపాదించి ఆ ప్రాజెక్టు కొరకు ప్రయత్నం చేస్తున్నారు . దానికి ఇంటర్‌స్టేట్, ఎన్విరాన్‌మెంట్, సెబ్ మెర్జన్స్ సమస్య ఉంది కాబట్టి కాలయాపన అయ్యే అవకాశం ఉందని గమనించి ఇంటర్‌స్టేట్ సమస్య, ఎటువంటి సమస్య లేని ఈ ప్రాజెక్టును తీసుకుని తెలంగాణా జిల్లాలకు నీరు అందించాలనే మంచి ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . డీటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ జరగకుండా ఎంతమొత్తం ఖర్చు అవుతుంతో చెప్పడం సాధ్యం కాదని గౌరవసభ్యులు నర్సింహయ్య గారు అర్థం చేసుకోవాలి . లైన్ ఎస్టిమేషన్ వేసి 14 లిఫ్ట్‌లకు రు 1800 కోట్లు అవుతుందని అంచనా వేయడం జరిగింది . డీటెయిల్డ్ ఎస్టిమేట్ వచ్చిన తరువాత ఫండ్స్ టై అప్ చేసుకుని ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్స్ ద్వారా డబ్బులు సమీకరణ చేసుకుని ఆర్థికపరమైన ఇబ్బందులను

అధిగమించి దేవాదుల ప్రాజెక్టు సాధించి తీరుతాము . తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా మాత్రమే అది సాధ్యం అవుతుందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : గౌరవ మంత్రిగారిని సూటిగా అడిగాను . దయచేసి మీరు చేయలేరని, శక్తి లేదని అనడంలేదు . మీకు అన్నింటికీ శక్తి ఉంది . ఇది ఎప్పటివరకు చేస్తారు ? ఇన్వెస్టిగేషన్ కాలేదని అంటున్నారు . రాయి వేసినప్పటి నుండి ఇప్పటివరకు ఇన్వెస్టిగేషన్ లేకుండా ప్రాజెక్టు కడుతున్నామని ప్రజలను మోసం చేద్దామని అనుకున్నారా ? మీ ఉద్దేశ్యం ఏమిటి ? ఫౌండేషన్ కోసం ఆదరాబాదరాగా చేయాల్సిన అవసరం ఏమిటి ? ప్రాజెక్టుకు ప్లాను లేకుండా ఇది ఏ రకంగా మోసం చేద్దామని అనుకున్నారో వివరంగా చెప్పాలని కోరుతున్నాను . త్రాగునీరు అని చెబుతున్నారు ఇది బోగస్ కాదా ? 5 లక్షల ఎకరాలకు నీరు పారుతుంది అని చెప్పి నల్గొండ వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాలకు వస్తుందని చెప్పి ఇంత సత్యదూరమైన మాటలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టించడం కాదా ? ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు . త్రాగునీరు కోసం అయతే చెప్పండి లేదంటే దేవాదుల పూర్తి చేయడానికి ప్రాణం ఇస్తామని చెబుతున్నారు ప్రాణం వద్దు నీళ్లు ఇవ్వండి . ఇందుకు ఏమి చేస్తారో వివరంగా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నర్సింహయ్యగారు ఒక విషయం గుర్తుంచుకోవాలి . ఎన్ టి ఆర్‌గారు ఎస్ ఎల్‌బి సి శంకుస్థాపన చేసినరోజు ఎ ఎం ఆర్ ప్రాజెక్టును ఇలాగే అపసవ్యం చేశారు 89 – 90 సంవత్సరంలో . ఆ ప్రాజెక్టుపై రు 28 కోట్లు ఖర్చుచేశారు . అందుకు భిన్నంగా ఎ ఎం ఆర్ ప్రాజెక్టు పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో నల్గొండ జిల్లాకు ఎత్తిపోతల ద్వారా త్రాగునీరు, సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో 6 సంవత్సరాలలో రు 350 కోట్లు ఖర్చుచేసిన ఘనత చంద్రబాబు నాయుడుగారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . ఈనాడు ట్రయల్ బే సిస్ మీద ఎ.ఎం.ఆర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లు తీసుకుని వచ్చిన రోజున కొన్ని వేల మంది పెంచుకున్న గడ్డాలు తీసివేసిన పరిస్థితి ఉంది . తలనీలాలు సమర్పించుకున్న సంగతి తెలుగుదేశం పార్టీకి తెలుసు . అది ఈ ప్రభుత్వం కమిట్‌మెంటు . కరీంనగర్‌లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఏపి II నిధులు వచ్చినపుడు ఒక్కొక్క టెండరుకు 200 శాతం ఎక్సెస్ ఇచ్చి డబ్బు దుర్వినియోగం చేసి కంట్రాక్టర్లకు అవకాశం కల్పించినా, మరి మా ప్రభుత్వం వచ్చిన తరువాత 6 లక్షల 25 వేల ఎకరాలను స్టెబిలైజ్ చేసిన ఘనత కూడా మాకే దక్కుతుంది . దేవాదుల ప్రాజెక్టుకు కూడా ప్రజలను మోసం చేయడానికి చేయలేదు . ఇది కూడా మా ప్రభుత్వ కమిట్‌మెంటు . మేము శంకుస్థాపన చేశాము అంటే ఆ ప్రాజెక్టు చేసి తీరుతాము తప్ప తెలంగాణా ప్రాజెక్టులను తప్పకుండా నీళ్లు వస్తాయి . దీనిపై జరిగే షార్ట్ డిస్కషన్‌లో ఈ ప్రాజెక్టుపై ఎంత ఖర్చు పెట్టింది వివరంగా చెప్పడానికి సిద్ధంగా వున్నాము . ఎని ఇబ్బందులు ఎదురైనా, ఆర్థికపరమైన ఇబ్బందులు వచ్చినా తెలంగాణా జిల్లాల్లో సాగునీరు అందించి గోదావరి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి తీరుతామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను అడుగుతున్నాను . ఆరోజు దేవాదు శంకుస్థాపన రోజున గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రకటనలో 2003 ఖరీఫ్ సీజన్‌కు కొంత పూర్తి చేస్తామన్నారు . ఆ ప్రకటన తమకు పంపుతాను . దాని విషయంలో అడుగుతున్నాను . తెలుగుదేశం ప్రభుత్వానికి కమిట్‌మెంట్ లేదని చెప్పడంలేదు . ఉందో లేదో ప్రజలే చెబుతారు . ఇప్పుడు 2001 ఐపోయింది . ఇక రెండు సంవత్సరాలలో చేస్తారా ? పొద్దున దాకా మూరెడు నేశాను అని చెప్పి, దీపం తీసుకురామ్మా మొత్తం దిగనేస్తాను అని చెప్పినట్లు 2003 ఖరీఫ్ సీజన్ అని చెప్పారు . ఇది టైం బౌండ్ కార్యక్రమం . ఆ రోజు ప్రకటనలో పత్రికలు మిమ్ములను తప్పుదో వ పట్టించారా, మీరు పత్రికలను తప్పుదోవ పట్టించారా లేక ఇద్దరూ కలిసి ప్రజలను తప్పుదోవ పటించారా ? గౌరవ ముఖ్యమంత్రిగారు సాగునీరు ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ అంటున్నారు . స్వర్గీయ ఎన్ టి రామారావుగారి కమిట్‌మెంటు ఎం టి ఆర్ ప్రాజెక్టు . ఇప్పుడు వారి వారసత్వం అంటున్నారు . కానీ పనిచేస్తే మూడు మోటార్లు ఎస్ ఎల్ బిసి మీద ఫిట్ కాకుండా ఎట్లా వుంటుంది ? మెయిన్ కెనాల్

రెండు కిలోమీటర్లు పూర్తి కాకుండా ఆగిపోతుందా ? ప్రజలకు చెప్పేది ఒకటి చేసేది ఒకటి . దేవాదుల 2003 వరకు చేసే కమిట్‌మెంటు ఉందా లేదా ? దానిద్వారా 5 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందా లేదా ? సర్వే ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? నిర్దిష్టమైన ప్రకటన ఇవ్వమనండి . ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు .

శ్రీ కడియం శ్రీహరి : మరొకసారి ఎ ఎం ఆర్ ప్రాజెక్టు గురించి మాట్లాడారు . వాస్తవంగా దాంట్లో ఎన్‌టి ఆర్ గారు నల్గొండ జిల్లా ప్రజలకు త్రాగునీరు, సాగునీరు ఇవ్వాలనే మంచి ఆలోచనతో ఎ ఎం ఆర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు . 1995 వరకు ఆ ప్రాజెక్టు పైన మొత్తం రు 100 కోట్లు ఖర్చుచేశారు .
ఉ.10.00

అప్పుడు ఎన్.టి.ఆర్.గారి పీరియడ్‌లో కాని, 1989-94 మధ్య కాంగ్రెస్ గవర్నమెంట్ పీరియడ్‌లో కాని. 1998 నుంచి 2001 వరకు రు.350.00 కోట్లు ఖర్చు చేసాము. వాటర్ ట్రయల్ రన్ చేసిన రోజున నల్గొండ జిల్లా ప్రజలు, వారు పెంచుకున్న గడ్డాలను, తలనీలాలను తీసివేసిన విషయం నర్సింహయ్య గారికి కూడా తెలుసు. వేలాది మంది కాల్వ మీదకు వచ్చి ఆనందాన్ని పంచుకున్నారు. That is the commitment of the Government. తెలుగుదేశం పార్టీకి కమిట్‌మెంట్ వుంది కాబట్టే, మా కమిట్‌మెంట్‌ను ప్రజలు విశ్వసించారు కాబట్టే, చంద్రబాబు నాయుడుగారి నాయకత్వాన్ని ప్రజలు విశ్వసించారు కాబట్టే 2వ సారి 1999లో జరిగిన ఎన్నికలలో ప్రజలు మాకు ఇంకొకసారి అధికారాన్ని కట్టబెట్టారు.

గోదావరీ నీటి ఎత్తిపోతల పథకం డిటెయిల్డ్ ఇన్‌వెస్టిగేషన్స్‌కు సంబంధించి, త్వరలోనే అగ్రిమెంట్ చేసుకోబోతున్నాము. 9మాసాలలో వారి రిపోర్ట్ ఇస్తామని అన్నారు. ఇప్పటినుండి ఫండ్స్ మొబిలైజ్ చేసుకుంటున్నాము, ఆల్‌రెడీ బడ్జెట్‌లో రు.50.00 కోట్లు పెట్టుకున్నాము. డిటెయిల్డ్ ఇన్‌వెస్టిగేషన్స్ పూర్తయి రిపోర్ట్ రాగానే ప్రాజక్ట్ చేపట్టడానికి అవసరమైన నిధులను సమకూర్చుకునేందుకు సిద్ధంగా వున్నాము. ఆ డిటెయిల్డ్ ఇన్‌వెస్టిగేషన్ రిపోర్ట్ రాగానే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గోదావరి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి త్రాగునీరు అందిస్తామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, తెలంగాణా ప్రజలకు ఒక అనుమానం వుంది. ఇప్పుడే గౌరవ మంత్రిగారు చెప్పారు తెలుగుదేశం ప్రభుత్వం యొక్క ఘనత గురించి. ఏదైనా వారు శంకుస్థాపనలు చేస్తారు. శంకుస్థాపన మీదనే ప్రజలలో అనుమానం వుంది. లోగడ గౌరవ ముఖ్య మంత్రిగారు తిరుమలగిరిలో ఎన్నికల ముందు శంకుస్థాపన చేసారు. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

దయచేసి వినాలి. అందుకే నేను తెలంగాణా ప్రజలలో అనుమానం వుందని అంటున్నాను. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేసిన పనులు జరగడంలేదు, ఇప్పుడు దేవాదుల ప్రాజక్ట్ కూడా శంకుస్థాపన చేసి ఒదలేస్తారేమోననే అనుమానం తెలంగాణా ప్రజలలో వుంది. రు.50.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే, అది ఎక్కడ సరిపోతుంది? సప్లిమెంటరీ బడ్జెట్ కూడా రాలేదు. సర్వే చేయడానికి ఇంకొక సంవత్సరం పడుతుందని మంత్రిగారే చెబుతున్నారు. 3 సంవత్సరాలు ఇట్లాగే గడచిపోయి ఎన్నికలు వచ్చేవరకు పుణ్య కాలం పూర్తవుతుంది. ముఖ్యమంత్రిగారు తెలంగాణా ప్రజలను మోసం చేస్తారనే అపోహ ప్రజలలో వుంది. అందుచేత ఈ ప్రాజక్ట్‌కు అవసరమైన నిధులను ఎప్పుడు కేటాయిస్తారు, ఎప్పుడు పూర్తి చేస్తారని చెప్పవలసిన అవసరం వుంది. గతంలో కూడా ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు కూడా శంకుస్థాపన చేసారు. అది కూడా పూర్తి కాలేదు........

(మైక్ కనెక్షన్ తొలగించబడింది)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, దోర్నకల్ శాసన సభ్యులు రెడ్యానాయక్‌గారు తెలంగాణా ప్రజలను తెలుగుదేశం ప్రభుత్వం మోసం చేస్తుందని చెప్పడం చాలా విడ్డూరంగా వుంది. తెలంగాణాలో వున్న ఏకైక భారీప్రాజక్ట్ శ్రీరాంసాగర్ ప్రాజక్ట్. ఈనాడు శ్రీరాంసాగర్ ప్రాజక్ట్‌కు ఎ.పి.3 ద్వారా రు.950.00 కోట్లు, ఎ.ఐ.బి.పి. ద్వారా రు.496.00 కోట్లు, మొత్తం ఒకేసారి రు.1456.00 కోట్లను సమీకరించి స్టేజ్ 1 ఎస్.ఆర్.ఎస్.పి. ని 2003 నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికను రూపొందించి ముందుకు వెళుతున్నది ఈ తెలుగుదేశం ప్రభుత్వం. వారికి తెలుసు, మహబూబాబాద్ రెవన్యూ డివిజన్‌లోని పనులను ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినపుడు, శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ ఇసుక మేట వేయబడి వున్నది. అటువంటి సందర్భంలో శ్రీరాంసాగర్ జలాలు వరంగల్లుకు రావు. శ్రీరాంసాగర్ జలాలు వెన్నవరం కాల్వకు కాని, మోరంచ కాల్వకు కాని రావని గట్టిగా చెప్పిన ప్రబుద్దులు ఒక విషయం మరచిపోకూడదు. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత వరంగల్లు జిల్లాలో మిగలిపోయిన పనులను రు.496.00 కోట్లను ఎ.ఐ.బి.పి. ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి తెప్పించి కాల్వ పనులను పూర్తి చేసి, వెన్నవరం కాల్వ ద్వారా నీరందించిన విషయాన్ని మరచిపోయారా రెడ్యానాయక్‌గారూ?

మిగిలిపోయిన పనులన్నిటినీ, వెన్నవరం కాల్వద్వారా 2003 నాటికి పూర్తి చేసి వరంగల్లు జిల్లాలో స్టేజ్ 1 ద్వారా 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి వుందని ఈ సందర్భంగా వారికి గుర్తు చేస్తున్నాను. ఆనాడు తెలంగాణా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని తెలంగాణా ప్రజలను మోసం చేసింది ఎవరో తెలుసు. అందుకనే మీకు ఈ స్థానాన్ని ఇచ్చారు, మాకు ఈ స్థానాన్ని ఇచ్చారనే విషయన్ని గుర్తుంచుకోమని తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్దిపేట) : అధ్యక్షా, మంత్రిగారు దేవాదుల ప్రాజక్ట్‌కు సంబంధించి ప్రభుత్వం యొక్క ఘనతను గురించి చాలా చెప్పారు. అనుమానాలు పూర్తి స్థాయిలో వున్న మాట వాస్తవం. ఎందుకంటే కారణాలు చాలా వున్నాయి. Why are they so hesitant? There are strong reasons. ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్న మహబూబ్‌నగర్ జిల్లాలో, ముఖ్యమంత్రిగారు స్వహస్తాలతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తే, .........

మేడమ్ స్పీకర్ : చంద్ర శేఖర రావుగారూ, సబ్జక్ట్‌లోకి రండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు : చెప్పాలి కదమ్మా, Government can say. We cannot say anything. We strongly object this type of attitude. చాలా అత్యవసరమైన, ప్రజా ప్రాముఖ్యమైన సమస్య ఇది. నేను అన్‌పార్లమెంటరీగా చెప్పడం లేదు. దేవాదుల ప్రాజక్ట్ గురించి చెబుతున్నాను. దయచేసి నన్ను అలౌ చేయాలి. ఇది చాలా రిలవెంట్ సబ్జక్ట్. ఒక అర్ధ శతాబ్దంగా తెలంగాణా ప్రజలకు చాలా అన్యాయం జరుగుతోంది. ఇరిగేషన్‌కు సంబంధించి తెలంగాణా ప్రాంతానికి తీవ్రమైన వివక్ష జరిగింది. ఇది గౌరవ ముఖ్యముంత్రి గారు కూడా ఒప్పుకున్నారు, అన్ని పార్టీల వారు కూడా ఇక్కడ చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఈ రోజున దత్తత తీసుకున్న జిల్లాలోనే కల్వకుర్తి పథకానికి తట్టెడు మట్టి వేయలేదు.

లెండి ప్రాజక్ట్‌కు సంబంధించి నీరు మహారాష్ట్రవారే తీసుకుంటున్నారు, తెలంగాణా ప్రాజక్ట్‌కు చుక్క నీరు రాలేదు. భీమా ప్రాజక్ట్, నెట్టెంపాడు ప్రాజక్ట్‌ల పరిస్థితి కూడా యధాతథంగా వుంది. ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేసిన ఎత్తిపోతల పథకం అట్లాగే వుంది. అవన్నీ అట్లానే వుండగా ............

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, ......

శ్రీ కె.చంద్రశేఖర రావు ః అయ్యా, మంత్రిగారూ, మీరు సమాధానం చెప్పేటపుడు చెప్పవచ్చు కదా? Is it fair? This is unfair.

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, తెలంగాణా ప్రాజక్‌లపై డిస్కషన్ పెట్టండి, ఏ ప్రభుత్వాలు ఎంతెంత ఖర్చు చేసాయి అనే విషయం తెలుస్తుంది.

శ్రీ కె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా, మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు. మధ్యలో మంత్రిగారు ఎలా మాట్లాడతారు?

మేడమ్ స్పీకర్ ః పర్టిక్యులర్ ఇస్యూపైన మాట్లాడినట్లయితే, he will answer. మీరు సరిగ్గా మాట్లాడి వున్నట్లయితే పరిస్థితి ఈ విధంగా వచ్చి వుండేది కాదు.

శ్రీ కె.చంద్రశేఖర రావు ః పెండింగ్ ప్రాజక్ట్‌ల గురించి డిస్కషన్ పెట్టండి, మేమూ మాట్లాడతాము.

శ్రీ కడియం శ్రీహరి ః ఏ ప్రభుత్వాలు ఏ విధంగా కేటాయింపులు చేసాయి, ఎవరెవరు ఎంతెంత ఖర్చు పెట్టారు అనేది చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాము. మీరు పర్మిషన్ ఇవ్వండి, మేము చర్చ చేయడానికి సిద్ధంగా వున్నాము.

SRI K. CHANDRASEKHAR RAO: Madam, is it fair? నేను మాట్లాడిన తరువాత వారు మాట్లాడవచ్చు కాని, నేను మాట్లాడుతుండగానే మాట్లాడవచ్చా? మేము మాట్లాడితే వారి బండారం బయట పడుతుందనే భయంతో వారు ఆ విధంగా మాట్లాడుతున్నారు కాని, ఇది పద్ధతి కాదు. It is unfair on the part of the Minister. I am speaking with your permission. Why is the Minister interfering?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః సబ్జక్ట్ డీవియేట్ అయ్యే అధికారం కాని, అవకాశం కాని కేవలం మంత్రులకే వుంటుంది, సభ్యులకు లేదనే మీ తీర్పు వుంది. మంత్రిగారు మాట్లాడుతూ, సైక్లోన్ రీ-కన్‌స్ట్రక్షన్ ప్రోగ్రామ్, అదీ, ఇదీ అనుకుంటూ, కావలసినవన్నీ మాట్లాడుకున్నారు. దానికి పూర్తిగా మీరు అవకాశం ఇస్తారు. ఇక్కడ సభ్యులు నెట్టెంపాడు అన్నా, కల్వకుర్తి అన్నా మీకు బాధ ఎందుకో నాకు అర్థం కాలేదు. వారికి ఏ విధమైన చట్టం వుంటుందో, మాకు అదే విధమైన చట్టాన్ని వర్తింపజేయండి. If they do not deviate from the subject, we also will not deviate from the subject. వారికి ఏ విధమైన అవకాశం ఇస్తారో, మాకూ అదే విధమైన అవకాశాన్ని ఇవ్వండి.
ఉ.10.10

శ్రీ కె.చంద్రశేఖరరావుః దేవాదుల ప్రాజెక్టుకి సంబంధించి పునాదిరాయి వేసే చాలా సమయం జరిగిపోయింది. దాదాపుగా రఫ్ ఎస్టిమేట్ రు.1800 కోట్లు. దానికి వందల మెగావాట్ల పవర్ కావాలి.మల్టీ స్టేజ్ లిఫ్టింగ్ స్కీమ్ ఉన్న చెఱువులను వదలుతామని అన్నారు. ప్రపంచంలో ఇటువంటి ఒకటి, రెండు స్కీములు ఎక్కడ ఉన్నాయో అవి కూడా డ్రింకింగ్, ఇండస్ట్రియల్ వాటర్ కోసం తప్ప ఇరిగేషన్ వాటర్ కోసం లేదు. నేను మంత్రిగారిని కోరేదేమంటే, తెలంగాణా ప్రాంతం మీద ప్రభుత్వానికి ప్రేమ ఉంటే, శాస్త్రీయ దృక్పథంతో , తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయమనండి. తెలంగాణాలో ఉండే మైనర్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తిగా ధ్వంసం అయింది. Why are you allowing water to go into Godavari and trying to bring it back?

గోదావరిలో వెళ్లే ప్రతి డ్రాప్‌ని మొత్తం గోదావరి బేసిన్‌లో అరెస్ట్ చేయవలసిన అవసరం ఉంది. కానీ అదేమీ చెప్పకుండా ఉన్నారు. వేరేమీ అనుకోకుంటే, అంటే నేను ఆరోపణ చేస్తున్నానని అనుకోవద్దు. ఇది కాని పథకం అనే అనుమానం ఎక్కువగా ఉంది. అన్‌ఎకనామికల్‌అనే మాట కూడా ఉంది. తెలంగాణా ప్రాంత ప్రజలు ఉబ్బిపోతారని అనుకోవద్దు. ఇటువంటి పథకాలు చాలా చెప్పారు. గతంలో చాలా మోసం జరిగింది. ఇదే సెషన్‌లో సమగ్రంగా చర్చించడానికిగాను ఆల్‌రెడీ అపోజిషన్ లీడర్ ప్రతిపాదిస్తే బిఎసిలో ఒప్పుకున్నారు. ఒక పూట సాయంత్రం సిటింగ్‌పెట్టయినా దీనికి అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి) : వెనకబడిన తెలంగాణా ప్రాంతానికి, రాష్ట్రంలో ఉన్న మెట్ట ప్రాంతానికి పంటలు పండించుకోవడానికిగాను నీటిని లిఫ్ట్ ద్వారా ఇవ్వాలనేది చాలా రకాలుగా పరీక్షలు జరిగి మా పార్టీ తరఫున వర్క్‌షాప్ పెట్టి అనేక రకాలుగా స్టడీ చేసిన తరువాత రాష్ట్రంలో ఉన్న వేలాది కిలో మీటర్ల పాదయాత్రల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి, ప్రజల ద్వారా ఈ డిమాండ్ చేయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గోదావరిపైన ఎత్తిపోతల పథకం ద్వారా తెలంగాణాను ఆదుకోవాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మన ప్రియతమ ప్రధానమంత్రిగారు గౌరవనీయులు వాజ్‌పేయిగారు రాజమండ్రిసభలో చెప్పడం జరిగింది...

( అంతరాయం )

మేడమ్ స్పీకర్: షార్ట్‌డిస్కషన్‌లో ఇస్తానన్నాను. అప్పుడు మాట్లాడండి...

శ్రీ కె. సత్యనారాయణ: ప్రధానమంత్రిగారు దీనికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తీసుకురండి. సెంట్రల్ కూడా క్లియరెన్స్ చేస్తుందని, ఆర్థిక సహాయం కూడా చేస్తామని క్లియర్‌గా చెప్పారు. తెలంగాణాకు చెందిన 4 జిల్లాలకు సంబంధించిన ప్రజలలో ఒక ఆశ చిగురించింది. దానిలో మెదక్ జిల్లా ఉంది. మెదక్ జిల్ల శాసనసభ్యుడిగా ఆ రోజు నేనూ సంతోషించాను. ముఖ్యమంత్రిగారు 2003 వరకూ ఈ ప్రాజెక్ట్‌ను తీసుకువస్తామన్నారు. చాలా ఆశ కలిగింది. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఈనాడు ప్రభుత్వం చేపడుతోంది. రు.50 కోట్లు కేటాయిస్తామన్నారు. కేటాయించమనండి, ఖర్చుచేయనిద్దాము. మనం పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి. ఈ చర్చను డైవర్ట్ చేయడమనేది పద్ధతి కాదు. తెలంగాణాను ఆదుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు అయింది. ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చాయి. ఏమి చేశారు. ఈ ప్రాజెక్టులు ఏనాడూ, ఎవరూ పూర్తి చేయలేదు.

( అంతరాయం )

నేను వారికీ సపోర్ట్ చేయడం లేదు. ఇటు వారికి సపోర్ట్ చేయడం లేదు. ఎక్కడి వారయినా కూడా తెలంగాణా విషయాన్ని తీసుకుని లబ్ధి పొందారు. అనేకమంది ఈ పేరుతో అధికారంలోకి వచ్చారు. తెలంగాణాకి అన్యాయం చేశారు. తెలంగాణా సస్యశ్యామలం కావడానికి ఈ ప్రాజెక్టులు పూర్తికావడానికి అందరిని తమ అనుభవాలను, ఆలోచనలను ప్రభుత్వానికి తెలియచెప్పమనండి. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువద్దాము. ఈ ప్రాజెక్టులను సాధించుకుందాము. తెలంగాణాను సస్యశ్యామలం చేద్దాము. ఈ విధంగా ముందుకు వెళదామని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనవసర రభస చేసి ప్రతి అంశాన్ని రాజకీయం చేయవలసిన అవసరం లేదు. ఈ ప్రాజెక్టును సాధించుకోవడానికి ప్రభుత్వం, మనందరం ముందుకు పోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) : వారికి వీరు అలయన్స్. ఈ బిజెపివారు ఒక ఓటుకు రెండు రాష్ట్రాలని అన్నారు. వారేమో ఒక్క స్కీమ్‌కి రెండు పునాదిరాళ్లు అన్నారు. గోదావరి జలాల ఉపయోగం పైన ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్2పైన ఒకే కార్యక్రమానికి రెండు పునాదిరాళ్లు వేశారు. ఒక ఓటుకు రెండు రాష్ట్రాలని వారంటున్నారు. సమస్య ఏమిటంటే, దేవాదుల ప్రాజెక్ట్‌పైన క్రితంసారి అసెంబ్లీ సమావేశంలోచర్చ వచ్చినప్పుడు స్పష్టంగా ప్రభుత్వాన్ని అడిగాము.ఇన్వెస్టిగేషన్ ఇంకా అప్పజెప్పబోతున్నామని అన్నారు.

గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వానికి సంబంధించి గోదావరి జలాలను సర్వే చేయించడానికి ఒక చీఫ్ ఇంజనీర్ పోస్ట్ ఉన్న మాట వాస్తవమా, కాదా? గత నాలుగు సంవత్సరాల నుండి ఇన్వెస్టిగేషన్ జరుగుతున్న సమయంలో దేవాదుల మీద శంఖుస్థాపన చేశారు. ఒక చీఫ్ ఇంజనీర్‌ను పెడుతూ మరొక వైపున ఇన్వెస్టిగేషన్‌ని అప్పజెప్పడానికి ఏదో ఒక ప్రైవేటో, కేంద్రప్రభుత్వ సంస్థకో అప్పజెప్పాలనే ఆలోచనలో ఉన్నామనే మాట చెబుతున్నారు. అందుకుగాను అందరికి ఇది కాదేమోననే నమ్మకాలు కలుగుతున్నాయి.

రెండవది, ఈ ప్రశ్న చాలా స్పెసిఫిక్ అయినది. ప్రాజెక్ట్ కాస్ట్ఎంత, ఎప్పుడు పూర్తి చేస్తారని అడిగారు. ప్రభుత్వం నుండి సమాధానం రాలేదు. టెంటటివ్ కాస్ట్ రు.1800 కోట్లని అంటున్నారు. ఎంత కేటాయిస్తారు. ఎలా తీసుకువస్తారు. ఎప్పుడు పూర్తి చేస్తారనే మాట చెప్పడం లేదు. మూడవది తెలంగాణాను కేవలం రాళ్లూ, రప్పలకు పరిమితమయ్యేవిధంగా వారు ప్రవర్తిస్తున్నారు. ప్రతి సంవత్సరానికి పునాదిరాళ్లు వేస్తూనే ఉన్నారు. దేవాదుల మీద వేశారు. వరంగల్‌లోనూ పునాదిరాయి వేశారు. కేవలం పునాదిరాళ్లు వేస్తూ ఉన్నారు. ఎస్ఆర్ఎస్పి స్టేజ్2 పూర్తి చేయడానికి అక్కడ నుండే టైఅప్ చేశారు. ఎప్పుడు పూర్తి చేస్తారు? ఆ వివరాలు ఏమిటి?

డా.ఎన్.సుధాకరరావు (చెన్నూరు) : తెలుగుదేశం ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉంటుందని అనడానికి ఒక చిన్న తార్కాణం చెబుతున్నాను. మా నియోజకవర్గంలో నేను ఎన్నికయిన తరువాత 2001 అక్టోబరు 10వతేదీన ముఖ్యమంత్రిగారికి నివేదించుకోగానే, ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2 రీచ్ 1లో వెంటనే సర్వే చేయించి బిట్స్ తీసుకొని ల్యాండ్ అక్విజిషన్‌కు నాచమడుగు వరకూ కొంతవరకూ ప్రపోజల్స్ పోయాయని తమద్వారా తెలియచేసుకుంటున్నాను. ఎస్టిమేట్‌కూడా చీఫ్ ఇంజనీర్‌వద్ద శాంక్షన్‌కు సిద్ధంగా ఉంది. వెంకటేశ్వరరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు, ఇప్పుడు మంత్రిగా ఉన్న శ్రీహరిగారు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూఉన్నారు. ముఖ్యమంత్రిగారు మానిటర్ చేస్తూ ఉన్నారు.

శ్రీ కడియం శ్రీహరిః గోదావరి ఎత్తిపోతల పథకానికి సంబంధించి చంద్రశేఖరరావుగారు కొన్ని సూచనలు చేశారు. శాస్త్రీయమయిన పద్ధతిలో చేయడానికి దీనికి చాలా ఇబ్బందికరమయిన పరిస్థితులు ఉన్నాయి. దీనిని చేపట్టాలంటే, అవగాహన చేసుకుని, అప్రోచ్ చేయాలని అన్నారు.అది చాలా వాస్తవమయిన విషయం. తప్పకుండా గోదావరి ఎత్తిపోతల పథకానికి సంబంధించి సాధ్యాసాధ్యాలను డిటేల్డ్‌గా ఇన్వెస్టిగేట్ చేయించి ఎన్ని ఇబ్బందులు ఎదురయినా ముఖ్యంగా సాంకేతిక, ఆర్థిక పరమయిన ఇబ్బందులు ఎదురయినా గోదావరి జలాలను లిఫ్ట్‌చేయడం ద్వారా తప్ప తెలంగాణా జిల్లాలకు సాగునీరును అందించడానికి ఏ కార్యక్రమమూ లేదు. అందరికి తెలుసు. ఆ విధంగా లిఫ్ట్‌చేయడం ద్వారా ఎగువ ప్రాంతాలలో ఉన్న తెలంగాణా జిల్లాల్లోని మెట్ట భూములకు సాగునీరు అందించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి గౌరవసభ్యులు చేసిన సూచనలను దృష్టిలోపెట్టుకొని శాస్త్రీయ పద్ధతులను టోటల్‌గా స్టడీ చేసి అన్ని రకాల ఇన్వెస్టిగేషన్ పూర్తి చేస్తామనీ, డీటేల్డ్ ఎస్టిమేట్ తయారయిన తరువాత దానిని ఆధారం చేసుకొని ఫండ్స్ తయారుచేసుకొని, షెడ్యూల్ ప్రకారంగా చేసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.10.20

రెండవది, ఈ ప్రాజక్టుని పూర్తి చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను. తెలంగాణాకి సంబంధించిన శ్రీరామ్ సాగర్ స్టేజీ 2ని ప్రస్తావనకు తీసుకువచ్చారు. 1996వ సంవత్సరములో, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే స్టేజీ 2కి, సెంట్రల్ వాటర్ కమీషన్ (సి.డబ్ల్యు.సి.) క్లియరెన్స్ వచ్చిందని తెలియజేసున్నాను. శ్రీరామ్ సాగర్ సర్వే పనులు పూర్తి అయ్యాయి. 384 కి.మీ.ల నుండి 392 కి.మీ. అంటే 8 కి.మీ.ల సర్వే పనులు పూర్తి అయ్యాయి. 10 కోట్ల రూపాయల విలువైన పనులకు టెండర్లను పిలిచాము. ప్రధాన కాలువ పనులు కూడా చేపట్టబోతున్నామని

తెలియజేస్తున్నాను. అధికారములో వారున్నప్పుడు, వారికి తెలంగాణా, తెలంగాణా ప్రాంత వెనుకబాటు తనము, ప్రజలు, ప్రాజక్టులు గుర్తుకు రావు. అధికారంలో లేనప్పుడు మాత్రమే ఇవన్నీ గుర్తుకి వస్తాయి. అప్పుడే వీరు తెలంగాణా నినాదముతో ముందుకు వస్తారు. వీరు తెలంగాణా ప్రజలను మోసము చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడు గారి నాయకత్వం క్రింద తెలంగాణా ప్రజలకు న్యాయం చేయడానికి, తెలంగాణా సాగునీటి ప్రాజక్టులను పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గార్కే దక్కుతుందని చెప్పారు. 1996వ సంవత్సరములో కేంద్రములో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారములో ఉండి క్లియరెన్స్ ఇచ్చిందనే సంగతిని వారు మర్చేపోతున్నారు. అది గమనించాల్సినదిగా కోరుతున్నాను. 1996వ సంవత్సరంలో క్లియరెన్స్ వస్తే, నేటి వరకు, అంటే ఆరు సంవత్సరాల కాలం పాటు వారేమి చేశారు? 'గడ్డి పీకుతున్నారా'? ఇన్నేళ్ల నుండి ఏమి చేస్తున్నారు? ప్రాజక్టు ఎందుకు పూర్తి చేయలేదు.ఒక్క పైసా అయినా కేటాయించారా? గత నాలుగు సంవత్సరాల నుండి, గోదావరి జలాల విషయం సర్వే చేయడానికి ఒక సి.ఇ. ఉన్నారు. ఆయనేమైనా సర్వే చేశారా? లేదా ? సర్వే చేస్తే, ఆ రిపోర్టులో దేవాదుల ఉందా ? లేదా ? ఇటువంటి విషయాల గురించి మంత్రి గారు చెప్పక కాంగ్రేస్ ఏమిచేసింది ? తెలుగుదేశం ఏమి చేసిందని వంచిస్తున్నారు. శ్రీరామ్ సాగర్ స్టేజ్ 2 పైన మంత్రి గారు స్పందించారు. దీనికి 1996లో క్లియరెన్స్ వచ్చిందని చెప్పారు. దీనికి గాను ఎంత కేటాయించి, ఖర్చుచేశారు ? వరద కాలువకి 1996లో క్లియరెన్స్ వచ్చింది. దీని పరిస్థితి ఏమిటి ? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధక్షా, ఆంధ్రప్రదేశ్లోని సాగునీటి ప్రాజక్టులకు సంబంధించి, మీరు ఒక చర్చకు అనుమతించండి. ఏ ప్రభుత్వ కాలములో ఎంత ఎక్కువ నిధులు సమకూర్చి, ఖర్చు చేశారన్న వివరాలు, మీ ముందు పెట్టడానికి సిద్ధముగా ఉన్నాము. గౌరవ సభ్యులు సురేష్‌రెడ్డి గారు ఒక మాట వాడారు. 'గడ్డి పీకుతున్నారా' అని అడిగారు. ఆయనకు ఒక మాట చెపుతున్నాను. 1984వ సంవత్సరములో, స్వర్గీయ ఇందిరాగాంధీ గారు వరద కాలువ గురించి హామీ ఇచ్చారు. 1992వ సంవత్సరంలో సి.డబ్ల్యు.సి. ఆమోదము లేకుండా, లైన్ ఎస్టిమేట్లు లేకుండా, డీటేల్డ్ ఎస్టిమేట్సు లేకుండా, అప్పుడు ప్రధాన మంత్రిగా ఉన్న శ్రీ పి.వి. నర్సింహారావు గారు, వరద కాలువకి శంకుస్థాపన చేశారు. 1992వ సంవత్సరంలో కేంద్రములోనూ, రాష్ట్ర ములోనూ, కాంగ్రేస్ ప్రభుత్వమే అధికారములో ఉంది. వారు మమ్మల్ని గడ్డి పీకుతున్నారా? అని అడిగారు. మరి ఆ సమయంలో వారు 'గడ్డితిన్నారా'? లేక 'గడ్డి పీకారా'? అని అడుగుతున్నాను. ఆ రోజు వారి ప్రభుత్వ హయాంలో వారేమి చేశారని ప్రశ్నిస్తున్నాను. మాకు వేయబోయే ప్రశ్నలను వారు ముందుగా వేసుకొంటే బాగుంటుంది. రాజకీయాల కోసం తెలంగాణా ప్రాంత ప్రజలను మోసము చేసే విధంగా మాట్లాడడం మానుకోవాలని చెపుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, వారు 50 సంవత్సరాలు పరిపాలించేమి చేశారని, మా పార్టీ పైన అలిగేషన్స్ చేశారు. నేను మంత్రి గార్ని అడిగేది ఏమంటే, 1956వసంవత్సరములో రాష్ట్ర రెవెన్యూ ఆదాయం ఎంత? ఇరిగేషన్‌కి ఎంత ఖర్చు చేశారు. ఏ ప్రాజక్టులను చేపట్టారు? 1983 వరకు ఎంత ఆదాయం ఉంది? ప్రతి సంవత్సరం ఇరిగేషన్ ప్రాజక్టులు ఎన్ని కట్టారు. 1985 నుంచి 1989 వరకు, 1989 నుండి 1994 వరకు, 1994 నుండి నేటి వరకు రెవెన్యూ ఆదాయం ఎంత? ఎన్ని ప్రాజక్టులు కట్టారు, ఇరిగేషన్ ప్రాజక్టులకు ఎంత ఖర్చు చేశారు, సంబంధిత విషయాలన్ని సభ ముందు పెట్టండి.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, మీరు చర్చకు అనుమతిస్తే, మేము రెడిగా ఉన్నాము.

MADAM SPEAKER: Do you want to postpone the agenda? ఎజండా అంతా పోస్టుపోను చేసుకొని డిస్కస్ చేసుకొందామంటే నాకభ్యంతరం లేదు. ఫ్లోర్ లీడర్లందరూ, తమ తమ అభిప్రాయలు చెపితే బాగుంటుంది.

( అంతరాయం )

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- రాష్ట్రం మొత్తం మీద ఎన్ని ప్రాజక్టులు చేశారో ఆ వివరాలు సభలో పెట్టమనండి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం తరపున మంత్రి గార్ని, రాష్ట్రానికి సంబంధించిన సంవత్సరాల వారీగా రెవెన్యూ ఎంత, అందులో ఇరిగేషన్‌కి ఎంత పెట్టుబడి పెట్టారు ? ఎంత ఖర్చు చేశారు ? సంబంధిత వివరాల బ్రేకప్ పెట్టమంటే ఆయన ఒప్పుకొన్నారు కదండి.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లోని సాగు నీటి ప్రాజక్టులపైన, ఎవరి ప్రభుత్వ కాలములో ఏ రకముగా ఖర్చు చేశారనే వివరాలు, మీ ద్వారా సభకి తెలియజేయడానికి సిద్ధముగా ఉన్నామని చెప్పాను.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, మేము చెప్పిన విషయాన్ని మంత్రి గారు తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం రాష్ట్ర రెవెన్యూ ఆదాయం ఎంత? 1956వ సంవత్సరం నుండి రాష్ట్ర రెవెన్యూ ఆదాయం ఎంత ? ఇరిగేషన్‌కి ఎంత ఖర్చు చేశారు. ఎన్ని ప్రాజక్టులు నిర్మాణం చేశారు. ఎన్ని లక్షల ఎకరాలు సాగు చేశారు. సంవత్సరాల వారీగా చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ :- ఈ ఇస్యూపైన షార్ట్ డిస్కషన్ కావాలనుకొంటే, డిస్కస్ చేసుకోవచ్చు.

శ్రీ కడియం శ్రీహరి :- నేను మళ్లీ చెపుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లోని సాగు నీటి ప్రాజక్టుల అభివృద్ధిపైన, ఇన్‌వెస్ట్‌మెంట్స్‌పైన, మీరు ప్రభుత్వానికి అనుమతి ఇవ్వండి. వివరాలతో మీ ముందుకు రావడానికి, సమాధానములు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

MADAM SPEAKER: Short Discussion on Sub-standard Construcion of the Irrigation Projects-- మనం డిస్కస్ చేద్దామని బి.ఎ.సి.లో నిర్ణయించి 30వ తేదీన తీసుకొందామని అనుకొన్నాము. 30వ తేదిన కాకుండా, ఇప్పుడే డిస్కస్ చేద్దామంటే, నేటి ఎజండాలో ఉన్న అన్ని అంశాలను రద్దు చేసి ఇది డిస్కస్ చేయండి. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

డా వై.ఎస్.రాజశేఖరరెడ్డి:- ఈ రోజు మధ్యాహ్నము ఖాళీగా ఉన్నాము. ఈ రోజు మధ్యాహ్నము డిస్కషన్‌కి పెట్టండి. We will sit from 4.00 p.m.

ఉ.10.30

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, నేను చాలా సార్లు చేయి ఎత్తినా, అవకాశం మీరు అవతలి వారికే ఇచ్చారు. వారి ధోరణిలో వారు మాట్లాడేరు. వారు మా సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. అనేకసార్లు నేను చెప్పాను. సెషన్లో టోటల్‌గా డిస్‌కషన్ లో ఏదయితే వుందో అది మాట్లాడాలి అన్నపుడు ఉదయమే చర్చించండి. లోపల మీటింగు పెట్టి మీరు టైము టోటల్‌గా ఫిక్సప్ చేస్తే ఏం లాభం ? మీరు పెండింగు ప్రాజెక్టులను గూర్చి మాట్లాడాలని డిసైడ్ చేశారు. దాని మీద ఎడ్జర్నమెంటు మోషన్సు యివ్వవచ్చు. దాని మీద క్వశ్చన్సు వేయవచ్చు. 304 అడగవచ్చు. మళ్లీ క్వశ్చను రావచ్చు. మా అభిప్రాయాలు తెలుసుకోండి. లేకపోతే దానికి విలువ వుంటే నేను అందుకు ఏమంటాను? మీరు ఏదయితే షెడ్యూలు ఫిక్స్ చేశారో దానిలో మీరు చేసుకోండి. లేకపోతే ముందుగా ప్రీపోన్ చేయండి. మాకు అభ్యంతరం లేదు. కాని చర్చ జరిపి, మళ్లీ

పోస్ట్‌పోన్‌మెంట్ అంటే ఎలా? ఎక్కడపడితే అక్కడ రావాలంటే ఎలా? ఎప్పుడు రావడానికి పోస్ట్‌పోన్ చేస్తున్నారు? షార్ట్ డిస్కషన్ను చేసే స్టేజి నుంచి మీరు ఎలవ్ చేసిన తర్వాత అనేక విషయాలు ఇక్కడ డిస్‌కషనుకు రాలేదు. గత సమావేశాలు మీరు చూడండి.

మేడమ్ స్పీకర్ ః– మీ సభ్యులందరూ సహకరిస్తే నాకేం అభ్యంతరమండీ? మీరందరూ సహకరించండి నాకు ఏమి ఇబ్బంది వుంటుంది? మీరు సహకరించకుండా ఇష్యూ ఎలా వస్తుంది?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– మీరు ఆ సీట్లో ఉన్నారు. ఇక్కడ నుంచి మా అభిప్రాయాలు మేము చెబుతూ వుంటాము. మా ఆవేదన మేము చెబుతూ వుంటాము. దానిని దృష్టిలో పెట్టుకుని , లోపల చేసిన నిర్ణయాలను దృష్టిలో పెట్టుకుని , సమయాన్ని దృష్టిలో పెట్టుకుని, దానిని మీరు కంట్రోలు చేసి, అన్ని విషయాలకూ అవకాశం యివ్వాలి.

మేడమ్ స్పీకర్ ః– మేమందరం సహకరించము, మీరు కంట్రోలు చేయండి అని అంటే ఎలా అవుతుంది?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– సహకరించడం విషయంలో అక్కడున్న మీరు నిర్ణయం తీసుకోకపోతే ,అల్టిమేట్‌గా మీకు చెడ్డ పేరు వస్తుంది మేడమ్.

మేడమ్ స్పీకర్ ః– అందరూ వాచ్ చేస్తున్నారు. చెడ్డ పేరు స్పీకరుకు ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? ఎలా మీరు మాట్లాడుతారు? మేమందరం సహకరించము, మేము ఇష్టం వచ్చినట్లు చేస్తాము. చెడ్డ పేరు మీకు యిస్తాము అంటారా?

SRI N. INDRASENA REDDY : I am not attributing anything to the Chair. I am not attributing any motives to the Speaker.

మేడమ్ స్పీకర్ ః– చెడ్డ పేరు ఎందుకు వస్తుంది? Why should I get it ?

(అంతరాయం )

SRI ASADUDDIN OWAISI : Madam, it amounts to Contempt of the House.

SRI N. INDRASENA REDDY : I know what is a contempt and what is not a contempt. You need not tell me such things.

శ్రీ నోముల నర్సింహయ్య ః– మేడమ్ .....

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– అరవకండి, మీరుచేసినది ఇక్కడ ఎవరూ చేయడం లేదు. మీరు స్పీకరును బద్నామ్ చేసినంత ఎవరూ చేయడం లేదు. ఎందుకు అలా మాట్లాడతారు? పొద్దున్నే లేచి, ఎప్పుడూ అబద్ధాలే మాట్లాడి అవకతవకలు చేస్తారా ? తలకాయ క్రిందకు వేసుకుని మాట్లాడగానే సరిపోతుందా?

(అంతరాయం )

మీరు అక్కడ ఉన్నపుడు, తర్వాత ఇంతకు ముందు ఒక స్పీకరున్నారు. ఇప్పుడు మీరున్నారు. ఇంకా స్పీకర్స్ వస్తారు. అందరూ కూడా మన గురించి ఈ టైములో హౌస్ జరిగినపుడు బాగా జరిగిందనే మంచి పేరు రావాలన్న ఉద్దేశ్యంతో ఈ విషయాన్ని చెప్పాను గానీ, వేరే మోటివ్‌తో చెప్పలేదు.

మేడమ్ స్పీకర్ :- మీరు వినండి. అంతకు ముందు స్పీకర్స్ ఉన్నారు. ఆ తరువాత స్పీకర్స్ వస్తారు. ఇప్పుడు స్పీకరు వుంది. అందరికీ తెలుసు. 1983 నుంచి నేను హౌస్‌లో వున్నాను. I have seen more number of Speakers. అయితే మీరు ఒకటి గుర్తు పెట్టుకోండి నేను ఒకటి చెపుతున్నాను. మీకంటే ఎక్కువ మందినే చూశాను. అయితే మీరు ఒకటి గుర్తు పెట్టుకోండి . ఈ సభలో సభ్యులందరూ, ఏ పార్టీకి సంబంధించిన వారు అయినా, ఎవరయినా బాధ్యత కలిగిన సభ్యులు స్పీకరుకు మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేయడం మంచి పద్ధతి కాదు. దయచేసి వినండి. సభ్యులు ఎవరూ సహకరించకుండా, ఏ రకంగా ఈ హౌస్ నడుస్తుంది? ఈ హౌస్ నడుస్తుందా? మనం ఎజండా పెట్టుకుంటున్నాము. దాని ప్రకారం వెళ్లాము. షార్ట్ నోటీసు క్వశ్చన్ వుంది. సిగ్నటరీస్ ఎవరు వుంటే వారు మాట్లాడుతారు. కొన్ని సార్లు డైవర్ట్ అవుతుంది. బి.ఏ.సి. లో మనం రూల్ 74 కి 20 నిముషాలు టైము పెట్టుకున్నాము. కానీ ఆలోపు ఇక్కడ దానిని పూర్తి చేయము. అలాగే 304 వుంది దానికి బిఏసి లో 40 నిముషాలు సమయం పెట్టుకున్నాము. కానీ ఇక్కడ అంతలోపు పూర్తి చేయము. ఇలా అయితే ఎలా అవుతుందండీ? సభ్యులందరూ సహకరించాలి. మీరు సహకరించడం లేదని అనడం లేదు. మా పంథా మాది, మీరు హౌస్ కండక్ట్ చేయండి అంటే ఎలా జరుగుతుంది? మీరు ఎలవ్ చేయండి అంటే ఎలా వీలు అవుతుంది?

పదేపదే గౌరవ సభ్యులందరికీ నేను ఒక విషయం చెబుతున్నాను. మీరంతా సహకరించకపోతే ఎలా? అందరూ సహకరించాలి. ఆయా పార్టీల ఫ్లోర్ లీడర్స్ మీ సభ్యులను కంట్రోల్ చేయాలి. అలా చేయలేక పోతే చాలా కష్టం . ఎలా వీలవుతుంది? మనకున్న ఎజండాలో ఏముంది? బిజినెస్ ఏముంది? అవి చూసి ఆ విధంగా సభ్యులు ఫాలో అవ్వాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మేడమ్ , నేను చెప్పిన భాషలోనో, టోన్ లోనో మీరు ఎందుకు తప్పుగా అర్థం చేసుకున్నారో నాకు తెలియదు? మీరు తప్పుగా అర్థం చేసుకుని వుంటే, మీకు ఆ రకమైన ఇంప్రెషన్స్ వస్తే... I am expressing my sorry for that.

MADAM SPEAKER : It is alright.

శ్రీ కె.చంద్రశేఖర రావు :- మేడమ్, ఆ మాటలను ఎక్స్‌పంజ్ చేయాలి.

(అంతరాయం )

MADAM SPEAKER : I will look into that. I will take a decision.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఈ హౌస్‌లో సభ్యులందరూ కోపరేట్ చేయకపోతే , ఈ హౌస్‌లో సభ్యులు ఏవయితే నిర్ణయాలు చేశారో దానికి వ్యతిరేకంగా సభ్యులు ప్రవర్తిస్తే వారిపై చర్య తీసుకునేటువంటి హక్కు మీకు వుంది . అందుకు కావలసిన రూల్స్ చట్టపరంగా మీకు వున్నాయి. కాబట్టి మీరు ఎక్కడో ఒక దగ్గర ఫర్మ్‌గా లేకపోతే మాలాంటి సభ్యులు, లాజిక్‌గా

వుండే సభ్యులు ఇబ్బందులు పడుతున్నాము. మేము నష్ట పోతున్నాము. కాబట్టి సభ్యుల హక్కులను కాపాడవలసిన బాధ్యత మీ పైన వుంది. లేకపోతే మేము నష్టపోతాము.

(అంతరాయం )

(అంతరాయం కల్పిస్తున్న సభ్యుల నుద్దేశించి) మీరు ప్లా కార్డ్స్ తీసుకురారా? ప్రతి దానికీ అరవరా? ఏమి తెలిసింది? రోజా లొల్లి చేయరా? ఏమి మాట్లాడతారు? రోజు హౌస్‌లో సభా సమయం వృధా కావడానికి మీ సభ్యులందరూ కారణం కారా? దానిని కంట్రోలు చేయవలసిన బాధ్యత మీ మీద వుందని మాత్రమే తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ సబ్జెక్టు కాదు. ఏ సబ్జెక్టు అయినా, ఏదయినా మీరు సెపరేట్‌గా చర్చ తీసుకోండి. మాకు అభ్యంతరం లేదు. కానీ ఏదయితే చర్చ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నామో, అది ఇక్కడ నిర్ణయం తీసుకుని క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తున్నాము. ఆ పోస్ట్‌పోన్ చేసిన క్వశ్చన్ మళ్లీ యిక్కడ రావడం లేదు.

దాని కొరకు నిర్ణయం చేసినా, సభలో సబ్జెక్ట్ చర్చకు రావడం ముఖ్యం. ఇప్పుడు ఈ విషయం చాలా ముఖ్యమైనది ఇంపార్టెంట్ ఇష్యూ. ముఖ్య మైన పెండింగ్ ప్రాజెక్ట్స్ విషయాలు డిస్కషను చేయడానికి ఆ రోజు మనం బిఏసిలో చెప్పాము. ఎజండాలో వచ్చింది కాబట్టి యిక్కడ వస్తుంది అనుకున్నాము. ఎలాగూ డిస్కషనుకు వస్తుంది అన్న అభిప్రాయంతో వున్నాము . మేము డిస్కస్ చేస్తాము. ప్రశ్నలు కానీ, 304 లు కానీ వేయవచ్చు అనుకున్నాము. ఈ రోజే మేము వచ్చి మేము మాట్లాడాలి అంటే, దానికి మేము వ్యతిరేకమని అర్థం కాదు. ఎజండా ప్రకారం ముందుకు వెళ్లండి. అలాగే సమయాన్ని ఫిక్స్ చేయండి. దాని ప్రకారం మిగతా సబ్జెక్ట్స్ అన్నీ చర్చించే సమయం ఫిక్స్ చేయాలి. ఆ బాధ్యత మీ మీద వుంది . మా హక్కులను కాపాడవలసిందిగా మిమ్ములను రిక్వెస్ట్ చేస్తూ, ఎవరయితే సహకరించరో వాళ్లపై తప్పకుండా చర్య తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా మా తరపున రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః- అధ్యక్షా, ఇంద్ర సేనా రెడ్డిగారు మాట్లాడినప్పుడు వారి ఆవేదనగానీ, వారి హక్కులు పరిరక్షించమని కోరినపుడు గాని, నేను మిగిలిన సభ్యులను చూశాను. వారు మాట్లాడుతున్నప్పుడు కొన్ని వర్డ్స్ వారు ఉపయోగించారు. వారికీ బాధ్యత ఉంది అనగానే ఇమీడియట్‌గా ఒవైసీ గారు ఆ పదాలను ఎక్స్‌పంజ్ చేయాలని కూడా అరిచారు. అదే విధంగా నోముల నర్సింహయ్య గారు ఎంతో ఆనంద పడ్డారు. ఇంద్రసేనా రెడ్డి గారు దొరికారు, ఎట్టిపరిస్థితులలోనూ ఆ పదాలను ఎక్స్‌పంజ్ చేయాలని ఆయన చెపుతున్నారు. కాంగ్రెసు సభ్యులు చప్పట్లు కొట్టి, మీకెంత బాగా సహకరించారంటే చాలా బాగా సహకరించారు. వారు చాలా సంతోషించి, చంద్రశేఖరరావు గారు కూడా వెంటనే ఎక్స్‌పంజ్ చేయాలని చెప్పారు. ఇవన్నీ బాగున్నాయి. అయితే మీరు చెప్పంది అంతా ఇంద్రసేనారెడ్డి గారికి మాత్రమే చెప్పలేదు. సభలో వుండే అందరికీ చెప్పారు. కాబట్టి, దానికి అందరూ గట్టిగా చప్పట్లు కొట్టేరు. అందరూ సహకరిస్తే చాలా సంతోషంగా వుంటుంది. ఈరోజు వారి ఆవేదన ఒక ఇంద్రసేనారెడ్డిగారికే కాదు, సభ్యులందరికీ చెప్పారు, సభకంతకూ చెప్పారు. సభా సమయాన్ని ముఖ్యంగా ఎవరైతే వేస్టు చేస్తున్నారో, వారందరికీ చెప్పారు. ఈ సభా సంప్రదాయాలు హుందాగా ఉండాలని, ఎవరైతే సభలో హుందాగా ఉండలేకపోతున్నారో వారందరికీ చెప్పారు. ఇప్పటికైనా వారి ఆవేదన అర్థం చేసుకుని, మనం వారికి సహకరించి, సభ హుందాతనాన్ని, అలాగే ఎజెండాలో ఏదైతే ఉందో అది జరగడానికి సహకరిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

ఉ. 10.40

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పెండింగ్ ప్రాజెక్టులపైన సాయంత్రం గం. 4లకు డిస్‌కషన్‌కు కూర్చుంటాము అన్నాము. దానికి ప్రభుత్వ స్పందన చెప్పలేదు.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారికి ఒక ఎక్స్‌పరమెంటు పెట్టాలి. ఒక వారం రోజులు ఎక్స్‌పరమెంటు మనం పెడదాము. వారం రోజులు ప్రతి రోజు పోస్టు చేసినటువంటి ఎజండా ఆయన టైము ప్రకారం గా పూర్తి చేయగల్గితే మిగతా వారం రోజుల తరువాత ఎట్లా హౌస్ నడపాలో ఆలోచన చేద్దాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గౌరవ లెజిస్లేటివ్ మంత్రిగారికి కొంత ఏదో దృష్టిలోపం వచ్చింది. ఆయనగారు నన్ను స్పీకర్‌గారో, లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారో అనుకుంటున్నారో నాకు అయితే తెలియదు. ఇవ్వాళ వచ్చినటువంటి సమస్యను బట్టి పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఇవాళ సాయంత్రం చర్చకు మేము సిద్ధమే, వారు సిద్ధం అవునో కాదో అంటే, ఇంతకుముందు వారం రోజులో లేకపోతే వచ్చే వారం రోజులో సరిగ్గా ఎజండా ప్రకారం బిజినెస్ జరిపే బాధ్యత నాది వారు అంటున్నారు. నాకు అయితే అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఏదన్నా సబ్జక్టు చర్చకు అనుకుంటే దానికి సబ్జెక్టు కూడా కావాలి. మేము కూడా ప్రిపేర్ కావాలి. ప్రిపేర్ కాకుండా ఈ సాయంత్రం పెట్టండి, ఇప్పుడే పెట్టండి అంటే ఈ అలవాటు మంచిది కాదు. రెగ్యులర్‌గా పోస్టు చేయండి చర్చించడానికి మేము సిద్దంగా ఉన్నాము.

మేడమ్ స్పీకర్: ఎజండా ఆల్‌రెడీ ఫిక్సు చేశాము.

## జీరో అవర్

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి) : అధ్యక్షా, మన రాష్ట్రంలో అక్రమ వ్యవసాయ విద్యుత్ కనక్షన్సు ఉన్న రైతుల సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేయించుకోడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. చాలా స ంతోషం . మన రాష్ట్రంలో మొత్తం 19 లక్షలు ఆథరైజ్డు విద్యుత్ కనక్షన్సు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని గత సంవత్సరం జూన్ 19వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు జరిగిన గ్రామసభల్లో మొదలు పెట్టి ఇప్పటివరకు దాదాపు రెండున్నర లక్షల మంది 25 రూపాయలు కట్టి ధరఖాస్తు చేసుకున్నారు. ఆ తరువాత జరిగిన జన్మభూమిలో దొంగ కనక్షన్సు ఉన్నవారు అందరూ నమోదు చేసుకోమని చెప్పడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా కనక్షన్సు జన్మభూమిలో రిజిష్టరు చేసుకున్న వారికి ఇవ్వండని చెప్పడం దానికి ముందుగా రిజిష్టరు చేసుకున్న రైతులకు నిరాశ కల్గించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇది గగ్గోలు పెట్టే సమస్య. ఈ పొరపాటును వెంటనే సవరించి నమోదు చేసుకున్న అందరికి కూడా కనక్షన్సు ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్సు కోసం ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు చాలా భయంకరంగా ఉన్నాయి. అసలు ఈ ప్రభుత్వం ప్రతి సంవత్సరం లక్ష, 50 వేలు విద్యుత్ కనక్షన్సు ఇచ్చివుంటే ఈ దొంగ కనక్షన్సు ఈ విధంగా జరిగేది కాదు కదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పంపు సెట్టుకు ట్రాన్సుకోకు చెల్లించాలి . ఇదే కాకుండా కండక్టరు, పోలు,రైతే తెచ్చుకోవాలి, ఇవి తెచ్చుకొనేందుకు కనీసం 15 వేల రూపాయలు మినిమమ్ ఖర్చు అవుతుంది. ట్రాన్సుకో భరించవలసిన ఈ ఖర్చు సామాన్య బీద రైతును భరించమని చెబుతున్నారు. ఇది అక్రమం కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఈ కార్యక్రమం రైతు శ్రేయస్సు కోసమేనా ఇది ఆచరణ యోగ్యం కాదు కదా? దీని ద్వారా 500 కోట్ల రూపాయలు రైతుల భారం మోపి ట్రాన్సుకోకు ఆదాయం చేకూర్చడమే కదా ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం అని అందరికి అర్థం అవుతోంది. ఈ ప్రభుత్వం అలసత్వంవల్ల దివాళ తీసిన ఈ ట్రాన్సుకోకు రైతును బలిచేయడం న్యాయమా అని ప్రశ్నిస్తున్నాను. ఇది బలహీనవర్గాలు

అయినటువంటి ఎస్.సి., ఎస్.టి., బిసిలకు ఈ భారాన్ని భరించగలరా? ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి రైతును ఆదుకోడానికి ట్రాన్సుకోకు సబ్సిడీ ఇచ్చి ఈ భారాన్ని తగ్గించడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం .ధర్మారావు (హన్మకొండ) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాకు ఫిబ్రవరి 11వ తేదీ, 1998లో పర్యటనకు రావడం జరిగింది. వరంగల్ జిల్లాలో అజంజాహీ మిల్లు మూతపడి పోయింది, జిల్లాలో ఏరకమైన ఉపాధి అవకాశాలు లేవు, చదువుకున్న వేలాదిమంది నిరుద్యోగులుగా వుండి ఏరకమైనటువంటి ఉపాధి లేకుండా అక్రమ మార్గాలకు, మిగతా కార్యక్రమాలకు పోతున్నారు. ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాయొక్క ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వరంగల్ నుంచి హైద్రాబాదు వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పి బహిరంగ సభలో ప్రకటించి 4 సంవత్సరాలు అయిపోయినది. ముఖ్యమంత్రిగారే స్వయంగా ఇచ్చిన ప్రకటనకు ప్రభుత్వం ఏమైనా పని ప్రారంభించిందా? అని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. దీనిపైన ప్రాపర్ ఫారమ్‌లో వస్తే I will answer to that question and also inform him the action taken in this regard.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, in the last session, which was held in September 2001, the then Minister for School Education had given an assurance to this august House that 39 Urdu Medium Schols situated in Hyderabad city, would be upgraded to High Schools.

Madam, even though more than three months have passed, not a single school was upgraded to the level of High School. In addition to the above assurance, the then Minister had also given assurance stating that the roster system would be taken off and the results of DSC would also be announced. But none of these assurances were so far materialised. I want to know whether the Government would fulfil its commitment, which it had made to this august House.

Madam Speaker, in the Budget Rs.1.5 crore is allotted for the development of Hyderabad city, but so far not even a single paise was spent from the allocation during this financial year. I would also request the Hon'ble Minister to give a categorical assurance to this House with regard to Jhansala Project.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నల్గొండ జిల్లాలో సుమారుగా 14 వేల ట్రాన్సుఫారాలు వుంటే 4వేల ట్రాన్సుఫారాలు ఓవర్‌లోడు అయినాయి ప్రత్యేకించి నా నియోజకవర్గంలో వారం రోజుల్లో 4 సార్లు కాలిపోయినటువంటి ట్రాన్సుఫారాలు వుంటే మంత్రిగారికి చెప్పాను, అందరికి చెప్పాను ఇప్పటి దాకా వాటి జోలి పట్టించుకోలేదు. 100 కె.వి. , 180 కెవి అవసరం అయిన దగ్గర 200 కెవి కెపాసిటీకి సంబంధించిన మోటార్లు ఉన్నాయి రైతులు ఆందోళన చెందుతున్నారు. వాళ్లు పోసిన నార్లు ఎండిపోయాయి ఇబ్బంది పడుతున్నారు. రాతపూర్వంకా పేర్లతోసహా వాళ్ల దృష్టికి తీసుకొని పోయాము, ఇప్పటి దాకా ప్రభుత్వం పట్టించుకోలేదు. నేను రాత్రి పది గంటలప్పుడు వెళ్లాను ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు.

ఉ.10.50

100 కె.వి.ఎ. ట్రాన్స్‌ఫార్మర్ మీద 180 మీటర్స్ ఉన్నాయి. రైతులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ''ఇల్లు కాలుతుంటే పేలాలు ఏరుకుంటుంది''. రైతును ఆదుకోవటానికి సిద్ధంగా లేదు. వల్లాల గ్రామానికి రాత్రి నేను వెళ్లి చూశాను. ఎస్.ఎస్.11 అనే ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్‌లోడ్ అయినది. ప్రభుత్వం పట్టించుకోవటానికి సిద్ధంగా లేదు. రైతులు పెద్దయెత్తున ఆందోళనకు దిగుతున్నారు. బలహీన వర్గాల వారి కొరకే జన్మభూమి చేస్తున్నామని బాకా ఊదుకుంటున్నారు. ''కూడులో రాయి తీయకుండా ఏట్లో రాయి తీయటానికి'' ఈ ప్రభుత్వం నడుం కట్టింది. బలహీన, బడుగు వర్గాలవారు, దళితులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయం చేసుకునే పరిస్థితులు కన్పించటంలేదు. ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా మొత్తం రికవరీలు చేయటం జరుగుతోంది. దయచేసి విద్యుత్‌శాఖా మంత్రిగారు రియాక్ట్ కావాలి. రైతులను ఆదుకోవటానికి ముందుకు రావాలని విద్యుత్‌శాఖా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. నాగేందర్: మంత్రిగారు ఇప్పుడే బయటనుండి వచ్చారు. సబ్జక్ట్ వినలేదు. వారెట్లా సమాధానం చెబుతారు? This is very unfair.

మేడమ్ స్పీకర్: విజయ రామారావుగారు నోట్ చేసుకున్నారు, వారు చెబుతారు, మీరు కూర్చోండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఇది హైదరాబాదు విమానాశ్రయ విస్తరణకు సంబంధించిన విషయం. గవర్నమెంట్ అంతర్జాతీయ విమానాశ్రయం వస్తుందని చెబుతోంది. కాని హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న విమానాశ్రయంలో బోయింగ్‌లు దిగటానికి వీలుగా ఈస్ట్‌సైడ్, వెస్ట్‌సైడ్ రన్‌వే ఎక్స్‌పాండ్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా కొంతమందికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ బిల్డింగ్స్ డిమాలిష్ చేయమని నోటీసులు ఇవ్వటం జరిగింది. సికిందరాబాద్, హైదరాబాదులలో కిలోమీటర్ల పొడవునా బస్తీలకు బస్తీలు పోతున్నాయి. ప్రజలంతా ఆందోళనతో ఉన్నారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీవారు ప్రజలకు నోటీసులు ఇచ్చేముందు కోర్టులో కౌంటర్ నోటీసులు కూడా దాఖలు చేశారు. ఎన్విరాన్‌మెంటలిస్ట్స్ కోర్టులో కేసులు పెట్టారు. ఇప్పటికే హైదరాబాదులో శబ్ద కాలుష్యం, వాతావరణ కాలుష్యం పెరిగిపోయింది. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఊరికి దూరంగా చేపట్టారు. ఎయిర్‌పోర్ట్‌లో బోయింగ్‌లు దింపితే ఎన్ని డెసిబుల్స్ శబ్ద కాలుష్యం వస్తుంది? ఏ మేరకు వాతావరణం కలుషితమౌతుంది? దీనిని ఎందుకోసం విస్తరిస్తున్నారు? దీనిని చేపట్టేముందు చట్టపరంగా ప్రజలతో ఒక హియరింగ్ పెట్టాలి. ఆ హియరింగ్ పెట్టలేదు. కాంట్రాక్టర్‌ను పిలిచి పనులు అప్పగిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఆందోళనకు దిగుతున్న ప్రజలను ఆందోళననుండి దూరంచేయాలి. వాస్తవాలు ప్రభుత్వం ప్రకటించాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: దీనిపైన ఒక క్వశ్చన్ ఉన్నది. డీటెయిల్డ్‌గా చర్చించి చర్యలు తీసుకుంటాము.

డా. ఎన్. సుధాకరరావు: తెలంగాణా జిల్లాలో ఆర్య క్షత్రియ కులంవారు ఉన్నారు. వారు బి.సి. సర్టిఫికెట్స్‌లేక ఉపాథి కోల్పోవటం జరుగుతోంది. వారికి ప్రత్యేకంగా ఇవ్వాల్సిన బి.సి. కేస్ట్ సర్టిఫికెట్స్ విషయంలో క్లారిటీ లేదనే నెపంతో కమిషన్‌వారు ఆపటం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకురావటం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయంలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. దీనిని తొందరగా డిసైడ్ చేసినట్లయితే ఆర్య క్షత్రియ కులంవారికి సహాయం చేసినట్లవుతుందని మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. రిట్టిగాండ్ల అనే మరొక

కులం వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఉన్నది. వారిని కూడా బి.సి.లలో చేర్చటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: గౌరవసభ్యులు చేసిన సూచనను నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి పరిశీలనార్థం పంపుతాను.

శ్రీమతి ఎ. శారదాంబ (కళ్యాణదుర్గం) : అధ్యక్షా, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన ఒక విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించదలచుకున్నాను. విజన్ 2020 డాక్యుమెంట్ పూర్తయ్యే నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే మన ముఖ్యమంత్రిగారి ఆశయానికి అనుగుణంగా మేము మొన్నటిరోజున ఒక బాలికల బ్రిడ్జ్ స్కూల్‌ను కూడా ఏర్పాటుచేసుకున్నాము. మా ప్రాంతంలో ఎక్కువగా ఛౌడు జొన్నజాల ఉన్నాయి. నేను ఈమధ్యన ఒక బి.సి. హాస్టల్ విజిట్‌కు వెళ్లాను. ఆ హాస్పటల్‌లో చాలా చక్కగా వసతులు ఉన్నాయి. ప్రతి రూమ్‌కు ఫ్యాన్ ఉన్నది. స్నానాలు, వసతి కొరకు ప్రత్యేకంగా మరొక బిల్డింగ్ ఉన్నది. టి.వి. కూడా ఉన్నది. చదువులో కూడా చాలా ముందంజలో ఉన్నారు. అయితే అక్కడ ఒక చిన్న లోపం ఉన్నది. ప్రభుత్వం ఇచ్చేటువంటి బెడ్‌షీట్స్‌లో 30% కోత విధించారు. ఈ కారణాన కొంతమంది పిల్లలకు బెడ్‌షీట్స్ అందక వారు అసంతృప్తితో ఉన్నారు. 30% ఎందుకు కోత విధించారో నాకు అర్థంకావటంలేదు. ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమశాఖా మంత్రిగారు చెప్పాలి. మరొక విషయం ఏమంటే కొన్ని హాస్టల్స్ ప్రైవేట్ బిల్డింగ్స్‌లో నడుస్తున్నాయి. ఆవిధమైన హాస్టల్ ఒకదాంట్లో పశువులను హాస్టల్‌లో కట్టేశారు. హాస్టల్ లోపలికి వెళ్లి చూశాను. పిల్లలు కూర్చుని ఉన్నారు. వారి ప్రక్కనే కట్టెల డిపోలో ఉన్నట్లు కట్టెలు ఉన్నాయి. పిల్లలు ఎక్కడ ఉంటారో పశువులు కూడా అక్కడే ఉంటున్నాయి. పిల్లలు ఉన్నచోట కట్టెలు తీయమంటే ఆ ఇంటివారు ఖాళీచేయమంటున్నారు. ఈవిధంగా అక్కడి పరిస్థితులు ఉన్నాయి. కనుక హాస్టళ్లకు పక్కా వసతి గృహాలు ఉంటేనే పిల్లలకు అనుకూలంగా ఉంటుంది. అద్దె ఇళ్లల్లో వారికి ఇబ్బందులు ఉంటాయి. ఇటువంటి ఇబ్బందులు పిల్లలు ఎదుర్కోలేరు కాబట్టి ప్రతి హాస్టల్‌కు ప్రభుత్వపరంగా ఒక పక్కా గృహం నిర్మించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: గౌరవసభ్యులు చేసిన సూచనను నోట్‌చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పరిశీలనార్థం పంపుతాను.

ఉ.11.00

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఇది విశాఖ జిల్లా సింహాచల దేవస్థాన భూములకు సంబంధించిన రైతులసమస్య. ఆ రైతులు ఇచ్చిన పిటిషన్‌ను తమరికి సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు).

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: మేడమ్ స్పీకర్, ఇది స్పూరియస్ కాటన్ సీడ్స్‌కు సంబంధించిన పిటిషన్.....

(వివిధ అంశాలపై మొత్తం 5 పిటీషన్లను మేడమ్ స్పీకర్‌కు సమర్పించారు).

శ్రీ ఎమ్.మారెప్ప (ఆలూరు) ః మేడమ్ స్పీకర్, కర్నూలు జిల్లాలో చిన్న, సన్నకారు రైతులకు చెల్లించవలసిన విత్తనాల సబ్సిడీ డబ్బును చెల్లించకుండా బోగస్ బెనిఫిషరీస్ పేర్లను సృష్టించి దాదాపు రు.50 లక్షలు దగా చేశారు. దానికి సంబంధించిన పిటిషన్‌ను తమకు సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు).

MADAM SPEAKER:The House is adjourned for ten minutes for tea break.

(Then the House adjourned for tea break at 11.01 A.M.)

**(The House re-assembled at 11.16 AM)**
**(Sri M.V.Krishna Rao in the Chair)**

CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy in each of the Reports of Andhra Pradesh Public Service Commissioner for the years 1992-93; 1993-94 and 1994-95, as required under Clause (2) of Article 323 of the Constitution of India.

## ప్రభుత్వ బిల్లు

## 2001 సాధారణ అమ్మకపు పన్ను (రెండవ సవరణ) బిల్లు

SRI K. VIJAYARAMA RAO : Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 2001."

CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు

## 1.రాష్ట్రంలోని ఎయిడెడ్ అధ్యాపకుల సమస్యలను గురించి

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలల్లో పని చేస్తున్న లెక్చరర్లకు కొన్ని సమస్యలున్నాయి . సంవత్సరం చివరి భాగంలో వారి జీతాలను చెల్లించడంలో జాప్యం ఒక సమస్య. వారి కోసం అవసరమయ్యే మొత్తాలు సహాయక గ్రాంటు నిమిత్తం బడ్జెటు కేటాయింపుల మధ్య వ్యత్యాసం మూలంగానూ, బడ్జెటు నియంత్రణ, అంతేగాకుండా త్రైమాసిక క్రమబద్ధీకరణలకు లోబడి, వారి జీతాల కోసం సహాయక గ్రాంటును సమకూర్చడమైనందున ఈవిధంగా జరుగుతున్నది . ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

2. ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలల్లో పని చేస్తున్న లెక్చరర్ల ఈ క్రింది డిమాండ్లు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి:-

i) 1996 యుజీసి వేతన స్కేళ్లను అనుమతించే కార్యం నిమిత్తం 1.4.1986 తేదీకి ముందు నియమించడినట్టి సర్వీసులో వున్న లెక్చరర్ల విషయంలో ఎన్.ఇ.టి/ఎస్.ఎల్.ఇ.టి. షరతును రద్దు చేయడం .

ii) కెరీర్ అడ్వాన్స్‌మెంటు స్కీము/ ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు స్కీము/పెన్షను/ఇంక్రిమెంట్ల కోసం అన్‌ఎయిడెడ్ సర్వీసును లెక్కించడం

iii) నియతకాలికంగా నియమించిన అన్‌ఎయిడెడ్ లెక్చరర్లను ఖాళీ ఎయిడెడ్ పోస్టులలో చేర్చుకునే విషయం

iv) పదవీ విరమణ సమయంలో ఆర్జిత సెలవును నగదుగా చేసుకోవడం

v) ప్రభుత్వ లెక్చరర్లతో సమానంగా మెడికల్ రీయాంబర్స్‌మెంటు సదుపాయాలను వర్తింపజేయడం

3. లెక్చరర్ల ఈ క్రింది డిమాండ్లను ప్రభుత్వం ఇది వరకే పరిశీలించి, తిరస్కరించింది.

i) 31.12.1990 తేదీకి ముందు ప్రారంభించిన అన్‌ఎయిడెడ్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలలోని అన్‌ఎయిడెడ్ సెక్షన్ల అడ్మిషన్లు

ii) 31.3.1998 నాటికి అయిదు సంవత్సరాల అకాడమిక్ సర్వీసును పూర్తి చేసినట్టి పిఎల్‌టీ లను క్రమబద్ధం చేయడం

iii) సహాయక గ్రాంటు జీతం అంశంపై బడ్జెటు నియంత్రణను రద్దు చేయడం

iv) అధ్యాపకుల భవిష్య నిధిని సాధారణ భవిష్య నిధిగా మార్పు చేయడం

4. 1996 యుజీసీ వేతన స్కేళ్ల బకాయిలను చెల్లించేందు కోసం, 2001 నవంబరు వరకు జీతాలను చెల్లించేందు కోసం ఈ లెక్చరర్ల పేరిట ప్రభుత్వం ఇది వరకే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 1.7.2001 తేదీ నుండి చెల్లించదగు పెంచిన కరువు భత్యం రేట్లను వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ఉ. 11.20

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న సిబ్బంది అన్ ఎయిడెడ్ సర్వీసును ఆటోమోటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీములో కాని పెన్షన్‌లో కాని ఇంతవరకు పరిగణనలోనికి తీసుకోని మాట వాస్తవమేనా? దానిలో తే.17.8.2001 సంవత్సరంలో యాక్ట్ 9/2000 మీద ఒక తీర్పు ఇచ్చారు. తే.25.4.2000 నుంచి అన్ ఎయిడెడ్ సర్వీసును పరిగణనలోకిని తీసుకోమని తీర్పు ఇచ్చారు. దాని మీద ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌వారు యాక్ట్ 9/2000 మీద అనుకూలంగా చర్య తీసుకున్నా, మీరు చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? ఎయిడెడ్ కళాశాలలో పని చేసే సిబ్బందికి ప్రతి నెల జీతాలు సక్రమంగా అందని మాట వాస్తవమేనా? ఈ సంవత్సరం జీతాలకు గాను ఫోర్త్ క్వార్టర్ నుంచి థర్డ్ క్వార్టర్‌లోకి అనుమతి ఇవ్వని మాట వాస్తవమా? ఈ జీతాలు సక్రమంగా పంపిణీ చేసేందుకు బడ్జెట్ కంట్రోల్ ఎత్తి వేసే ఆలోచన ఉందా? లేదా సంవత్సరానికి అయ్యే మొత్తం శాలరీ గ్రాంటును కమీషనర్ కంట్రోల్‌లో ఉంచే అవకాశం ఉందా? రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో ఏరియర్స్ ఇంక్రిమెంట్సు బకాయిలు ఉన్న మాట వాస్తవమేనా? వీటిని ఎప్పటిలోగా చెల్లిస్తారు? టీచర్స్ ప్రావిడెంట్ ఫండ్‌ను జిపిఎఫ్‌కి మార్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఎందుకంటే జిపిఎఫ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు అదనంగా డబ్బు వచ్చే అవకాశం ఉంది. దీనిని ప్రభుత్వం ఆలోచన చేసే అవకాశం ఉందా? ప్రభుత్వ కళాశాలలో అట్ ది టైమ్ ఆఫ్ రిటైర్‌మెంట్ ఇ.ఎల్.ను ఎన్‌క్యాష్ చేసుకునే వీలుందా? ఇది ఎయిడెడ్ కళాశాల సిబ్బందికి అన్వయించే అవకాశం ఉందా? ఎయిడెడ్ కళాశాలలో చాలా పోస్టులు వేకెంట్‌గా ఉన్న మాట వాస్తవమేనా? దీని వల్ల సరైన విద్యా బోధన లేక విద్యార్థులు అవస్థలు పడుతున్న మాట వాస్తవమేనా? ఆ పోస్టులను ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? ఎస్‌సి, ఎస్‌టి పోస్టులు ఎన్ని భర్తీ చేశారు? మిగిలిన జనరల్ పోస్టులు భర్తీ చేయడానికి అవకాశం ఉందా? పదిహేను సంవత్సరాలు పని చేసిన పార్ట్ టైమ్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసే అవకాశం ఉందా? గవర్నమెంట్ కళాశాలల్లో

వచ్చిన జి.ఒ.లను ఎయిడెడ్ కళాశాలలకు వర్తించే అవకాశం ఉందా? వీటికి సమాధానం చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, ప్రతి నెలా జీతాలు చెల్లించే విషయంలో బడ్జెట్ ప్రొవిజన్‌లో ఒక క్వార్టర్ డబ్బు తక్కువగా ఉండడం వల్ల ఇబ్బంది వచ్చిన మాట వాస్తవమే. అది ఈసారి బడ్జెట్‌లో సవరించి, మొత్తం జీతాలకు సంబంధించి కమీషనర్ ఆధీనంలో ఉంచి ప్రతి నెలా జీతాలు చెల్లించడానికి కావలసిన సదుపాయాలు ఈ సంవత్సరం నుంచి చేస్తున్నాము. జీతాల విషయంలో ఇబ్బంది రాబోదు . ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టుల విషయంలో ఇప్పటికే 200పోస్టులను నింపడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మిగతా జనరల్ పోస్టుల విషయంలో బ్యాన్ ఉంది. విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ బ్యాన్ రిలాక్జేషన్ విషయంలో ఆలోచన చేస్తాము. టీచర్సు పి.ఎఫ్.ను జిపిఎఫ్‌లోకి మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఆ డిమాండ్ విషయంలో లెక్చరర్స్‌తో యూనియన్స్‌తో చర్చించడం జరిగింది. మరల దాని గురించి చర్చించి ఏదో ఒక నిర్ణయం తీసుకుంటాము. వారి కెరీర్ అడ్వాన్స్‌మెంట్ విషయంలో పేమెంట్ విషయంలో ఇప్పటికే రు.70కోట్లు పేమెంట్ చేయడం జరిగింది. యుజిసి పే స్కేల్స్ విషయంలో ఇంకా రు.30కోట్లు అదనంగాచెల్లించవలసి ఉంది. అది కూడా త్వరలోనే చెల్లిస్తాము. బకాయిలు మొత్తం చెల్లిస్తాము.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, గవర్నమెంట్ ఇచ్చిన నోట్‌లో కన్‌వర్షన్ ఆఫ్ టీచర్స్ పి.ఎఫ్. అంటే జిపిఎఫ్‌లోకి మార్చడం అనేది ఎగ్జామిన్ చేసి రిజెక్ట్ చేశామన్నారు. వాళ్లకు జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌లో పెడితే మేలైన రిటర్న్స్ వస్తున్నప్పుడు, మీకొచ్చే నష్టమేమిటి? గవర్నమెంట్‌కు నష్టం లేని విషయం ఎందుకు ఒప్పుకోరు? ఎక్కడెక్కడైతే రిటైర్‌మెంట్ వేకెన్సీస్ ఉన్నాయో, జనరల్ క్యాటగిరీలో ఉన్న వాటికి ఖచ్చితంగా పర్మిషన్ ఇవ్వవలసిన అవసరమున్నది. బ్యాక్‌లాగ్ పోస్టులకు పర్మిషన్ ఇచ్చారు. లేకపోతే పూర్తిగా విద్యాప్రమాణాలు పడిపోతున్నాయి. ఆ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా కన్సిడర్ చేసి ఇస్తారా, లేదా? **We have no budgetary control on salary component in grant-in-aid.** రెగ్యులర్‌గా ఇస్తున్నప్పుడు ఏదైతే బడ్జెట్ ప్రొవిజన్ ఉందో అది బడ్జెట్‌లో పెట్టుకున్నప్పుడు వేవ్ చేస్తే మీకు వచ్చే నష్టం ఏమిటి? ఏ నెలకానెలకు వారికి ఇచ్చే అవకాశం ఎందుకు కల్పించరు? ఈ మూడింటిని స్పెసిఫిక్‌గా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ కరణం రామ చంద్రరావు: జీతాల విషయంలో లాస్ట్ ఇయర్ బడ్జెట్ మొత్తం పెట్టుకోవడం జరిగింది. ఈ సారి ఒక క్వార్టర్ డబ్బు తక్కువగా ఉన్నందువల్ల ఇబ్బంది వచ్చిన మాట వాస్తవమే. దానిని రిలీజ్ చేయిస్తాము. ఇకముందు ఈ విధంగా జరుగకుండా వారికి ప్రతి నెలా జీతాలు వచ్చే విధంగా చేస్తాము. టీచర్స్ పిఎఫ్. విషయంలో అసోసియేషన్ వారితో మాట్లాడడం జరిగింది. జిపిఎఫ్‌లో కన్‌వర్ట్ చేయడానికి అంతగా అవసరం లేదని భావించి రిజెక్ట్ చేయడం జరిగింది. మరల అసోసియేషన్ వారితో మాట్లాడి దానిని మరల పరిశీలిస్తాము. వారు అన్నట్లుగా వారికి లాభం వస్తుందే తప్ప నష్టం ఎవరికీ లేదు.

డా. జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రయివేటు ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తు న్న లెక్చరర్స్ యొక్క ఇబ్బందులను గురించి ఉన్నత విద్యాశాఖామాత్యుల అటెన్షన్ డ్రా చేయడానికి ఈ ప్రశ్న వేయడం జరిగింది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో లెక్చరర్స్‌కు కేవలం కొన్ని సమస్యలున్నాయనే మాట చెబుతూ, ఇందులో ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ఐదు సమస్యలు సూచించడం జరిగింది. అదేమాదిరిగా ఈ ఇచ్చిన డిమాండ్సును పరిశీలించి తిరస్కరించినవి నాలుగు ఇందులో చెప్పడం జరిగింది. వారు ఇచ్చిన డిమాండ్సులో ఎన్ని ఒప్పుకున్నారు? ఆ డిమాండ్సును ఒక సారి సభ దృష్టికి తేవలసిందిగా కోరుతున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులు కూడా అడిగారు. టీచర్సు పిఎఫ్.ను జిపిఎఫ్‌కు మార్చడానికి రిజెక్ట్ చేశారు. దానిని జిపిఎఫ్‌గా కన్‌వర్ట్ చేస్తే లాభం జరుగుతుందని రఘునాథ రెడ్డిగారు కూడా చెప్పారు. దానిని మరల పునఃపరిశీలన చేయమని కోరుతున్నాను. ఉన్నత విద్యలో ప్రమాణాలు పడిపోతున్నాయి. కాలేజీలలో లెక్చరర్స్ పోస్టులు చాలా వేకెంట్‌గా ఉన్నాయి. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి

పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగతా పోస్టులపై బ్యాన్ పెట్టారు. అందువల్ల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ బ్యాన్‌ను లిఫ్ట్ చేసి వీలైనంత త్వరగా వాటిని ఫిలప్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: టీచర్స్ పిఎఫ్ విషయంలో మరల పునః పరిశీలన చేయడం జరుగుతుంది. లెక్చరర్స్‌కు లాభం జరిగే అవకాశం ఉంది కాబట్టి దానిని గురించి పరిశీలన చేస్తాము. బ్యాక్‌లాగ్ పోస్టులు 200 నింపడానికి పర్మిషన్ ఇచ్చాము. మిగతా వాటి మీద బ్యాన్ రిలాక్స్ చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఉ.11.30

## 2. కృష్ణా జిల్లా పాల ఉత్పత్తి దార్ల సంఘం ఎన్‌డిడిబి లోగోను ఉపయోగించడం గురించి .

......

*శ్రీ ఎస్. క్రిష్టప్ప:– కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదార్ల పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ తాజా, శక్తి, గోల్డు మొదలైన పదాలను చేర్చుతూ, బ్రాండ్ విస్తరణలతోపాటు విజయ పేరును చేర్చి, దానిని ఎన్‌డిడిబికి చెంది మరియు ఎన్‌డిడిబిచే చేయబడిన లోగోతో కలిపి ముద్రించింది. 1558 ట్రేడ్, మర్కంటైజ్ మార్క్స్ చట్టం క్రింద ఎన్‌డిడిబి పేరు మీద రిజిష్టరు చేసింది . అంతేకాకుండా ఎపిడిడిసిఎఫ్ అనుమతి లేకుండా పాలు, పాల ఉత్పత్తులకు చెందిన విజయ ప్యాకెట్లన్నింటిపై ప్రముఖంగా ప్రదర్శించే విజయ లోగోను అంటె విజయ క్రౌన్, నవ్వుతూ, వుండే ఆవును తొలగించి ఉపయోగించడం జరిగింది . నవ్వుతూ వుండే ఆవు అదేవిధంగా, విజయ క్రౌన్‌తో వుండే లోగోతో పాటుగా విజయ బ్రాండు పేరు 1958, ట్రేడ్ మర్కంటైజ్ మార్క్స్ చట్టం క్రింద ఎపిడిడిసిఎఫ్ ఆస్తి క్రిందకు వస్తుంది . ఈ విషయం ఇలా వుండగా, కొత్త ప్యాక్ డిజైన్లను ఖరారు చేసే సమయంలో ఎపిడిడిసిఎఫ్ లిమిటెడ్ వారి అనుమతినివి ఎప్పుడూ పొందడం జరుగుతుంది . అయితే, కృష్ణా యూనియన్ వారు సమాఖ్య ఆమోదం లేకుండా అకస్మాత్తుగా ప్యాక్ డిజైన్లను మార్చివేశారు . ఇది విజయ బ్రాండు ప్రతిష్టకు ప్రతికూల ప్రభావాన్ని కలుగ చేసింది . ఎన్‌డిడిబి ప్రతిపాదించినట్లుగా, ప్యాక్ డిజైన్ మార్చడం వల్ల కొంత ప్రయాజనం ఉండవచ్చునని కృష్ణా యూనియన్ భావించి ఉండవచ్చును . ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది . కొత్త ప్యాక్ డిజైన్లను నిలిపివేసే పాత ప్యాక్ డిజైన్లనే వాడవలసిందిగా ప్రభుత్వం కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదార్ల సంఘాన్ని వెంటనే ఆదేశించింది . సర్క్యులేషనవ నుండి కొత్త ప్యాక్ మెటిరియల్‌ను ఉపసంహరించుకొని 1958, ట్రేడ్, మర్కండైజ్ మార్క్స్ చట్టం క్రింద ఎపిడిడిసిఎఫ్ ఆమోదించినట్లుగా పాత ప్యాకింగ్ మెటిరియల్‌ను 20 .10 .2001 తేదీ ఉదయం నుండి తిరిగి సర్క్యులేషనులో వుంచినట్లుగా తెలియచేస్తూ, కృష్ణా పాల ఉత్పత్తిదార్ల యూనియన్‌వారు ఒక కంప్లయన్స్ రిపోర్టును పంపారు .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మొత్తం ఎపిడిడిసిఎఫ్ రాష్ట్రానికి సంబంధిచింది . ఈ రాష్ట్రానికి సింబంధించిన దాంట్లో, డిస్ట్రిక్టులో వున్న పాల ఉత్పత్తిదారుల యొక్క సంఘాలన్ని కూడా ఈ ఫెడరేషన్‌లో మెంబర్సుగా వున్నారు . మధ్యలో ఫెడరేషన్ మెంబర్సు, అందరూ కలిసి, ఎపిడిడిసిఎఫ్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు . ఈ బ్రాండును వారికి ఇచ్చి వారి ద్వారా అన్ని పాలను కోఆర్డినేటు చేస్తూ, క్వాలిటి విషయాన్ని చూస్తూ , వృద్ధిలోకి తదాని మీద వుంది . అటువంటిది ఈ ఎపిడిడిసిఎఫ్‌కు సంబంధం లేదు – మేము వెళ్లిపోతాము – అని చెప్పి వారు దీంట్లో నుంచి డివైడ్ అయి వేరే వున్నారు . వెయ్యి కోట్ల రూపాయలు విలువైన ఆస్థులను తీసుకెళ్లి విశాఖపట్నం వారు కృష్ణా, గుంటూరు వేరు వేరుగా చేసుకున్నారు . అయిపోయింది . ఆరకంగా

* An Asterisc mark before the name indicates confirmation by Member

వేరు వున్న వారు ఈ ఎపిడిడిసిఎఫ్‌కు సంబంధించి డేరీ బొమ్మ వుందో దానిని – ఆవు దూడ బొమ్మ ను వాడుతున్నారు. ఈ బ్రాండు ప్రజలలో విజయ బ్రాండు అనే విశ్వాసం వుంది . ఇది కేవలం మన రాష్ట్రంలోనే కాకుండా మిగతా రాష్ట్రాలలో కుడా ఈ బ్రాండుకు పాప్యులారిటి వుంది . ఏ రాష్ట్రంలో కుడా వేరే డేరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఇంత పాప్యులారిటి తెచ్చుకోలేదు . ఎన్‌డిడిసికాని, ఆనంద్ ప్రొడక్ట్సు గాని, కాంపిటిషన్‌లో విజయ బ్రాండు నిలదొక్కుకుని, నిలబడింది కేవలం మన బ్రాండు మాత్రమే . ఇటువంటిది, సెపరేట్ కావాలి, ఆస్థులు సెపరేట్ చేసుకుని, ఇష్టం వచ్చినట్లు అమ్ముకోవచ్చు, ట్రాన్సుఫర్ చేసుకోవచ్చు, ఏదైనా చేసుకోవచ్చు, అదే సమయంలో మా యొక్క బ్రాండును మేము తీసుకుంటము, సెపరేట్‌గా పెంచుకుంటాము అనే దృక్పథంతో వారు వేరు అయ్యారు . ఎప్పుడు అయితే వారి బ్రాండుకు బజారులో విలువ రాలేదో, అప్పుడు మన బ్రాండును దొంగతనంగా వాడుకుంటున్నారు . దొంగతనగా వాడుకుంటున్నది గ్రహించాలి . ఈరోజు ఎపిపిడిసిఎఫ్ ఛైర్మన్‌గా వున్నారు – జానకి రామయ్య అనే వారు అక్కడ ఛైర్మన్‌గా వున్నారు . కొన్నికోట్ల ప్రాపర్టీ తీసుకుని, పెట్టుకున్నారు . ఆయన ఇక్కడ ఛైర్మన్‌గా వున్న విషయం తెలిసి కూడా ఎపిడిడిసిఎఫ్‌కు వ్యతిరేకంగా నష్టం వచ్చేటట్లుగా మన బ్రాండును వాడారు . వాడారు అనుకుందాము . ఆ పెద్ద మనిషి నేషనల్ డేరీ డెవలప్‌మెంటు బోర్డులో కూడా డైరెక్టరుగా వున్నారు . ప్రైవే టులో వున్న వారి పాల గుర్తుకు చుక్క వుంది . కాని, మన బొమ్మను వాడారు . ఆ రకంగా లబ్దిపొందుతున్నారు . ఏదోరకంగా ఈ ఆవుదూడ బొమ్మ – ఆ బ్రాండును వాడి బజారులో మార్కెట్‌లో పెట్టారు . దాని వల్ల క్వాలిటి విషయం అన్ని కూడా దెబ్బ తీసే పరిస్థితుల్లో వాడుతున్నారు . లెటర్ వ్రాసిన తరువాత – మేము ఈ క్వశ్చన్ వేసిన తరువాత స్టేటు గవర్నమెంటు వారు మేము ఏక్షన్ తీసుకున్నామని, చెప్పారు . ఇది వాస్తవం అని చెప్పాము . పాత ప్యాకేజెస్ అన్నిటిని తీసివేయాలని చెప్పాము . ఎవరు దీనిని వేరు చేశారు . అది ముందు ఆలోచన చేయండి? వేరు చేసినటువంటి వారు ఎవరు అయితే వున్నారో ఆయన అసలు చేర్మనే. ఈ ఛైర్మన్ ఆరకంగా చేయడానికి ఎవరు కారకులు? ఎందుకు ఆరకంగా చేశారు . ఆ సంస్థకు వ్యతిరేకంగా పని చేస్తూ, నష్టం వచ్చేటట్లుగా ఛైర్మన్ , బోర్డు ఆఫ్ డైరెక్టరు ప్రవర్తిస్తూ వున్నారో వారిని డిస్‌మిస్ చేయాల్సిన అవసరం వుంది . ఛెర్మన్‌గా వున్నవారు, ఆ బ్రాండును వాడిన వారి మీద క్రిమినల్ ఏక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది . ఆ రకంగా ఎందుకు చేయలేదు . ఎవరు అయినా వాడుకోవచ్చా? ప్రైవేటు వారు వాడుకోవచ్చా? చెప్పండి? ఎవరు అయితే సెపరేటు అయిన వారు వున్నారో, బ్రాండును వాడుతున్నారో వారితో మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగుకు వచ్చి, ఏ రకంగా వాడాలో, క్వాలిటి ఏ రకంగా మెయిన్‌టెయిన్ చేయాలో, ఎంప్లాయిమెంటు ఏ విధంగా వుండాలి, ఎట్లా వాడాలి, మెయిన్‌టెయిన్ చేయడానికి ఎపిడిడిసిఎఫ్ వారికి చెక్ చేసే పవర్స్ ఇవ్వాలి . అదేరకంగా బ్రాండును వాడుతున్నందుకు కొంత రాయల్టి ఇవ్వాల్సిన అవసరం ఒవుంది . కాబట్టి, వీరు చెక్ చేయవచ్చు . రాయల్టి ఇవ్వవచ్చు . బ్రాండు పేరు మీద అమ్ముకోవచ్చు . డబ్బు తీసుకోవచ్చు అనే దురుద్దేశ్యం సరైంది కాదు . ఇంతేకాకుండా వారు వెయ్యి కోట్ల రూపాయలు వున్న ఆస్థిని సెపరేట్ చేసుకున్నారు . దాని వల్ల నష్టపోతున్నది ఎవరు? ఈరోజు వెనుకబడిన తెలంగాణా, రాయలసీమలో వుండె పాల ఉత్పత్తిదారులు, రైతులు నష్టపోతున్నారు . కాబట్టి, ఆ పద్ధతి సరైంది కాదు . ఈరోజు ప్రజల్లో ఏమి వుందంటె, సెపరేట్‌గా ఇంకో ఫెడరేషన్ పెడతారు – ఇక్కడ వున్న ఫెడరేషన్ పెట్టి, ప్రైవేట్ లాగా యుటిలైజేషన్ చేసుకుంటారనే అభిప్రాయం వుంది . కాబట్టి, దీనివిషయంలో ప్రబత్వం స్పష్టమైన అభిప్రాయాన్ని – ప్రభుత్వం యొక్క విధానాన్ని చెప్పవలసిన అవసరం వుంది . అదే సమయంలో ఇమ్మిడియేట్‌గా ఆ జానకి రామయ్య ఎపిడిడిసిఎఫ్ ఛైర్మన్‌గా వుండి తప్పుడు మార్గాలకు కారకులు అయ్యారు కాబట్టి డిస్‌మిస్ చేయాలి, క్రిమినల్ కేసు పెట్టాలి . ఎందుకు పెట్టలేదు – పెట్టనందుకు ఆ ఆఫీసర్స్ మీద ఏమి చర్య తీకున్నారు? ఈ విషయాలు చెప్పాలని కోరుతున్నాను .

*శ్రీ ఎన్. క్రిష్టప్ప : అధ్యక్షా, ఎన్‌డిడిబిలో ఒక వంద కోట్ల ప్యాకేజీని ప్రకటిస్తూ, డేరీ సంస్థలను అన్నిటిని కూడా ఒకే గొడుకు కిందకు తీసుకురావాలని, ఆ విధంగా ఈ కోపరేటివ్ వ్యవస్థను నడపాలనే ఆలోచనవ చేసి, ప్యాకేజీని ప్రకటించారు . కొన్ని రాష్ట్రాలలో ఆ విధంగా ఎన్‌డిడిబిలో రిజిస్టరు చేసుకున్నారు . అదే లోగోను పెట్టుకోవడానికి కొన్ని రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి . కొన్ని రాష్ట్రాలు అంగీకారం తెలుపలేదు . అందులో మన రాష్ట్రంలో విజయ్ బ్రాండు వాడుతున్నారు . నవ్వుతున్న ఆవు గుర్తును

మనం కొనసాగించాలనే ఆలోచన వుంది . ఎన్‌డిడిబి . లోగోను ఉపయోగించలేమని స్పష్టంగా చెప్పాము . చెప్పిన సందర్భంలో గౌరవసభ్యుల దృష్టికి తేవడం ఏమిటంటె, కృష్ణా జిల్లా వారు ఎన్‌డిడిబి గుర్తు ఉపయోగించి, కొంత ఆర్థిక సహాయం పొందవచ్చునని, ఆ విధమైన ప్రయత్నం చేసి గత నెల 27వ తేదీన ఈ విధమైన కార్యక్రమాన్ని అమలు చేయానికి ప్రయత్నం చేశారు . తక్షణమే, ఇది మన దృష్టికి వచ్చిన వెంటనే ఇమ్మిడియేట్‌గా , ఎప్పటికప్పుడు, లేఖలు వ్రాస్తూ, ఈ విధమైన ప్రక్రియ చేయడం కరెక్టు కాదు, విరమించాలని చెప్పడం జరిగింది . ఆ విధంగా వారు 20వ తేదీ నుంచి పాత ప్యాకెట్లను, పాత సిస్టమ్‌ను కొనసాగిస్తామని తెలియచేస్తూ, ఎన్‌డిడిబి లోగో విరమించుకుంటామని ఈ నెల 20వ తేదీనుంచి ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని నేను గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.11.40

అదే విధంగా ఇప్పటికే మేము ఆ జిఎమ్‌కు ఎందుకు ఈ విధమైన కార్యక్రమం చేపట్టారు? ఎపిడిడిసి పర్మిషన్ లేకుండా ఈ విధంగా చేయడం కరక్టు కాదని ఛార్జెస్ ఫ్రేమ్ చేస్తూ అడగడం జరిగింది. సెక్రటరీ గారికి తెలియజేస్తూ ఆ రిపోర్టులు వచ్చిన వెంటనే తగు చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అదే విధంగా 1964 యాక్ట్ లో ఎవరైనా మాక్స్ యాక్ట్ లోకి పోవడానికి అంగీకారం తెలిపితే ఆ విధంగా అంగీకరిస్తూ దానికి అనుమతిస్తూ చట్టాన్ని తెచ్చుకొని ఆ విధంగా కొన్ని జిల్లా యూనియన్స్ మాక్స్ యాక్ట్‌లోకి పోవడానికి అంగీకరించే సందర్భంలో వైజాగ్, కృష్ణా, గుంటూరు జిల్లాలను ఆ యాక్ట్ లోకి అనుమతించాము తప్ప తెలంగాణాకు నష్టం వస్తుందనే ఉద్దేశ్యం కాదు. ఆ విధంగా మనం యాక్ట్‌లోకి అనుమతించిన విధంగా వారు సపరేట్ అయ్యారు. సపరేట్‌గా చేసుకున్నారు. ఏదైతే విజయ బ్రాండ్ పేరుతో సేల్స్ కొనసాగించాలి అంటే మనం ఎమ్ఓయులో అంగీకారం తెలిపితే ఆ విధంగా కొనసాగించడానికి అవకాశం ఉంది. ఆ విధమైన తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఎమ్ఓయులో అంగీకారం తెలిపితే ఆ బ్రాండ్ వారికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది అన్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నా ను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఇప్పుడు నేషనల్ యాక్ట్ ప్రకారం వారు విడిపోయారు అన్నారు. అసలు విడిపోయిన తరువాత ఈ బ్రాండ్ ఎందుకు వాడుతున్నారు? ఎమ్ఓయు ఇవ్వవచ్చని చెబుతున్నారు. ఎమ్ఓయు ఇవ్వవచ్చని నేను కూడా చెప్పాను. వారు ఎమ్ఓయు ఎందుకు రాలేదు? రాకుండానే వారు చేసిన తరువాత జిఎమ్ మీద యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు. జిఎమ్ మీద ఎందుకు? ఒక చైర్మన్ ఇక్కడ ఉన్నారు. ఆయనే దానికి కూడా చైర్మన్. దీనికి కారకుడైన చైర్మన్ గురించి ఎందుకు మాట్లాడరు? ఈ రోజు ఈ రాష్ట్రానికి సంబంధించి పాల ఉత్పత్తిదారులు వేలాది మంది, లక్షలాది మంది రైతులకు సంబంధించిన సమస్య. సంస్థకు నష్టం వచ్చే పని చైర్మన్ చేస్తున్నారు. వారిని వెంటనే తొలగించవలసిన బాధ్యత మీ మీద ఉన్నదా, లేదా ? ఆఫీసర్ మీద యాక్షన్ తీసుకుంటే ఏమి లాభం? బోర్డు డెసిషన్ తీసుకున్న తరువాత అతనేమి చేస్తాడు? దానికి అసలు కారకులను పక్కన పెడితే ఎట్లా? ఒకవేళ ప్రైవేటు వ్యక్తులు అదే బొమ్మ వేసుకుని పాలు అమ్ముతుంటే అతని మీద యాక్షన్ తీసుకుంటారా, లేదా? అతని మీద పోలీసు కేసు పెట్టరా? అరెస్టు చేయరా? అదే ఇస్యూ ఇక్కడ ఎందుకు వర్తించదు? కాబట్టి వెంటనే అదే రకంగా ఇక్కడ కూడా వారి మీద క్రిమినల్ కేసు పెట్టవలసిన అవసరం ఉంద. ఎపిడిడిసి చైర్మన్‌గా అతనిని తొలగించి అరెస్టు చేయవలసిన అవసరం ఉంది. ఎమ్ఓయు అన్నదానికి మీరు టైమ్ ఇచ్చారు. ఏ టైమ్ లోపల తీసుకోవాలని ఇచ్చారు? ఆ టైమ్ ఎప్పుడు అయిపోయింది. అదే రకంగా మీరు రిపోర్టు పంపించమని చెబుతున్నారు. రిపోర్టు ఎప్పుడు పంపిస్తున్నారు? ఎప్పటివరకు టైమ్ ఇచ్చారు? మీరు అసలు ఏమి ఛార్జెస్ ఫ్రేమ్ చేశారు? ఈ హౌస్‌కి చెప్పండి.

*శ్రీ ఎన్. క్రిష్టప్ప:- అధ్యక్షా, ఒకసారి 1964 యాక్ట్ నుంచి మాక్స్ యాక్ట్‌లోకి వెళ్లినప్పుడు ఈ బ్రాండ్ ఉపయోగించుకునే దానికి అనుమతించడం జరిగింది. అయితే ఈ ఎమ్ఓయు ఎంటర్ అయిన తరువాత ఆ బ్రాండ్ ఉపయోగించుకునే సదుపాయం ఇచ్చాము. దానికి మూడు సంవత్సరాల కాల పరిధిలో ఎప్పుడైనా సరే ఆ బ్రాండ్ ఉపయోగించుకునే దానికి

ఎమ్ఓయు అంగీకారం తెలుపవలసిన అవసరం ఉంటుంది. కృష్ణా యూనియన్ వారు ఈ మధ్యనే మాక్స్ యాక్ట్‌లోకి వెళ్లారు. ఈ రోజు ఆ బ్రాండ్‌ను ఎమ్ఓయు అంగీకరించేదానికి కావలసిన చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చలు సఫలీకృతం కాకపోతే ఈ బ్రాండ్ ఇవ్వడం జరగదు. సఫలీకృతం అయితే ఆ బ్రాండ్ ఇవ్వడం జరుగుతుంది అన్న విషయం తెలియజేస్తున్నాను. ఆ విధంగా ఈ నెల 12 న ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఎందుకు మీరు ఈ విధంగా విజయ లోగోను, ఎన్‌డిడిఎ లోగోను ఉపయోగిస్తున్నారు అని వ్రాశాము. జిఎమ్ ప్రభుత్వం లోని వారు. అందుకని వారికి లేఖ వ్రాయడం జరిగింది. ఆ రిపోర్టులు వచ్చిన వెంటనే ఎవరు బాధ్యులో వారి పైన యాక్షన్ తీసుకుంటామని తెలియజేసన్నాను.

శ్రీఎన్. ఇంద్రసేనా రెడ్డి:– ఇక్కడ ఎవరైతే అప్లికేషన్ పెట్టుకున్నారో దానిని గురించి చర్చిస్తున్నాము, చర్చలు జరుగుతున్నాయి , చర్చలు జరిగిన తరువాత ఇచ్చే దానిని ఆలోచన చేస్తున్నామని మంత్రి గారు చెప్పడం అంటే ఓపెన్‌గా ఈ రోజు ప్రైవేటు మనుషులకు సపోర్టు చేస్తున్నట్లు వస్తున్నది. ఎవరైతే తప్పు చేస్తున్నారో వారిని షీల్డ్ చేస్తున్నట్లుగా కనపడుతున్నది. ఎవరైతే ఇక్కడ ఛైర్మన్‌గా ఉన్నారో అదే ఛైర్మన్ అక్కడ చేస్తున్నారంటే ఆ ఛైర్మన్ గురించి మాట్లాడరే. ఒక సంస్థకు ఛైర్మన్‌గా ఉండి ఆ సంస్థకు వ్యతిరేకమైన పనులు చేస్తూంటే వారిని వదిలివేస్తే ఎట్లా? సింపుల్‌గా అతడిని రక్షిస్తూ ఆ రకంగా చేస్తున్నాము, ఈ రకంగా చేస్తున్నాము అంటే ఎట్లా? ప్రైవేటు ఫ్యాక్టరీస్ ఈ రోజు బజారులో చాలా ఉన్నాయి. వారు కూడా ఆ రకంగా బ్రాండ్ వాడుకున్నట్లయితే మీరు ఏమి చేస్తారు? చెప్పండి. అధ్యక్షా, మీరే చూడండి. ఏ రకంగా ఉన్నదో. పాల చుక్క ఉంది. ఆవు, దూడ రెండూ ఉన్నాయి. (అంటూ కొన్ని పేపర్లను సభకు ఎక్జిబిట్ చేశారు). దీని వల్ల మన బ్రాండ్‌కు ఉన్న వాల్యూ తగ్గించినట్లు కాదా? ప్రజలు దేనిని నమ్మాలి. స్పష్టంగా చెప్పండి. ఇప్పుడున్న ఛైర్మన్ ఎవరైతే ఉన్నారో వారి పైన యాక్షన్ తీసుకుంటామని చె ప్పండి. ఎపిడిడిసికి ఈయన ఛైర్మన్‌గా ఉండి నష్టం వచ్చే పనులు చేస్తుంటే యాక్షన్ తీసుకోమని పోలీసు కేసు పెట్టమని చెబుతుంటే ఎందుకు యాక్షన్ తీసుకుంటామని చెప్పడం లేదు.

*శ్రీ ఎన్.క్రిష్టప్ప:– పొరపాటున విజయ బ్రాండ్‌ను ఉపయోగించడం జరిగిందని 20 వ తేదీనుంచి దీనిని ఉపసంహరించుకుంటున్నామని తెలియజేశారు. చేసిన పొరపాటును సవరించుకున్నారు. ఆ సందర్భంలో చర్య ఇంకా ఏ విధంగా ఉండాలో గౌరవ సభ్యులను ఆలోచన చేయమని కోరుతున్నాను. అయినప్పటికీ ఇంకా సెక్రటరీ గారిని ఆదేశించాము. రిపోర్ట్ తెప్పించమని చెబుతున్నాము. రిపోర్టు వచ్చిన తరువాత ఇంకా ఏదైనా పొరపాటు ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– ఛైర్మన్ సంగతి చెప్పండి.

*శ్రీ ఎన్.క్రిష్టప్ప:– కృష్ణా జిల్లా యూనియన్ ఎపిడిడిసిఎఫ్ లో ఒక భాగంగా పని చేసింది. మూడు నెలల క్రితం మాక్స్ యాక్ట్‌లోకి వెళ్లడానికి అంగీకారం తెలిపింది. దానికి మూడు సంవత్సరాల వరకూ కాల పరిమితి ఉంటుంది. వారు ఎప్పుడైనా అగ్రిమెంట్‌లోకి రావచ్చు. అక్కడున్నది మన రైతులే. అక్కడున్నది మన కో ఆపరేటివ్ వ్యవస్థ రైతులు. కాబట్టి దయచేసి కొంత సమయం ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఒక్కసారిగా రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడం వారిని దెబ్బ తీసే పరిస్థితి ఉంటుంది కాబట్టి గౌరవ సభ్యులను ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– మంత్రి గారు మిస్‌లీడ్ చేస్తున్నారు. అక్కడున్న రైతులకు నేను వ్యతిరేకంగా మాట్లాడడం లేదు.

---

*

చైర్మన్:- ఇంద్ర సేనా రెడ్డి గారు ఇప్పుడు వారు చెప్పింది రిపోర్టు వచ్చాక whoever is responsible action will be taken.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- నేను అడిగిన ప్రశ్న రైతుల నష్టపోతున్నారు అని చెప్పాను. దానికి ఏమి ఆన్సర్ ఇస్తున్నారు? ఇక్కడ ఉన్న చైర్మన్ అక్కడా చైర్మన్‌గా ఉన్నారు. ఆ చైర్మన్ లెటర్ వ్రాశారు. నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. నేను ఇంతకు ముందు లెటర్స్ వ్రాశాను. కాబట్టి ఆ రకంగా నిర్ణయం తీసుకున్నామని చెప్పి బోర్డులో రిజల్యూషన్ పాస్ చేశారు. రిజల్యూషన్ పాస్ చేసిన తరువాత కూడా అమలు చేయడం లేదు. ఈ రోజు గవర్నమెంట్ 12.12.2000 న ఆదేశాలు ఇచ్చింది. అది కూడా పాటించడం లేదు. వారు తప్పు చేశాము అంటున్నారు కాబట్టి విత్‌డ్రా చేసుకున్నారు కాబట్టి వారిని వదిలేయవచ్చు అంటున్నారు. క్షమించాము అన్న పద్ధతిలో మాట్లాడుతున్నారు. మీరు క్షమించవచ్చు. ఈ బ్రాండ్ విలువ తగ్గిపోతే ప్రజలు క్షమించరు. ఒకవేళ ప్రైవేటు వారు ఇదే రకంగా వాడినట్లయితే మీరు అదే రకంగా క్షమిస్తారా? పొరపాటు జరిగింది మా క్రింద పని చేసే వర్కర్ తప్పు చేశాడు అంటే అతనిని మీరు వదిలిపెడతారా? ఏమి యాక్షన్ తీసుకుంటారు? అదే యాక్షన్ ఇక్కడ వీరి మీద కూడా ఎందుకు తీసుకోరు? ఈ ఎపిడిడిసి చైర్మన్ సంస్థకు వ్యతిరేకంగా ఆ సంస్థకు నష్టం వచ్చేట్లు పని చేస్తున్నాడు. అయినా అతనిని ఎందుకు వదిలి పెడుతున్నారు?

*శ్రీ ఎన్. క్రిష్టప్ప:- ఇక్కడ ఈ కృష్ణా జిల్లా యూనియన్ కూడా మనతోబాటు ఫడరేషన్‌లో ఒక భాగంగా పని చేస్తున్న విషయం గౌరవ సభ్యులు గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. 1984 లో రిజిస్టర్ అయ్యి అప్పటి నుంచి ఇప్పటి వరకు కృష్ణా జిల్లా యూనియన్ గానే విజయ బ్రాండ్‌తో బిజినెస్ కొనసాగిస్తూ వచ్చింది. మూడు నెలల క్రితమే మాక్స్ యాక్ట్ లోకి వెళ్లిందన్న విషయం గుర్తు చేసుకోవాలి. మూడు సంవత్సరాల కాల పరిధిలో మాక్స్ యాక్ట్‌లో ఉన్న వారు ఆ బ్రాండ్ ఉపయోగించుకునే అవకాశం కలుగజేశాము. ఆ సందర్భంలో ఏ విధమైన చర్య తీసుకోవాలో గౌరవ సభ్యులను ఆలోచన చేయమని కోరుతున్నాను. పొరపాటున ఉపయోగించామని లెటరు వ్రాశారు. అయినా మేము రిపోర్టు తెప్పించుకుని చూసిన తరువాత ఎవరు బాధ్యులో సంబంధిత వ్యక్తుల పైన చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- బజారులో ఉన్న ప్రైవేటు వ్యక్తులు అదే రకంగా తప్పు చేశామంటే, పొరపాటున ఆ బ్రాండ్ ఉపయోగించాము అంటే పోలీసు కేసు పెడతారా, లేదా?

*శ్రీ ఎన్. క్రిష్టప్ప:- ప్రైవేటు వ్యక్తులకు, కృష్ణా జిల్లా యూనియన్ వారికి తేడా ఉంది. ప్రైవేటు వ్యక్తులు ఆ బ్రాండ్ ఉపయోగించే అవకాశం లేదు. 1984 నుంచి కృష్ణా జిల్లా యూనియన్ ఇదే బ్రాండ్ తో బిజినెస్ కొనసాగిస్తున్నారు. ఇదే యాక్ట్‌లో పని చేస్తున్న దానిని గౌరవ సభ్యులు గుర్తు చేసుకోవాలని తెలియజేసన్నాను. అదే విధంగా 20 వ తేదీన మేము ఉపసంహరించుకుంటున్నాము కాబట్టి విజయ బ్రాండ్ నవ్వుతున్న ఆవు దూడ గుర్తును పొరపాటున ఉపయోగించాము అని లెటరు వ్రాశారు. అక్కడున్న జిఎమ్‌కు లేఖ రాసి తెలియజేశారు. ఆ రకంగా ఆ బ్రాండ్ ఉపయోగించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ప్రైవేటు వారు అదే గుర్తు వాడితే కామ్‌గా ఊరుకుంటారా? ఒకవేళ అక్కడున్న వారికి తెలియక ఏదో పొరపాటున చేశారు, చిన్న ఫార్మర్స్ చేశారు అంటే ఒప్పుకుంటాను కాని అక్కడున్నటువంటి చైర్మన్ పొరపాటు

---

*

చేశారు.  ఎవరైతే అమలు చేయాలో అతను చైర్మన్.  ఇక్కడ నుంచి బయటకు వెళ్లాడు.  అతనికి తెలుసు.   అధ్యక్షా, మీరైనా అడగండి.

చైర్మన్:– ఇంద్రసేనా రెడ్డి గారు అడిగేది చైర్మన్ పొరపాటు చేసినట్లు తెలిస్తే మీరు యాక్షన్ తీసుకుంటారా, లేదా అని.

*శ్రీ ఎన్. క్రిష్టప్ప:– తప్పకుండా తీసుకుంటాము.  జిఎమ్‌ను రిపోర్టు పంపించమని చెప్పాము.  సెక్రటరీ గారిని అడగడం జరిగింది.  రిపోర్టు అందిన వెంటనే సంబంధిత వ్యక్తుల పైన చర్య తీసుకుంటాము.

ఉ11.50

## ప్రకటన

## బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

CAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up for consideration on 27th December, 2001 and the amendments to the Bills will be received upto 5.00 pm today the 26th December, 2001.

1. The Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2001 (LA Bill No.44 of 2001)
2. The Indian Tolls (Andhra Pradesh Amendment) Bill, 2001 (LA Bill No.45 of 2001)
3. The Andhra Pradesh Official Language (Amendment) Bill, 2001 (LA Bill No.46 of 2001)
4. The Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Second Amendment) Bill, 2001 (LA Bill No.47 of 2001)
5. The Andhra Pradesh Private Aided Educational Staff (LRegulation of Pay) (Amendment) Bill, 2001 (LA Bill No.48 of 2001)
6. The Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill,2001 (LA Bill No.49 of 2001)

## 304 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము.

## రాష్ట్రంలో హెచ్‌ఐవి (ఎయిడ్స్) నివారణకు తీసుకున్న చర్యల గురించి.

-----

డా. గోగినేని ఉమ (తెనాలి) :– అధ్యక్షా, ముఖ్యంగా ఈ దేశానికి కాని, రాష్ట్రానికి కాని ప్రధాన శత్రువు పొంచి ఉన్న యుద్ధం కాని, న్యూక్లియర్ వెపన్స్ కాని కాదు.  ఈ నాడు ఉన్న ప్రధాన శత్రువు ఎయిడ్స్ వ్యాధి.  దీని మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.  ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. దేశాభివృద్ధి సాధనకు ఉన్న జీవన ప్రమాణాలలో ఈనాడు ప్రజలు ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరం. ప్రజల శక్తి సామర్థ్యాలను అలాగే తెలివి తేటలను ఉపయోగించుకోవాలంటే మెరుగైన ఆరోగ్యం ఎంతో అవసరం.  రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంపద పెంచే దిశలో ఈ ప్రభుత్వం చేస్తున్న కృషి ని నేను ఎంతో అభినందిస్తున్నా ను.  ఈ రోజు చూస్తే ఎలాంటి చికిత్సా లేని ప్రాణాంతకమైన వ్యాధి ఈ ఎయిడ్స్.  ఎయిడ్స్ మన దేశ ఆర్థికాభివృద్ధికి అడ్డుగోడగా నిలిచే అవకాశం ఉంది.  మొట్టమొదటిగా 1986 లో చెన్నైలో ఈ ఎయిడ్స్ వ్యాధి మొదటి కేసు నమోదైనది.  అలాగే మన రాష్ట్రంలో 1987 లో ఈ ఎయిడ్స్ నమోదు కావడం జరిగింది.  ఈ రోజు చూస్తే మన రాష్ట్రంలో 3.50 లక్షల మంది ఈ వ్యాధితో  బాధపడుతున్నట్లు మన అంచనాలు తెలియజేయడం జరిగింది.  అయితే మన దేశంలో చూస్తే ఈ రోజు 3.86 మిలియన్స్ ప్రజలు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులుగా ఉన్నారు.  ముఖ్యంగా మహిళలు 12.5 శాతం

ఎయిడ్స్ వ్యాధికి గురయినట్లు మన అంచనాలలో ఉన్నాయి. వీటిని అన్నిటినీ చూస్తే ముఖ్యంగా ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా సంక్రమిస్తున్నది అన్న విషయం ప్రభుత్వాలు గతంలో నిర్లక్ష్యంగా ఉన్న ధోరణి వల్ల ఈ విధమైన అవకాశం కలిగింది. ఎయిడ్స్ వ్యాధి విషయంలో గతంలో అప్రమత్తంగా ఉన్నట్లయితే, నిర్లక్ష్యంగా లేనట్లయితే బహుశా ఈ వ్యాధి దేశంలొ కానీ, రాష్ట్రంలో కాని సోకకుండా ఉండే పరిస్థితి ఉంది. అయితే ఇప్పటికైనా we have to break the silence. మనోధైర్యంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. దీనిని ప్రత్యేకంగా డాక్టర్‌గా వారిని నేను అభినందిస్తున్నాను. ఈ రోజు ఎయిడ్స్ కేసు ఎపిడిమిక్ చాలా ఎలార్మింగ్ రేటులో పెరుగుతున్నాయి. అడల్ట్స్‌లో ఒక శాతం భారతదేశంలో ఉంది. మన రాష్ట్రంలో 2 శాతం ఉంది అంటే దానికి కారణం ఏమిటి అన్నది మనం అందరం ఆలోచించుకోవలసిన విషయం. ఎయిడ్స్ పెరుగుదలకు ప్రధాన కారణాలు పెయిడ్ సెక్స్. సెక్స్ వర్కర్స్. ఈ రోజు మొబిలిటీ ఆఫ్ పాప్యులేషన్ మన రాష్ట్రంలో ఎక్కువగా ఉండడం కూడా ఒక కారణం. కండోమ్స్ ఉపయోగించే విషయంలో కూడా ఇతర రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో చాలా తక్కువగా ఉంది.

అలాగే ముఖ్యంగా ఎయిడ్స్ వ్యాధి అనగానే హెచ్ఐవి ఇన్‌ఫెక్షన్ ఎయిడ్స్ వ్యాధి ఒకే తాటికి తీసుకోకుండా విండో పిరియడ్ ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన విషయం. విండో పిరియడ్ అంటే హెచ్ఐవి వైరస్ అన్నది శరీరంలో ప్రవేశించిన దగ్గర నుంచి యాంటీ బాడీస్ ఏర్పడుతాయి. ఈ మధ్య ఉన్న కాలాన్ని విండో పిరియడ్ అంటాము. మూడు నెలలు ఉన్న కాలంలో ఏ బ్లడ్ టెస్ట్ చేసినా కానీ ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు కనుక్కునే అవకాశం లేదు. అయితే ఈ రోజు ముఖ్యంగా 90 శాతం రక్తమార్పిడి వల్ల, 30 నుంచి 40 శతం తల్లి నుంచి బిడ్డకు సంక్రమిస్తుంది. అలాగే ఒక శాతం లైంగిక సంపర్కం వల్ల వస్తుంది. 5 నుంచి 10 శాతం సిరంజెస్ వాడడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. వీటిని అన్నిటిని చూస్తే 5 నుంచి 10 శాతం హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు ఎయిడ్స్ రోగులుగా మారుతారు. వీటిని అరికట్టాలంటే ఒక యుద్ధప్రాతిపదికగా ఈనాడు ప్రభుత్వం తీసుకునే చర్యల గురించి మనం ఆలోచించాలి. ప్రభుత్వ స్ట్రాటజీ విషయానికి వస్తే మూడు విధాలుగా మనం ముందుకు వెళుతున్నాము. ప్రాపగాండా, ప్రివెన్షన్, ప్రొటెక్షన్ ఈ మూడిటికి ప్రాధాన్యత ఇస్తున్నాము. వీటి ద్వారా వ్యాధి నివారించడానికి, నిరోధించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిది. ప్రచార విషయానికి వస్తే ఎయిడ్స్ వ్యాధికి ఎవరు ఎక్కువ గురవుతున్నారో, ఎలా వస్తున్నదో లక్ష్యాలు ఏమిటి అన్నది ఈ అంశాలన్నింటినీ కూడా మనం దృష్టిలో ఉంచుకోవాలి. ఈ రోజు ప్రభుత్వం జాగృతి కార్యక్రమం, చైతన్యవంతమైన కార్యక్రమాలు ఎన్నో కలుగజేస్తున్నది. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ద్వారా, హోర్డింగ్స్ ద్వారా పోస్టర్స్ ద్వారా ఈ రోజు చేస్తున్న కృషి తో ప్రజలు అప్రమత్తులవుతారు. అసలు ఎయిడ్స్ వ్యాధి అంటే ఏమిటి అన్న ఆలోచన ఈనాడు ప్రభుత్వం వారిలో రేకెత్తించింది. అలాగే ప్రాస్టిట్యూట్స్ కాని, లారీ డ్రైవర్లు, క్లీనర్స్ ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు. వారిలో ఒక ఆలోచనా విధానం తీసుకు రావాలి. స్క్రీనింగ్ కూడా ప్రత్యేకంగా ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాగే మత్తు పదార్థాలు పెద్ద ఎత్తున వాడుతున్నారు. రక్తమార్పిడి వల్ల వ్యాధి సోకుతున్నది. వీరిలో ఎయిడ్స్ గురించి అవగాహన కలుగజేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించి చేస్తున్న కృషి చాలా ఉంది. జన్మభూమి సభలలో కాని యాంటీనేటల్ క్లినిక్స్‌లో కానీ తల్లి నుంచి బిడ్డకు వస్తున్నదానిని, దీనిని ఎలా నివారించాలి అన్న విషయానికి ఈ నాడు ప్రభుత్వం కృషి చేస్తున్నది.
మ. 12.00

రిప్రొడక్టివ్‌హెల్త్ స్క్రీనింగ్ అన్నది ప్రతి విషయంలో ప్రతి వ్యక్తి ఆలోచించవలసిన అవసరం వుంది. యన్‌సిసి క్యాడర్ వారికి ట్రైనింగ్ యివ్వడం ద్వారా కానీయండి, యన్‌జీవో అసోసియేషన్స్ ద్వారా కానీయండి, వీరందరి సహకారంతో , ప్రజలందరిలో ఒక ఆలోచన రేకెత్తించే విధంగా కృషి చేయడం జరుగుతోంది. అట్లాగే ఫ్రీ కండోం డిస్ట్రిబ్యూషన్‌ను మన రాష్ట్రంలో చేయడం జరుగుతోంది. మన రాష్ట్రంలోని ప్రజానీకం ఎదుర్కొంటున్న ఈ మహమ్మారిని మన రాష్ట్రం నుండే కాదు, దేశం నుండే పారద్రోలాలన్న దృడ సంకల్పంతో మనం ముందుకు పోతున్నాము. థాయిలాండ్ ప్రభుత్వాన్ని మనం చూసినట్లయితే నూటికి నూరు శాతం కండోం యూసేజ్ వల్ల ఈ మహమ్మారిని రెండు శాతానికంటే తక్కువకు తీసుకురాగలిగారు. ఈనాడు మనం

ప్రజల్లో అవగాహన కల్పించకపోతే, సౌత్ ఆఫ్రికాలో ఏవిధంగా జరిగిందో, 3 శాతం నుండి 20 శాతానికి అక్కడ ప్రివలెన్స్ రేట్ ఎట్లా పెరిగిందో, ఆ రకంగా పరిస్థితి ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కూడా వుండి వుండేది. ప్రివెన్షన్, అంటే వ్యాధినిరోధకమనేది చాలా ముఖ్యం . ఇల్లీగల్ సెక్యువల్ కంటాక్ట్స్, హెచ్ఐవి పరీక్ష చేయకుండానేరక్తాన్ని ఉపయోగించడం, వాడిన సిరంజెస్ తిరిగి వాడడం జరగకుండా చూడాలి. ప్రభుత్వం ప్రతి హాస్పిటల్‌లో, ప్రతి పిహెచ్‌సిలో డిస్పోజబుల్ సిరంజెస్ వాడకం ప్రవేశపెట్టి చాలావరకు వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. 620 స్వచ్ఛంద సంస్థల సభ్యులకు ఎయిడ్స్ నియంత్రణకు సంబంధించి శిక్షణ యివ్వడం జరిగింది. కుటుంబ ఆరోగ్య చైతన్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం జరుగుతోంది. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, దీనిని ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. వ్యాధిని ఏ విధంగా అరికట్టాలన్న దూరాలోచనతో ప్రజలందరు ముందుకు వెళ్లవలసిన అవసరం వుంది. కేవలం స్వల్పకాలిక లక్ష్యంతో మనం ముందుకుపోయినట్లయితే ఈ వ్యాధి మన రాష్ట్రాన్ని, మన దేశాన్ని కబళించే పరిస్థితి వుంది. ఈనాడు మనం దీర్ఘకాలిక ఆలోచనతో ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతయినా వుంది. హెచ్ఐవి, ఎయిడ్స్ కనుగొనడానికిగాను యస్‌టిడి క్లినిక్స్ 28 ఏర్పాటు చేయడం ద్వారా, వ్యాధిని గురించి అవగాహన కల్పించడం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. బ్లడ్ బ్యాంక్సను అధినికీకరించడం, 14 6 లైసెన్స్డ్ బ్లడ్ బ్యాంక్స్ పెట్టడం వల్ల బ్లడ్ ద్వారా సంక్రమించకుండా అరికట్టగలిగాము. నివారణ మార్గాలను యింకా పటిష్టపరచవలసిన అవసరం వుంది. ఎయిడ్స్ సోకినటువంటి రోగులను పర్యవేక్షించడానికి మానవ వనరుల అభివృద్ధి చాలా ముఖ్యం . ఇతర రాష్ట్రాలకంటే మనం దీర్ఘకాలిక లక్ష్యాలతో ముందుకు పోతున్నాము. అందుకు కారణం మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు. It is the duty of every citizen of the State to break this silence అన్న కృత నిశ్చయంతో మనం ముందుకు పోతున్నాము. హెచ్ఐవి యిన్‌ఫెక్షన్, ఈ వ్యాధిని అరికట్టడానికి morbidity, మోర్టాలిటీ రేటును తగ్గించడానికి టెక్నికల్ అండ్ ఆపరేషనల్ సపోర్ట్ ఎంతో అవసరం . దీనికంటే ముఖ్యం కమ్యూనిటీ సపోర్ట్. కన్వర్జెంట్ కమ్యూనిటీ యాక్షన్ చాలా అవసరం . అందుకొరకు ప్రతి ఒక్కరు యిందులో పాలుపంచుకోవలసిన అవసరం వుంది. యాంటీ నేటల్ క్లినిక్స్‌కు వచ్చే ప్రతి తల్లికి ఈ పరీక్షలు చేసి వీరికి ఎయిడ్స్ వుందా లేదా అనేది చూడాలి. ఎందుకంటే తల్లి నుండి బిడ్డకు ఈ వ్యాధి సోకే అవకాశం వుంది. సెంటినెల్ సర్వెలెన్స్ సెంటర్స్ ద్వారా మదర్ నుండి చైల్డ్‌కు ఈ వ్యాధి రాకుండా కాపాడడానికి అవకాశం వుంది. హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతి, కర్నూల్, కాకినాడ, వరంగల్, ఇంకా యితర ప్రధాన పట్టణాల్లో కూడా సెంటర్స్ ప్రారంభించి, ఎయిడ్స్ నిరోధం కోసం తగు చర్యలను మనం తీసుకోవడం జరుగుతోంది. అంతే కాకుండా టెలిఫోన్స్ ద్వారా కౌన్సిలింగ్ యివ్వడం, సలహాలను అందించేందుకు వర్క్‌షాప్స్ నిర్వహించడం, పాఠశాల విద్యా కార్యక్రమంలో దీన్ని ఒక టాపిక్‌గా ప్రభుత్వం చేర్చడం జరిగింది. దీని వలన చిన్న బిడ్డ నుండి పెద్ద వారి వరకు ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగించడం ప్రభుత్వ ప్రధానోద్దేశం . అట్లాగే 2000- 2001 లో ఎయిడ్స్ అవగాహన ఉద్యమం ప్రారంభించి అందులో భాగంగా మనం మన ప్రధాన శత్రువైన ఎయిడ్స్‌ను మన రాష్ట్రం నుండి పారద్రోలడానికి ప్రయత్నించాలి. ఆ ప్రోగ్రామ్‌కు సంబంధించి మనం ఆత్మ విమర్శ చేసుకొని ముందుకు వెళ్లడానికి ప్రభుత్వం చక్కటి ఉద్యమం ద్వారా అవకాశం కల్పించింది. యన్‌జీవోస్ అసోసియేషన్స్ పార్టిసిపేషన్, వైద్య ఆరోగ్య శాఖ ప్రమేయంతో గ్రాస్ రూట్ లెవెల్ వరకు అవగాహన సదస్సులు, వివిధ హెల్త్ సెంటర్స్‌లో ప్రచార విభాగాలు ఏర్పాటు చేయడం వల్ల , ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన సమాచారం అందుతోంది. ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ కూడా ఎంతో అంకిత భావంతో పని చేస్తోంది. వ్యాధి రాకుండా ప్రజల విలువైన ప్రాణాలను కాపాడడానికి ఈ అవగాహన ఒక్కటే చాలదు. రు. 15 కోట్లతో యిల్‌నెస్ అసిస్టెన్స్ ఫండ్ ఏర్పాటు చేసి సహాయ సహకారాలు అందిస్తున్నది. అందుకొరకు ముఖ్యంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఎయిడ్స్ రోగుల విషయంలో సమాజం ఆదరించడం ఎంతో ముఖ్యం . రోగిని చూసి భయపడి దూరంగా వుండకూడదు. వారికి, సానుభూతి, సహకారం అందించడం ఎంతో అవసరం . ఇతర రోగుల ఎడల మనం చూపించే ప్రేమ వీరి ఎడల కూడా చూపించవలసిన అవసరం వుంది. వారి యొక్క కుటుంబ సంక్షేమం కొరకు కూడా చేయూతనివ్వడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని భావిస్తున్నాను. ఎయిడ్స్ రోగి తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను గురించి అతనికి తెలియజేయాలి. హెల్త్ సెంటర్స్ ఈ బాధ్యతను తీసుకోవాలి. ఈరోజు ఇంటర్ సెక్టోరల్ కొలాబరేషన్ కూడా ఎంతో అవసరం . పోలీస్, రైల్వేస్,

ఉమన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్, సియంఇఫై, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, మహిళా మండల్స్, వీటన్నింటి ద్వారా ప్రజల్లో ఎయిడ్స్ అవగాహన కల్పించాలి. డిసెంబర్ 1 వ తేదీని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాము. ఎయిడ్స్ నుండి మన దేశాన్ని కాపాడుకోవాలి. ఈ మహమ్మారి నుండి మనలను మనం రక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో పాల్గొనాలి. ముఖ్యంగా time is precious. We are losing it. Today is the tomorrow that we talked about yesterday. Let us break the silence. Talk about AIDS and protect our people from AIDS. ఈ విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించి ఆ వ్యాధిని నిరోధించడానికి కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఎయిడ్స్ అనేది చాలా ప్రమాదకరమైనటువంటిది. This is a very important subject. I request all the Floor Leaders to interact and give their message. They have to participate in the discussion because this is a serious problem not only before the nations but before the entire world. Every day, about 8,000 people are dying. Every minute 600 people are being infected. Every minute one child is dying. This is the seriousness of the matter. Many a time, we are wasting the time of the House. Therefore, I request all the Floor Leaders to discuss and give their message.

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఎయిడ్స్ తీవ్రసమస్య కావచ్చు. ప్రపంచ వ్యాప్తంగా వుండి వుండవచ్చు. మన దేశంలో వుండి వుండవచ్చు. మంత్రిగారు ఏమి చర్యలు తీసుకున్నారో చెబితే మేము క్లారిఫికేషన్స్ అడుగుతాము. ప్రివెంటివ్ చర్యలు ప్రభుత్వం ఏమి తీసుకోబోతున్నదో, ఏమి చేయబోతున్నదో చెప్పమనండి. ఆ తరువాత క్లారిఫికేషన్స్ అడుగుతాము. వారు చెప్పకుండా దీని మీద డిస్కషన్ అంటే ఎలా? గతంలో కూడా డిస్కస్ చేశాము. ప్రపంచ వ్యాప్తంగా అందరికీ తెలుసు. సైన్‌బోర్డ్స్ పెట్టారు. మంత్రిగారు జవాబు చెప్పాక క్లారిఫికేషన్స్ అడుగుతాము.
మ.12.10

ఛైర్మన్ : ఇప్పుడు మినిస్టర్‌గారు రిప్లయ్ ఇస్తే, ఆ తరువాత క్లారిఫికేషన్స్ అడుగుతారు.

SRI P. ASHOK GAJPATHI RAJU: I have a submission.

Dr.K. LAKSHMAN (Musheerabad) : I would like to respond to the suggestion made by the Minister for Medical and Health. మంత్రిగారు మాట్లాడుతూ, ఈ అంశం చాల ప్రాముఖ్యతమైనది, అందరూ మాట్లాడాలి అన్నారు. దానితో మేము కూడ ఏకీభవిస్తాం . ఈ భయంకర నిశ్శబ్దాన్ని ఛేదించండి అని కేవలం నినాదాలిస్తే సరిపోదు. ఈ హౌజ్‌లో ఈ అంశంపై పూర్తి చర్చ జరగాలి. పాజిటివ్ డెసిషన్స్ తీసుకోవాలి. కేవలం 304 క్రింద చర్చించనంత మాత్రాన సరిపోదు. కాబట్టి ఏయిడ్స్ కంట్రోల్ గురించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి మినిస్టర్‌గారు వివరించవలసి ఉంది. మిగతా సభ్యులకు కేవలం క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇస్తే బాగుండదు. You kindly allow all the parties to speak on the subject.

డా.ఎం.వి.మైసూరారెడ్డి: ఈ రోజు ఈవెనింగ్ డిస్కషన్ పెట్టండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I ha_ve a submission to this august House. Sir, it is an extremely important issue. If mankind is annihilitating itself, AIDS is one of the reasons and Andhra Pradesh is not immune from it. Even in the last BAC meeting of the previous Session I have made a request. Though it did come up on the Agenda the House could not find time for it. At least, it has come now in the form of 304 today. It is extremely important that everybody should give their message to the peole because without it the discussion mig not lead to fruitfulness which we are all anticipating.

It is therefore extremely important for us that we would have allowed to have discussion cutting across party lines. Let their opinion also be expressed to give their message to the people of the State. This is my appeal. Please appeal to the people.

Dr. Y.S. RAJASEKHARA REDDY: Sir, I fully concur with what the Hon'ble Member, K. Lakshman has said. ఇది చాల ముఖ్యమైన సమస్యే. పూర్తిగా చర్చించవలసిన అంశం . ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు కూర్చొని, ఒక నాలుగు గంటల సేపు చర్చించుకుందాం . అధ్యక్షా, 304 అనే దానికి కూడ కొన్ని చట్టబద్ధమైన పరిమితులున్నాయి. ఈవేళ మార్నింగే స్పీకర్‌గారు చాల గట్టిగా చెప్పారు ఈ విధంగా టైమ్‌ను అనవసరంగా కిల్ చేయవద్దని. కాబట్టి దాని ప్రకారం పోదాం . మాకేమి అభ్యంతరం లేదు. ముందుగా మినిస్టర్‌గారిని జవాబు చెప్పమనండి. దానిపైన మిగిలిన పార్టీలకు సంబంధించిన సభ్యులకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వండి. సబ్జెక్టు యొక్క సీరియస్‌నెస్ గురించి నేను కూడ ఒప్పుకొంటున్నాను. చాల చర్చ జరగవలసిన సబ్జెక్టే . కాని అధ్యక్షా, ఇప్పుడు కాకపోతే, నాలుగు గంటలకు కూర్చోందాం . ఎవరికీ నష్టం లేదు. నాలుగు గంటలపాటు చర్చించుకొందాం .

ఛైర్మన్ : నా మాట వినండి.

Dr. N. JANARDHAN REDDY: I think all the Floor Leaders will give their message to the people. It is a very serious issue. I am appealing to them. They have wasted 2 ½ hours. I am appealing.

డా.డి. శివరాం : ఇంత చిన్న విషయానికి కూడ ఇంత సేపు చర్చించుకోవాలా? ఇది ఇంపార్టెంటెంట్ సబ్జక్టు. అందరూ మాట్లాడితే తప్పేముంది?

CHAIRMAN: Please resume your seat. You listen to me first. Why do you want to create problems? You listen to me. Minister garu, you give reply. I will give time for clarifications.

Dr.K.LAKSHMAN: Mere clarifications will not suffice.

(డా.డి. శివరాం నుండి అంతరాయం )

CHAIRMAN: If you want to create problems it is not good. I am giving time for clarifications. Why do you want to waste the time of the House? Minister garu, you give reply. I will give time for clarifications.Then you may take time. Please resume your seat.

Dr. K. LAKSHMAN: There is nothing to seek clarifications. We have to bring awareness among the people.

**CHAIRMAN:I will give time for clarifications**

శ్రీ వై.రామకృష్ణుడు : రూల్ 74, 304 ల మీద ఎంత చర్చ జరగాలి అనే దాని మీద మనం కొన్ని పరిమితులు పెట్టుకున్నాం . అయితే కొన్ని కొన్ని సందర్భాల్లో ఎవరి కన్వినెంట్ ప్రకారం వారు పొడిగించుకొంటూ పోతున్నారు. మొన్ననే మనం చూశాం రూల్ 74 మీద స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగమంటే రెండున్నర గంటల వరకు చర్చించారు. ఏయిడ్స్ సబ్జెక్టు పొలిటికల్ ఇష్యూ కాదు. ఇది ఇంపార్టెంట్ సబ్జెక్టు . It is totally pertaining to the entire generation of the society.కాబట్టి దీనికి పొలిటికల్ ఫ్లేవర్ అంటించవలసిన అవసరం లేదు. Above politics we have to react and we have to send message to the people దానికి కూడ కోఆపరేట్ చేయమంటే చేయకుండా కూర్చొంటే ఎట్లా? ఆల్‌రెడీ ఈ

సబ్జెక్టు మీద ఒక సభ్యురాలు మాట్లాడారు.  అయితే మినిస్టర్‌గారు He personally requested all the floor leaders to send their message to the people through this House. అంతకంటే ఆయన అడిగింది లేదు.  మినిస్టర్‌గారు చెప్పిన తరువాత ఇతర సభ్యులకు కూడ  అవకాశం ఇవ్వండి. It is the bounden duty of this House to send a message to the people and the generation of the day regarding AIDS.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : మాకేమి అభ్యంతరం లేదు. This is a very serious subject. ప్రతి ఒక్కరూ మాట్లాడవలసిందే. ప్రతి ఒక్కరి అభిప్రాయాలు తెలుసుకోవలసిందే. అందుకే సాయంత్రం నాలుగు గంటలకు చర్చ పెడదాం, ఒక రెండో, మూడో, నాలుగు గంటలో కూర్చొందాం .  ఆ తరువాత ముఖ్యమంత్రిగారిని రెండు గంటలపాటు జవాబు చెప్పమనండి. మాకేమి అభ్యంతరం లేదు.  హౌస్‌లో మా సభ్యులందరినీ కూడ మాట్లాడనిస్తాం .  అయితే అధ్యక్షా, ఇవ్వాళ మార్నింగే స్పీకర్‌గారు చెప్పారు .  టైమ్ లిమిట్స్ ఫిక్స్ చేశారు.  వీలైనంతవరకు టైమ్ లిమిట్స్ వరకు పోదాం .  ఈ విధంగా తప్పనిసరి అయితే మాత్రం ఇటువంటి ఇంపార్టెటెంట్  సబ్జెక్ట్సు వచ్చినపుడు సాయంత్రం కూర్చొన్న పరవాలేదు.   కాకపోతే, ప్రభుత్వానికి సంబంధించి గాని, మాకు సంబంధించి గాని, లేకపోతే ప్రభుత్వం ఎక్స్‌పోజ్ కాగల  అంశాలపై ఈ రోజు హౌస్‌లో చర్చ జరగకుండా  ఉండేందుకే ఈ ప్రయత్నం తప్ప మరొకటి కాదు.  ఏయిడ్స్ మీద చర్చించడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు.  సాయంత్రం నాలుగు గంటలకు కూర్చొని రాత్రి పది అయినా మాకేమి అభ్యంతరం  లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు : గౌరవ ప్రతిపక్షనాయకులు కొద్దిగా ఆలస్యంగా వచ్చారు.  వారు రాకముందే ఒక సభ్యురాలు మాట్లాడటం జరిగింది.  అప్పుడు రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చారు.  అంచేత ఇంతటితో క్లోజ్ చేయకుండా, ఏదైన కార్లిఫికేషన్స్ ఉంటే అడగవచ్చు.  ఓన్లీ మెసేజ్ ఇవ్వమంటున్నాం .  మేము మెసేజ్ ఇవ్వం, మేము ఇలాగే కూర్చొంటాం అంటే వీ హేవ్ నో అబ్జెక్షన్.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, హెల్త్ మినిస్టర్‌గారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఏయిడ్స్ వ్యాధి గురించి ప్రజలకు మెసేజ్ పోవాలన్నారు.  మంచిదే.  అంతవరకు మాకేమి అభ్యంతరం లేదు.  మేము కూడ అదే మాట చెపుతున్నాం .  గత సమావేశంలో దీని గురించి ఎంతో వివరంగా చర్చించాం .  కాని మేము కోరేదేమిటంటే,  ఈ వ్యాధి ప్రివెన్షన్ కోసం What steps the Government have taken? అనేది చెపితే బాగుంటుంది.  ఎందుకంటే రోజుకు 16 నుండి 18 వేల మంది వరకు  ఈ రోగం బారిన పడి చనిపోతున్నారు.  మనం అవును అన్నా, కాదన్నా,  ఈ రోగం బారిన పడేవారు పడుతూనే ఉన్నారు. To prevent it what steps you are taking to protect the people? దీని కోసం మనం ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నాం?  దీనికి సంబంధించి అనేక వార్తలు పేపర్లో వస్తున్నాయి.  డ్రగ్స్‌కు సంబంధించి, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వవలసిన  సుంకం ఇవ్వకపోవడం వల్ల  పేద రోగులకు వైద్య సదుపాయం అందడం లేదు.  దాని వల్ల రోగులు చనిపోతున్నారని వచ్చింది. ఆ విషయాలపై మీరు ఏ విధంగా రియాక్ట్ అవుతున్నారో కూడ ప్రజలకు మెసేజ్ పోవలసి ఉంది.  మెదక్ జిల్లాలో ఉన్న ఒక ఫార్మసిస్ట్ కంపెనీ  మేము మందును తయారు చేస్తామని ముందుకు వస్తే,  అందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని కొన్ని పేపర్స్‌లో వచ్చిన మాటా నిజమా, కాదా? ఏయిడ్స్ గురించి ప్రజలకు మెసేజ్ వెళ్లవలసిందే. కాదనడం లేదు.  ప్రతి జన్మభూమిలోనూ ఈ విషయం గురించి చెపుతూనే ఉన్నారు.  చెప్పవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది. చెపుదాం కూడ.  కాబట్టి ఈ వ్యాధి నిరోధం గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెపితే, దాని మీద మేము కూడ క్లారిఫికేషన్స్  అడుగుతాం . We have to clear before the public.ఈ వ్యాధిని మనమందరం కర్బ్ చేయవలసిన అవసరం ఉంది.

మ.12.20

డా.కె. లక్ష్మణ్ :– అధ్యక్షా, ఆల్‌రెడీ 304 కింద సభ్యులను అనుమతించారు.  ఒక సభ్యురాలు మాట్లాడేరు.  ఇది 304 కాబట్టి, ఇంపార్టెంట్ క్లారిఫికేషన్సు అడగటానికి తగినంత సమయం మాకు ఇవ్వమని అడుగుతున్నాను. We wanted not only

to make suggestions but through this House we want to give message to the public. పబ్లిక్ అవేర్‌నెస్‌తో చర్చ జరిగితే, నిస్సంకోచంగా, నిస్సందేహంగా చర్చ జరగాలి. మంత్రి గారు తొందరపాటుతో క్లారిఫికేషన్సుకు పర్మిట్ చేయకుండా చేయవద్దని, కావలసినంత టైము ఇవ్వాలని కోరుతున్నాను.

CHAIRMAN: what is your message?

( సభ్యులు శ్రీ ఇ. దయాకరరావు నుంచి అంతరాయం)

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేను కూడ వైద్య వృత్తి నుండి వచ్చినవాడినే. ఎయిడ్స్ గురించి దయాకరరావు గారి కంటే నాకు బాగా తెలుసు. అటువైపు కూర్చున్న వారికంటే కూడా బాగా తెలుసు. ఈ ప్రభుత్వం చేయగలిగింది ఏమీ లేదు. చేయగలిగిందల్లా రిప్లయి ఇవ్వడం. అది ఇవ్వమనండి. క్లారిఫికేషన్సు అడిగితే చర్చ పెట్టండి. పొద్దున్న షార్ట్ నోటీసు మీద డిస్కషన్ ఎలవ్ చేశారు కదా.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

Dr. M.V. MYSOORA REDDY: You give ruling.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, Are you taking conscious decision? ఈవేళ మోర్నింగ్ స్పీకరు గారు ఇచ్చిన రూలింగ్‌కి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటున్నారా? రాష్ట్రం అంతా చూస్తోంది. అధ్యక్షా, ఎవరు టైము వేస్టు చేయడానికి చూస్తున్నారో దయచేసి గమనించమని కోరుతున్నాను. ఎయిడ్స్ యొక్క సీరియస్‌నెస్ గురించి మాకు రెండో అభిప్రాయం లేదు. చర్చ అంటే సరే, డిస్కషను పెట్టుకుందాము. సాయంత్రం 4 గంటలకు కూర్చుందాము. రెండవ 304 బిపిఎల్‌కి పవర్ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌ను ఏ విధంగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషను సెన్సూర్ చేసిందో, తప్పు పట్టిందో వస్తుంది. తర్వాత ఇండియా సిమెంటు రూ.200 కోట్ల కుంభకోణం చర్చించవలసివుంది. అది రాకుండా చేయడానికి ఎయిడ్స్‌ను గురించి సమయం వృధా చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది. ప్రజలకు అర్థం అవుతోంది. ఎయిడ్స్‌ను గురించి కంట్రోల్ చేయడం గురించి చిత్తశుద్ధి ఉంటే 4 గంటలు కాదు 6 గంటలు కూర్చుందాం. సాయంత్రం కూర్చుని చర్చించుదాం. ఎందుకు ఎలవ్ చేయరు? ప్రజలు చూస్తున్నారు. బిపిఎల్ గురించి నెక్స్ట్ 304 వస్తే అది రాకుండా చేయాలనే తప్ప మరొకటి కాదు.

నెంబరాఫ్ డేస్ పెంచరు. సాయంత్రం కూర్చోరు. అసలు అసెంబ్లీ జరగకుండా వుంటే వాళ్లకు వీలైనన్ని కుంభకోణాలు చేసుకుంటూపోయి, చర్చకు అవి రాకుండా వుంటే, These people will be the happiest people. దానికి మీరు దోహదపడతారా?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, even during the last Assembly Session itself, in the meeting of the BAC and that my friend, Rajasekhara Reddy, the Leader of the Opposition does not know that I have requested that a discussion on AIDS be permitted. But, unfortunately, it did not come up. This time I requested. Man-kind is annihilating itself and it is our duty that everybody's attention should be drawn here. The Hon'ble Minister for Health before giving reply has made an appeal that why do not we appeal to the people from this House. AIDS is nodoubt important and let us all appeal to the people because awareness is a must and there is no drug for it. There is no medicine for it. We all have to appeal to our people on this issue that this House is united on this issue and that we have to project to the people. Any doubts the Minister is fully capable of answering. It is our duty to appeal to the people. All the captains of the public opinion have to appeal. If they support this the leader of the House gives appeal to the people. It will also have an appeal. Therefore, we appeal to the leader of the opposition and the floor leaders including the leader of the House that let us all appeal to the

people. Let us rise to the occasion and let us see that man-kind is not annihilated because of this disease.

CHAIRMAN: We have one hour time before we adjourn for the day. Therefore, let us not waste the time of the House any further. I am allowing Mr. Lakshman to speak.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- స్పీకరు గారు రూలింగిచ్చారు. You are taking a conscious decision against the Speaker's ruling. We presume that. Right.

డా.కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, ఈ ఎయిడ్స్ అనే అంశం మీద 304 డిస్కషన్ కొరకు మంత్రి గారు ఒక అపీల్ చేశారు, అందరూ కూడ మెసేజ్ ఇస్తే బాగుంటుందని. దానికి స్పందించి, దీని మీద మాట్లాడదలచుకున్నాను.

దీనికి పోవడానికి ముందు దీని టెక్నికాలిటీస్ పేరు మీద రకరకాల ఆలోచనలు, అభిప్రాయాలు పెట్టడం భావ్యం కాదని, నేను భావిస్తూ, వాస్తవంగా ఈ యావత్తు ప్రపంచాన్ని అంతా కలవరపరుస్తున్న ఈ హెచ్ఐవి, ఎయిడ్స్ అనేది ఒక మహమ్మారిలాగా సాగుతోంది. దేశంలో మొట్టమొదటిసారిగా 1986లో చెన్నయిలో ఒక రోగిని గుర్తించేరు. తదుపరి ఆ వ్యాధి ప్రబలుతోంది. దాని పట్ల నియంత్రణ, నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం, ఆవశ్యకత అటు ప్రభుత్వం పైన, ఇటు రాజకీయ పార్టీల పైన, స్వచ్ఛంద సేవా సంస్థల పైన, ప్రతి ఒక్క పౌరుడిపైన ఏ విధంగా సామాజికంగా వుందో తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. వాస్తవంగా ఈ అంశం మీద బహిరంగ చర్చకు అనగా వేదికల ద్వారా ప్రజలను ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉన్నప్పటికీ ఇంకా సంకోచిస్తూ ఈ సబ్జెక్టును ముందుకు తీసుకురావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు వంటివి ఉండి, ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది దీనికి గురవుతున్నారు.

మ. 12 . 30

తద్వారా ఈ సమాజానికి, ఈ దేశానికి కూడా ప్రమాదకరమైన ఒక పరిస్థితి ఏర్పడుతోంది . అందుకనే ప్రభుత్వం ఇచ్చిన నినాదం " నిశ్శబ్దాన్ని ఛేధించండి, బహిరంగంగా చర్చించండి " . ఇది వాస్తవంగా ప్రజావేదిక మీద దీనిపై చర్చ చేయాలి . స్వచ్ఛందసంస్థలు ముందుకు రావాలి . ఎన్జివో ఆర్గనైజేషన్లు, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు వీటిలో భాగస్వాములు కావలసిన అవసరం ఉంది . ఇది సామాజిక బాధ్యతగా అందరూ స్వీకరించాల్సిన అవసరం కూడా ఉంది . ఈ రోజు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 31 లక్షల మంది హైచ్ ఐ వి వ్యాధికి గురయినట్లు తెలుస్తోంది . మన రాష్ట్రానికి సంబంధించి మూడున్నర లక్షల మంది ఈ వ్యాధికి గురయినట్లు వెల్లడి కావడం రాష్ట్రప్రజలను కలవరపరుస్తున్నది . దేశంలోనే రెండవ అతి పెద్ద రాష్ట్రంగా మన రాష్ట్రం, మహారాష్ట్ర తరువాత ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్న రెండవరాష్ట్రంగా ఉన్నట్లు సంకేతం అందుతోంది . మన రాష్ట్రంలోని కొన్ని పట్టణాలలో కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువమందికి ఈ వ్యాధి సోకుతోంది అనే వివరాలు తెలుస్తున్నాయి . మన ఆంధ్రప్రదేశ్‌లో 1987 లో మొట్టమొదటగా ఈ వ్యాధికి గురైన వ్యక్తిని గుర్తించడం, 1995 లో ఈ వ్యాధికి ప్రధాన కారణాలు కమర్షియల్ సెక్స్ వర్కర్లుగానీ, హెట్రోజిన్ సెక్స్, యుసేజ్ ఆఫ్ కండోమ్స్ గురించి సరైన అవగాహన లేకపోవడం, సేఫ్టి మెజర్స్ ఎడాప్ట్ చేయాల్సిన అవసరం గురించి తెలియజేయకపోవడం సమాజంలో అనేకవ్యాధులకు దారితీస్తోంది . విధిగా ఈరోజు స్కూలుస్థాయిలో దీనిని బోధనాంశంగా ఈ సబ్జక్టును తీసుకోవలసిన అవసరం గురించి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిఉంది . ఎందుకంటే ఈ సెక్స్ ట్రాన్స్‌మిటెడ్ డిసీజెస్‌కు గురైన వారి వివరాలు చూస్తే మనకు ఆందోళన కలుగుతుంది . 1996 లో 17 వేల,942 ఈ ఎస్ టి డి కి గురైతే అది 0 .16 శాతం . ఇది 2000 సంవత్సరం నాటికి 32,254 వరకు పెరిగి 1 శాతం అయింది . చాలామంది ఈ వ్యాధుల పట్ల సరైన నివారణచర్యలు తీసుకోకపోవడం, వ్యాధికి గురైన తరువాత క్యూరేటివ్ మెజర్స్ తెలియకపోవడ వల్ల జరుగుతున్నది . హెచ్ ఐ వి పాజిటివ్ 1996 లో 693 మందిని

డిటెక్ట్ చేస్తే 2000 సంవత్సరంలో 1490 మందికి హెచ్ ఐ వి పాజిటివ్ ఇన్‌ఫెక్షన్ సోకినట్లు తెలుస్తున్నది . కాబట్టి ఈరోజు భారతదేశం ఆఫ్రికా తరువాత ఈ వ్యాధిగ్రస్థులు ఎక్కువగా ఉన్నదేశంగా కనుగొనబడింది . మన దేశం లో గమనించినపుడు మహారాష్ట్ర తరువాత రెండవస్థానం మనం ఆక్రమించడం చాలా బాధాకరమైన విషయం . 8 వేల మంది ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధికి గురైనట్లు వివరాలు తెలుస్తున్నాయి . దీనికి ప్రధానమయిన కారణాలగురించి అన్నివర్గాల ప్రజలలో అవగాహన కలిగించవలసిన అవసరం ఉంది . నేషనల్ హైవేస్ 5, 7 లలో లారీలు నడిపే డ్రైవర్లు, క్లీనర్లు అనైతిక లైంగిక సంబంధాలు పెట్టుకోవడం వలన దీని ప్రభావం వారి కుటుంబసభ్యులకు, తల్లి నుండి బిడ్డకు సంక్రమించే ప్రమాదం మనందరికీ ఆందోళన కలిగిస్తున్నది . ప్రధానంగా తిరుపతి, హైదరాబాదు, గుంటూరు, విశాఖపట్టణం వంటి మేజర్ సెంటర్లలో దీనిని ఎక్కువగా గుర్తించడం జరుగుతోంది . కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంది . దీనిపట్ల నేషనల్ లెవెల్లో ఏదయితే నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఏర్పటుచేసి మన రాష్ట్రానికి స్టేట్ లెవెల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ 1995 లో ఏర్పాటుచేయడం, దీనికి కావలసిన నిధులు కేంద్రం నుండి రావడం, తద్వారా ప్రజలకు అవగాహన పెంపొంపదించుకోడానికి మెజర్స్ ప్రజల మధ్యకు తీసుకుని వెళ్లి దీనిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారు . దీనికి కేంద్రం రు 11 కోట్లు విడుదల చేస్తే మన రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు రు 6 కోట్లు ఖర్చు చేసింది . స్టేట్ లెవెల్లో ఈ సొసైటీ ఇంకా లోతుగా వెళ్లి అన్ని జిల్లాల్లో, జిల్లాల్లోని అన్ని ప్రధాన ప్రాంతాలలో దీని యాక్టివిటీస్‌ను పెంపొందించాల్సిన అవసరం ఉంది . గత రెండు సంవత్సరాల నుండి డా . చంద్రమౌళి ఎయిడ్స్ కంట్రోల్ డైరెక్టరుగా వ్యవహరించారు . ఇటీవల వారు జిల్లా కలక్టరుగా వెళ్లిన తరువాత ఇన్‌చార్జి డైరెక్టరుగా దమయంతి కొనసాగుతున్నారు . ఫుల్ ఫ్లెడ్జిడ్‌గా వారికి నియామకం లేకపోవడం వలన ఏస్థాయిలో సొసైటీలో ప్రజలతో పనిచేయాల్సిన అవసరం ఉందో ఆ మేరకు చేయలేకపోవడం వలన ఆశించినమేరకు ఫలితాలు రావడంలేదనే భావన ప్రజలలో కలుగుతోంది . ఈ విధంగా పబ్లిసిటీ విషయంలో ప్రధానమయిన పట్టణ కూడళ్లలో హోర్డింగులు ప్రధాన మయిన మీడియా . ఎలక్ట్రానిక్స్ మీడియా ద్వారా, ప్రజలు విరివిగా ఉపయోగించే వస్తువుల ద్వారా ప్రచారం చేసి ప్రజలను అప్రమత్తం చేసేవిధంగా తగుచర్యలు తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం, సూచన . అగ్గిపెట్టెల మీద, సామాన్యప్రజలు ఎక్కువగా ఉపయోగించే వస్తువుల మీద, ఆర్‌టిసి బస్ టిక్కట్ల మీద ప్రింట్ చేయించి కామన్‌మ్యాన్‌లో ఎవేర్ చేసే విధంగా నినాదాలు ఉంటే వారిలో అవగాహన కలుగుతుంది . వారు అప్రమత్తం కావడానికి అవకాశం ఉంటుంది . ప్రివెన్షన్ ఈజ్ బెట్టర్ దాన్ క్యూర్ అన్న విధానం ప్రకారం 80 శాతం వరకు నిధులు క్యూరేటివ్ డిసీజ్‌కు ఖర్చు చేస్తున్నారు . 20 శాతం మాత్రం ప్రివెన్షన్ మెజర్స్‌కు ఖర్చు పెడుతున్నారు . దీనికి వైస్ వెర్సాగా 80 శాతం ప్రివెన్షన్ మెజర్స్‌కు, 20 శాతం క్యూరేటివ్ డిసీజ్‌కు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది . దీనిని ప్రధాన బాధ్యతగా తీసుకుని ప్రజలలో మార్పు, పరివర్తన తీసుకుని రాకపోతే సమాజం ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదం ఉంది . ఈరోజు ప్రతి నిముషానికి ఎయిడ్స్ పెరుగుతోంది . ప్రతి సెకండుకు పెరుగుతోంది . ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిముషానికి 6 మందికి ఈ వ్యాధి సోకుతోంది . కాబట్టి దీనిపై నివారణ, నియంత్రణ, అవగాహన చర్యలు ఏ విధంగా చేపట్టాలనేదానిపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలి . దీనిని సామాజిక బాధ్యతగా, ఉద్యమంగా తీసుకుని పోతే తప్ప సాధ్యం కాదు . ప్రధానంగా ఈరోజు కొన్ని మతపరమైన సంస్థల ద్వారా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉంది . ఆ విధంగా ప్రచారం చేయాలి, పాఠ్యాంశాలలో స్కూలు, కాలేజి లలో సెక్స్ ఎడ్యుకేషన్ పట్ల విధిగా బోధించాలి .

మ.12.40

అదే విధంగా బ్లడ్ బాంకులలో కూడా ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవాలి. సిరంజిల విషయంలో కాని, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ విషయంలో కాని అనేక జాగ్రత్తలను తీసుకోవాలి. సమాజంలో నెలకొని వున్న అనైతిక లైంగిక సంబంధాల వల్ల ఎయిడ్స్ వ్యాధి పెరుగుతోంది కాబట్టి, దీని పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. థాయ్‌లాండ్ లాంటి దేశంలో బాగా అవేర్‌నెస్ కల్పించి 100% కండోమ్స్ వాడకంలోకి తీసుకురావడం అనేది సామాన్యమైన విషయం కాదు. అక్కడ ప్రివెయిలింగ్ రేటు 2% కు తగ్గించగలగడం అనేది యావత్ ప్రపంచానికి మంచి సిగ్నల్స్ అని నేను భావిస్తున్నాను.

తమిళనాడుకు వచ్చేసరికి ఈ రేటు ౦.3 % నుంచి 20% కు పెరగడంవల్ల ఎంతో ఆందోళనకరమైన వాతావరణం కనిపిస్తోంది. ఆఫ్రికా తరువాత భారత దేశం, భారతదేశంలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఈ వ్యాధి రోజు రోజుకూ పెరగడం పట్ల భయాందోళనలు కలుగుతున్నాయి. ఒక్క ఆరోగ్య శాఖ మాత్రమే కాకుండా వ్యాధికి గురైన వారిపట్ల సానుభూతితో, కమ్యూనిటీ రెస్పాన్సిబిలిటీగా మనం ప్రవర్తించవలసి వుంది. ఆ వ్యాధికి గురైన వ్యక్తులను మా పార్టీ తరపున చేరదీసి, వారికి కావలసిన ఆర్థిక సహాయం అందించడం కూడా జరుగుతోంది. సెమినార్లు కాని, సింపోజియం కాని నిర్వహించి కేవలం మాటల ద్వారా కాకుండా, చేతల ద్వారా వారికి సహాయం అందిస్తే బాగుంటుంది. 28 ఎస్.టి.డి. క్లినిక్స్, 146 లైసెన్స్డ్ బ్లడ్ బాంకులు, 26 వాలంటరీ టెస్టింగ్ సెంటర్లు ప్రారంభించబోతున్నట్లు మంత్రిగారు చెప్పారు.

అందువల్ల ప్రభుత్వం ప్రతి జిల్లాకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తేనే ఇది ప్రజలకు ఉపయోగపడుతుంది. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ యాక్టివిటీని ప్రధానమైన పట్టణాలకు కూడా వ్యాప్తి చేయాలి. ఎన్.జి.ఒ.లను కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చేయాలి. ప్రచారం కోసం అధికార యంత్రాంగం మీదనే ఆధారపడకుండా, స్వచ్ఛంద సంస్థలను కూడా వినియోగిస్తే ఉపయోగకరంగా వుంటుంది. వాస్తవంగా ఎయిడ్స్ గురించి సభలోనే కాకుండా బాహాటంగా కూడా చర్చించవలసిన అవసరం వుంది, ఆ విధంగా సైలెన్స్‌ను బ్రేక్ చేయవలసిన అవసరం వుంది. సంకుచిత భావాలు ఎక్కడైతే వున్నాయో, వాటిని నివారించడానికి పెద్దఎత్తున ప్రచారం చేయాలి. ఆ విధంగా ప్రభుత్వంతోపాటు అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున చురుగ్గా పాల్గొంటేనే తప్ప దీనిని నివారించలేము.

అదే విధంగా కేంద్రం నుంచి నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ ద్వారా వచ్చే నిధుల మీదనే ఆధారపడకుండా, రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి ఆరోగ్య శాఖకు కావలసిన నిధులను బడ్జెట్‌లో కేటాయించి, నివారణా చర్యలను తీసుకోవలసిందిగా సూచిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, డా. ఉమ గారు, స్వయంగా ఆమె డాక్టర్ కాబట్టి, ఎయిడ్స్‌కు సంబంధించిన అనేక విషయాలను ప్రారంభంలోనే చెప్పారు. నేను తమరి ద్వారా కొన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. 75% రోగులు దక్షిణాది రాష్ట్రాలలో వున్నారనే విషయంలో వివాదమే లేదు. పత్రికల ద్వారా కాని, ఎలక్ట్రానిక్ ప్రచార సాధనాల ద్వారా కాని, జానపద కళల ద్వారా కాని, అనేక ప్రచార సాధనాల ద్వారా మనం ప్రచారం చేస్తూ, ఈ ఎయిడ్స్ మహమ్మారిని అంతమొందించండి అని చెబుతున్నాం. అయినా సరే, మనం అనుకున్నట్లుగా కాకుండా, రోజురోజుకూ ఇది పెరుగుతూనే వుంది. ఇందాక మిత్రులు చెప్పారు, ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి, రోజు వారీగా 16 నుంచి 18,000 మంది కొత్త రోగులు తయారవుతున్నారు.

మనం మాత్రం మన ప్రయత్నం చేస్తూనే వున్నాము. మానవ ప్రయత్నం ఆగడం లేదు. వ్యక్తిగత సంబంధమైనవి, మరి కొన్ని ప్రధానమైన కారణాలను గురించి చెప్పారు. కొన్ని చోట్ల ఆకలితో అల్లాడుతూ ఎక్కడా ఏ వృత్తి లేకుండా ఈ వృత్తి మీదనే ఆధారపడిన సందర్భాలున్నాయి. అటువంటి వారిని రిహాబిలిటేషన్ చేయడం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనే విషయం

గురించి ఆలోచించాలి. ఇది సామాజిక బాధ్యత. ఎయిడ్స్ అనేది సామాజిక చీడ. ఈ చీడ మన సమాజానికి ఎంత పట్టకూడదని అనుకున్నా, అది పడుతూనే వుంది. దీనిని తొలగించవలసిన బాధ్యత మన అందరి మీదా వుంది. ఈ సందర్భంగా నేను ఎక్కువ విషయాలను చెప్పను కాని, ఈ హౌజ్‌లోనే అనేక సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రిగారు అనేక విషయాలను చెప్పారు. కాని నేను ఈ రోజు తమరి ద్వారా స్పెసిఫిక్‌గా కొన్ని విషయాలను ప్రస్తావించదలిచాను.

ఇప్పుడు వున్న పరిస్థితులలో ఎంత తగ్గించినా ఈవ్యాధి తగ్గే పరిస్థితే లేదు. ఎయిడ్స్ వచ్చింది కాబట్టి మీ దారిన మీరు పొండి, మీ చావు మీరు చావండని ఒదిలెయ్యకుండా వైద్య శాస్త్రం కొన్ని డ్రగ్స్‌ను కనిపెడుతోంది. దానికి సంబంధించినవి 'మైక్రో బైసైట్' ఒకటి. అర్థ ఘన స్థితిలో వున్న ద్రవం. దీనిని ఒక రూపులోకి తీసుకురావడానికి ప్రయత్నమేమైనా జరుగుతోందా? ఇది మహిళలకు కండోమ్ లాగ ఉపయోగపడుతుందని వైద్య శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఇది అనేక పత్రికలలో కూడా వచ్చింది. అందుచేత దీనిపై అటువంటి పరిశీలనను మనం చేస్తున్నామా, అది సాధ్యపడుతుందా?

వ్యాక్సిన్ కూడా తయారు చేయడానికి వీలుందని చెబుతున్నారు. ఇంకొక విషయం, ఈ మధ్య కాలంలోనే పత్రికలలో వచ్చింది. స్థానికంగా మన రాష్ట్రంలో హైడ్రో డ్రగ్స్‌కు సంబంధించి 14 రకాల యాంటీ రిట్రో వైరల్ డ్రగ్స్, వీటికి సంబంధించినవి 11 రకాల ఫార్ములేషన్స్, 3 రకాల ఆపర్ట్యునిస్టిక్ యాంటీ ఇన్‌ఫెక్షన్ డ్రగ్స్ వున్నాయట. వీటి విషయంలో మన ఏమైనా ఆలోచన చేసామా? ఏదో పద్ధతులలో సామాజిక చీడతో వచ్చే రోగులను ఆదుకునేందుకు మనం ప్రయత్నం చేయడం ఎంతో అవసరం. అటువైపుగా ప్రయత్నం జరుగుతోందా? జరగకపోతే, జరగడానికి ప్రయత్నం చేస్తున్నామా లేదా అనేది చూడాలి.

ఎయిడ్స్ మహమ్మారి ఎక్కడ చూసినా సరే అదుపులోకి తీసుకువద్దామనుకుంటుంటే, ఆంధ్ర ప్రదేశ్ అగ్రస్థానంలో వుందని మొన్న జరిగిన సర్వేలో వెల్లడైనట్లు పత్రికలలో చూసాము. అయితే ఈ వ్యాధి ఎక్కడా ఆగడం లేదు. దానికి అనేక రకాలైన కారణాలున్నాయి. వాటిని ఎక్స్‌పోజ్ చేసి చెప్పే పరిస్థితులలో లేము. ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి కంట్రోల్ కావడం లేదు, కంట్రోల్ చేయడానికి ఇంకా ప్రయత్నించవలసిన అవసరం వుంది. అదే సందర్భంలో ఇప్పుడు నేను చెప్పిన స్పెసిఫిక్ విషయాలకు సంబంధించిన డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం రియాక్ట్ కావలసి వుంది. ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. ఈ డ్రగ్స్ విషయంలో ప్రత్యేకమైన దృక్పథం వుండాలి.

అన్ని పత్రికలూ ఘోషిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ సేల్స్ టాక్స్ కాని, రాష్ట్ర ప్రభుత్వం సేల్స్ టాక్స్ కాని భరించలేకపోవడంవల్ల మందులు మార్కెట్‌లో లేనటువంటి పరిస్థితి వుంది. హెల్త్ మినిస్టర్ గారు కూడా డాక్టర్ కాబట్టి ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని ఏమి చేయబోతున్నారు అనేది వివరణనిస్తే బాగుంటుంది. డ్రగ్స్‌కు సంబంధించి కాని, ప్రివెంటివ్ మెజర్స్‌కు సంబంధించి కాని, ఇది ప్రజలందరికి సంబంధించిన సమస్య, అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించన సమస్య, ప్రజలందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా దీనిని కర్బ్ చేయాల్సిన సమస్య. కర్బ్ చేసేందుకు ముఖ్యమంత్రిగారు కూడా ఒక విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది.

గ్రామీణ స్థాయిలో ఈ రోగాలు రాకుండా కండోమ్స్ ఇస్తున్నాము, ఎ.ఎన్.ఎం.లు ఇస్తున్నారు, హెల్త్ విజిటర్స్ ఇస్తున్నారని అంటున్నారు. గ్రౌండ్ రియాలిటీని కూడా ఒకసారి పరిశీలించండి. పంపిణీలో వున్న అనేకానేక అస్తవ్యస్త విధానాల వల్ల ఎక్కడైతే ఉపయోగపడాలో అక్కడ ఉపయోగపడకపోవడం వల్ల ఈ మహమ్మారి విజృంభిస్తోంది. ఇది సిగ్గుతో తలవంచుకోవలసింది, సామాజిక బాధ్యతగా ఆలోచించవలసింది. ఎక్కడైతే తప్పు జరుగుతోందో, అక్కడ ఇది రావడానికి ఆస్కారం వుంది. అక్కడకు ఈ కండోమ్స్ వెళ్లకపోవడానికి గల కారణాలను విశ్లేషించాలి. ఈ విషయాలను గురించి పరిశీలించండి. ఈ విషయంలో రాజకీయ పార్టీలకు విభేదం వుందని నేను అనుకోను.

ఏది ఏమైనా ఈ విషయాన్ని ప్రసంగాల ద్వారానో, ప్రకటనల ద్వారానో తెలియజేసి ఊరుకోవడం కాకుండా, ఆర్థికపరమైన, పునరావాసానికి సంబంధించిన, డ్రగ్స్‌కు సంబంధించిన అంశాలను పరిశీలించి, దీనిని ఎరాడికేట్ చేయడం కోసం కొంత ప్రయత్నం చేయమని మనవి చేస్తూ, నేను చెప్పిన విషయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, వివరణను ఇవ్వాలని కోరుతూ, నాకు ఈ అవకాశాన్నిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ నేను ముగిస్తున్నాను.

**మ. 12.50**

Ms. DELLA GODFREY : Sir, AIDS, which was started as a whisper many years ago, has now acquired gigantic proportions and looks like a roaring lion. Present days' situation is that the spread of AIDS is beyond any human's comprehension. Sir, it is an unfortunate fact that the disease had spread fastly in the State of Andhra Pradesh and it is point of deep concern for all of us. Unless, necessary steps should be taken on war-footing to combat this evil, it is difficult for us to arrest the growth of AIDS.

Sir, as we know, that AIDS is a dreadful disease, which causes a fatal death. Therefore, every possible care should be taken to see that it should be controlled at the gross-root level. Sir, nowdays, we are talking openly about AIDS and our slogans in this regard have aleady been put across the State. But, still there is a necessity to remove the silence that is prevailing among the general public with regard to AIDS. Still, there is a necessity to entlighten a large section of the people, who are unaware of the dangers of AIDS disease.

Sir, during the discussion with a number of senior gynaecologists, I came to know some important issues with regard to AIDS, out of which I want to reiterate a particular issue. This is with regard to pregnant women who are infected with AIDS, and are carrying with them the HIV virus. It is very difficult for the doctors to admit such patients in their hospitals for delivery cases. This is the difficulty faced by all the hospitals including private maternity homes. On the other hand, it is difficult for a doctor to keep away a patient from his hospital, at a particular time when the patient needs his assistance. Therefore, I would request the Government to treat this matter as a serious one and introduce a law and make it mandatory that before a marriage a bachelor or a spinster, must take a certificate from a doctor stating that he/she had not infected with AIDS virus.

Generally, in certain cases, what happens is, the parents when they perform the marriages of their children are not aware of the fact that one of the couple is carrying virus with them, with the result, when the woman becomes pregnant the dreadful disease would be transmitted to the poor child. Therefore, many doctors, strongly feel that the HIV free certificate must be obtained by the couple before they get married to each other, as a precautionary measure. I request the Government to seriously consider the said proposal and make it mandatory for the couple to undergo HIV tests and obtain a HIV free certificate before getting married to each other. This should take the shape of a law and necessary steps should be taken to see that it should be implemented right from the village level.

To combat the spread of this dreadful disease, an awareness campaign on a large scale, is a must. Dramas and stage plays should be more frequently conducted at village level enlightening the village people about the AIDS disease and describing them about the importance of practicing safe sex. Literature with regard to AIDS disease should be distributed to the people in all the languages. It should also be made mandatory for cinema theatres to exihibit small documentaries with regard to AIDS at the time of intervals. Electronic media, including TVs, would be effecively made use of, as public awakening measures, to combat the dreadful disease of AIDS. Information about the various ways in which AIDS could be contacted should be described in detail in such programmes and people should be advised to take all the precautionary measures necessary for practising safe sex.

Sir, this year being the World's AIDS Day, it would be a good suggestion to commomorate the occasion by introducing a stamp, describing its importance. Such a measure would certainly draw the attention of the people and involve them in the campaign against AIDS. Sir, it is also essential to involve Non-Governmental Organisations in this movement. So many NGOs are already working in this direction and they are willing to come forward and help the Government in its effort. My request to the Government is, whatever form of help, either in the form of material, literature and cassettes, they should be provided in sufficient quantity to NGOs, so that they pass on the same to the people, for whom they are working.

Sir, it is also important that children from the high school level, must be informed about the dangers of AIDS. It is also more appropriate to convne forums at school and collegiate levels to inform the youngsters about ill-affects of AIDS. Sir, it is high time that we talk about AIDS openly, it is high time to attack it from all fronts and it is also high time that we should treat it like similar other diseases. We should not shun away from our responsibility. It is a matter of grave concern, hence, necessary steps should be taken on a war footing and people should be made to know about the dangers of AIDS.

Sir, I want to mention one more thing, that is, with regard to medical treatment given to patients infected with AIDS. It is an unfortunate fact that we have no place left with in our hospitals to treat AIDS patients. That is the reason why, when an AIDS patient was brought to the hospital, he was not being admitted and was asked to go to some other place. For no fault of his/her, the patient was put to lot of inconvenience and humiliation. We should not shun away such patients and it in fact, provide them moral support at the time of peril. Sir, at present there are only a few homes which are accepting the AIDS infected patients and at the remaining places they were not being provided with any shelter. There is every necessity that the Government has to address to this problem. Sir, as we know, AIDS infected patients are dejected in their lives and we should not make them more dejected due to our unkind behaviour. We should give them the necessary moral support, so that their life expectancy may also increase.

Sir, we must advocate tolerance and adopt a non-discriminatory attitude towards AIDS infected patients. We should hold State Level Meetings on AIDS and they should be held regularly. They should not be held just like other State Level Meetings, wherein a meeting would take place only after one year. State Level Meetings on AIDS should be held more frequently followed by well planned monitoring. Issues such as the steps to be taken to arrest AIDS, Government as well as NGOs levels of participation , What is the Government doing and what are the NGOs doing, and what sort of assistance that the Government is expected to extend and receive from different NGOs, should be widely dealt with, during such monitoring. I personally feel that unlike other meetings, State Level Meetings with regard to AIDS should take place, at least, for every three months.

Sir, in our fight against AIDS, we have to invite various student organisations, people who are working with AIDS patiens, NGOs, and even the patients themselves, to come and tell us as to how they contacted AIDS. May be they are the right people who actually tell us as to how they are suffering from the dreadful disease and the message thus obtained would be spread to every nook and corner of Andhra Pradesh.

I, therefore, request the Government through you, to form a Special Committee to chalk out a strategy to effectively combat the AIDS evil. Just like the awareness campaign that we have got on blindness, a well thoughtout campaign may be worked out to combat AIDS and in this the Non-

Governmental Organisations should be contacted on regular basis. That is the only way in which we can hopefully prevent AIDS disease and also help the AIDS patients.

Sir, I thank you for giving me this opportunity.

మ.1.00

డా.ఎన్.సుధాకరరావు :- అధ్యక్షా, Aids disease had already acquired greater proportions and is becoming more prevalent in the society like diseases such as diabeties, hipertension etc. ఎయిడ్స్ వ్యాప్తి మన దేశంలోని వివిధ రాష్ట్రాలలో చూస్తే, మహారాష్ట్రలో 2 శాతం, ఆంధ్రలో 2 శాతం, తమిళనాడులో ఒకటి నుండి రెండు శాతం, నాగాల్యాండ్, మణిపూర్‌లలో ఒక శాతం నేషనల్ ప్రివలెన్స్ లో ఎక్కువగా ఉండడం జరుగుతోంది. ముఖ్యంగా మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువగా ఉన్నట్లు పత్రికల ద్వారా తెలుస్తోంది. ఎయిడ్స్ అంటే ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోమ్ డిజార్డరని అందరికి తెలుసు. ఇది వైరస్‌తో రావడం జరుగుతుంది. ఆ డిసీజ్ బాడీలో ఉంటే ఇమ్యూన్ డెఫిషియన్సీ డిజార్డర్స్ ద్వారా ట్యూబర్క్యులోసిస్ తదితర వ్యాధులను ఎక్కువగా చేయడం జరుగుతోంది. అందుకని, మానవుని కనీస జీవన ప్రమాణాన్ని తగ్గిస్తోంది. అందుకనే ఎయిడ్స్ రోగి తొందరగా చనిపోతున్నాడు. వీటిని గుర్తించే, మన ముఖ్యమంత్రి గారు ఇతర రాష్ట్ర అధినేతల కంటే ముందుగానే స్పందించి, 'జన్మభూమి' కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలను జాగృతం చేయడం జరిగింది. ' బ్రేకింగ్ సైలెన్స్ ' అని చెప్పడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన అనేక చర్యలు కూడా తీసుకొన్నందుకాయనను మీ ద్వారా అభినందిస్తున్నాను. ఎయిడ్స్ పేషంట్స్‌కి ట్రీట్‌మెంట్ లేదన్నది వాస్తవం. నర్సింహయ్య గారు డ్రగ్స్ విషయం చెప్పారు. రెట్రో వైరల్ డ్రగ్స్ ని సౌతాఫ్రికాలో ఇంట్రడ్యూస్ చేశారు. వాటిని అతి తక్కువ ధరలకు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందజేస్తున్నారు. కానీ అది ట్రీట్‌మెంట్ కాదు. వీటిని వాడడం వల్ల, ఎయిడ్స్ పేషంట్స్, వ్యాధి సోకిన వెంటనే చనిపోనీకుండా, కొంత జీవనకాలాన్ని పెంచేదే కానీ, పూర్తిగా నివారించేది కాదని తెలియజేస్తున్నాను. తోటి శాసనసభ్యులు ముఖ్యంగా ఉమ గారు, ఇంతకు ముందు మాట్లాడుతూ హాస్పిటలైజేషన్ లేదని చెప్పారు. హాస్పిటల్స్‌లో రిహాబిలిటేషన్ సెంటర్లు అవసరం. ఒకసారి హెచ్.ఐ.వి. పాజిటీవ్ అని తెలిస్తే, ప్రభుత్వ మరియు ప్రయివేటు హాస్పటల్ సిబ్బంది ఎయిడ్స్ రోగులను డిస్చార్జ్ చేస్తున్నారు. కాబట్టి ఒక రిహాబిలిటేషన్ సెంటర్ని పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గార్కి, మంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. సెక్స్ డిజార్డర్స్ గురించి మన కల్చర్‌లో చాలా తక్కువగా మాట్లాడుతుంటాము. సెక్స్, దాని ద్వారా సంక్రమించే వేరే డిసీజస్‌కి సంబంధించిన వాటిని గూర్చి కూడా మనం మాట్లాడము. దానికి తగినట్లు ఎయిడ్స్‌కి, సెక్స్‌కి సంబంధించిన డిజార్డర్లు చెప్పుకోవడం లేదు. అందువల్లనే ఇతరులకు హాని కలిగించడం జరుగుతోంది. ఎస్.టి.డి. క్లీనిక్స్‌ని స్ట్రెంథెన్ చేయడం జరిగింది. డిస్ట్రిక్ హాస్పిటల్స్ వరకు ఉన్న సర్వీయలెన్స్ సెంటర్లు కానీ, కౌన్సిలింగ్ సెంటర్లు కానీ, ఎ.పి. వైద్య విధానపరిషత్ క్రింద బాగా నడుస్తున్నాయి. ఇది అందరికి తెలిసిన విషయమే. ఏరియా హాస్పటళ్లు లేని నియోజకవర్గాలు ఉన్నాయి. అక్కడ కౌన్సిలింగ్ సెంటర్లు పెట్టాలి. ఏరియా హాస్పటళ్లు లేని చోట కమ్యునిటీ హెల్త్ సెంటర్లు లేకపోతే, నియోజకవర్గానికి ఒక కౌన్సిలింగ్ సెంటర్ పెట్టాలని ముఖ్యమంత్రి గార్ని, మంత్రిగార్ని కోరుతున్నాను. ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ యొక్క అవసరం ఎంతైనా ఉంది. దీని విషయమై జాతీయ స్థాయిలో చర్చ అవసరం ఉంది. దీనికి సంబంధించిన యాక్టుని ఛేంజ్ చేయాలి. ఇది చేస్తే ఎయిడ్సే కాదు ఇతర డిజార్డలను కూడా ప్రివెంట్ చేయవచ్చుని తోటి శాసన సభ్యులు చెప్పిన విషయాలతో నేనూ ఏకీభవిస్తున్నాను. ఆర్.ఎమ్.పి. డాక్టర్లకు కౌన్సిలింగ్ పెట్టడం అవసరం. జిల్లా వైద్య శాఖాధికారి ద్వారా రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌కి, రిజిస్టర్ చేయించుకోని వారికి కౌన్సిలింగ్ చేయించాలి. వాడిన ఇంజక్షన్స్ సూదులనే వాడుతున్నారు. స్టెరిలైజేషన్ చేయడం లేదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు మనం చెప్పక పోవడం సబబు కాదు. ఆర్.ఎమ్.పి. డాక్టర్లను ఖచ్చితంగా నియంత్రణ చేయాలి. ర్యాండమ్ చెకింగ్ చేయడం ఎంతైనా అవసరమని తెలియజేస్తున్నాను. బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ సెంటర్లపై కూడా ర్యాండమ్ చెక్ చేయాలి. ఒక పర్యాయము లైసెన్స్ వచ్చిన పిమ్మట బ్లడ్ బ్యాంకులను చెక్ చేసే సంస్థలు చాలా తక్కువగా ఉన్నాయి. క్వాలిటీ కంట్రోల్ చేయడం అవసరం. మన రాష్ట్రములో 1998వ సంవత్సరములో తెలుగుదేశం ప్రభుత్వం ఎయిడ్స్ సొసైటిని ఏర్పాటు చేసినందుకు నిజంగా అభినందిస్తున్నాను.

కాంబోడియా, థాయిల్యాండ్ లలో రెండు శాతం కంటె తక్కువగా కండోమ్స్‌ని యూజ్‌చేశారు. మన దగ్గర ఎందుకు యూజ్ చేయడం లేదో మంత్రి గారు తగు ఆలోచన చేసి నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కండోమ్స్ యూజ్ చేయడానికి మన మగవారు వెనకకు, ముందుకు అవడం సహజం. దీనికి ఎడ్యుకేషన్ అవసరం. ఈ ఎడ్యుకేషన్‌కి కౌన్సిలింగ్ అవసరమని తెలియజేస్తున్నాను. జన్మభూమి కార్యక్రమంలో దీనిని గురించి చెప్పడం చాలా మంచి విషయంగా చెపుతున్నాను. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ఎయిడ్స్ నిరోధక విషయంలో సహకరిస్తున్నందుకు అభినందిస్తున్నాను. వారానికొక పర్యాయమైనా ఎయిడ్స్‌కి సంబంధించిన ఆర్టికల్‌ను పత్రికలలో వచ్చేట్లు చర్యలు తీసుకోవాలని ప్రెస్ వారిని కోరుతున్నాను. పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థుల నుండి పై వారిని ఎడ్యుకేట్ చేయాలని అనుకొంటున్నారు. దీనితో నేను ఏకీభవించడం లేదు. 10వ తరగతి అన్నది టూ ఎర్లీ ఔతుంది. అడోలసెంట్ గ్రూప్ జూనియర్ కాలేజీ నుండి ఉంటుంది, ఎక్కువగా యువకులే తప్పుదార్లు పట్టడానికి ఆస్కారం ఉన్న దృష్ట్యా , జూనియర్ కాలేజీ విద్యార్థులకు వారానికి ఒక పర్యాయము కౌన్సిలింగ్ పెట్టడమన్నది అవసరమని తెలియజేస్తున్నాను. ప్రతి గ్రాడ్యుయేట్ కాలేజీలో తప్పక ఎయిడ్స్ కౌన్సిలింగ్ పెట్టడమన్నది అవసరమని తెలియజేస్తున్నాను.

మ.1.10

తరువాత, ముఖ్యంగా ఆపరేషన్ కాస్ట్ మనకు తెలుసు. అది చాలా అవుతుంది. ఎయిడ్స్ ఆపరేషన్‌కు , హార్ట్ సర్జరీ లేక ఒక మైనర్ ఆపరేషన్ చేయాలన్నా థియేటర్ మొత్తం స్టెరిలైజ్ చేయడానికి ,ప్రివెంటివ్ స్టెప్స్ తీసుకునేందుకు ఎన్నో చర్యలు తీసుకోవాలి. ఎయిడ్స్ మూలంగా ఆల్ రెడీ రోగి ఆర్థికంగా దెబ్బతినడమే కాకుండా, మెంటల్‌గా డిప్రెస్ అవడం జరుగుతుంది. అదీగాక ఫ్యామిలీకి దూరం కావడం జరుగుతుంది. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని , ప్రభుత్వం ఎయిడ్స్ రోగికి తగు సహాయం చేయడం అవసరం . ముఖ్యమంత్రి గారు ఎన్నిటికో సహాయం చేస్తున్నారు. ఎయిడ్స్ నిమిత్తం కూడా ముఖ్య మంత్రి గారు ఒక కోటాను నిర్ణయించి, ప్రత్యేకంగా ఎయిడ్స్ రోగులకు అవసరమయిన ఒక రిహాబిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. వాటిని ప్రయోగాత్మకంగా మెడికల్ కాలేజీల వద్ద గాని, రెండు మూడు జిల్లాలకు ఒకటి గాని, లేకపోతే తెలంగాణాలో రెండు, రాయలసీమలో రెండు, ఆంధ్రలో రెండు ఏర్పాటు చేసి, హాస్పటలైజేషనుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రత్యేకంగా కోరుతున్నాను. మెటర్నిటీ ఛైల్డ్ ట్రాన్స్‌ఫర్ సెంటర్సు, ట్రాన్స్‌ఫ్యూజన్ సెంటర్సు, కొన్ని మెడికల్ సెంటర్సులో వున్నాయి. వీటిని ప్రైమరీ హెల్త్ సెంటర్సుకు ఎక్స్‌టెండ్ చేయాల్సిన అవసరం ఉంది. డెలివరీలకు హాస్పటలైజేషనును మనం ఎంకరేజ్ చేస్తున్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ హెల్తులో పెద్ద రెవల్యూషను తెచ్చింది. APVVP ని స్ట్రెంగ్తెన్ చేయడం జరిగింది. ఎన్నో ANTI NATAL సెంటర్సుకు మనం రిజిస్ట్రేషను ఇవ్వడం జరుగుతోంది. హెల్తు తరఫున మంచి చర్యలు తీసుకోడానికి అవి దోహదం చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రైమరీ సెంటర్సులో కూడా ఎయిడ్స్ టెస్టు కంపల్సరీ చేయాలి. అవసరమైతే యాక్టు మార్చాలి. As on today we cannot force the patients to get tested for AIDS. దీనికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) :- అధ్యక్షా, the disease of AIDS is not only confined to India, but it is effecting the entire globe. యుఎన్ఓ 2 సంవత్సరాల ప్రోగ్రాము ఇచ్చారు. అందులో మేల్స్ మీద కాన్‌సెంట్రేట్ చేస్తూ, ఒక నినాదం ఇవ్వడం జరిగింది. I care, do you care? అని. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 'బ్రేక్ ద సైలెన్స్' అని నినాదం ఇస్తూ చర్చకు పెట్టారు. అవేర్‌నెస్ ఆఫ్ ఎడ్యుకేషను ప్రోగ్రాము వల్ల ఎయిడ్సును మనం కంటైన్ చేయడానికి అవకాశం

ఉంది. ఒకసారి శ్టాటిస్టిక్సులోకి వెడితే, మనం డిసెంబరు 1 నాడు ' వరల్డు ఎయిడ్సు డే ' ను జరుపుకోవడం జరిగింది. మరి వరల్డు ఎయిడ్స్ స్టాటిస్టిక్సు తీసుకుంటే రోజుకు 8వేల మంది ఎయిడ్సు వ్యాధి వల్ల చనిపోతున్నారు. Every hour 600కి పైగా హెచ్ఐవి వైరస్‌కు ఇన్‌ఫెక్టు అవుతున్నారు. ప్రతి నిమిషం ఒక బిడ్డ చనిపోతున్నది. మొత్తం 40 మిలియన్ల హెచ్ఐవి ఇన్‌ఫెక్టెడ్ పేషంట్సు ప్రపంచం మొత్తం మీద ఉన్నారు. మన దేశంలో చూస్తే 30 లక్షల మంది ఎయిడ్సు ఇన్‌ఫెక్షనుతో ఉన్నారు. ఒకనాడు 4వ, 5వ స్థానంలో ఉన్న ఆంధ్రరాష్ట్రం ఈరోజు 2వ స్థానానికి ఎగబాకింది. మహారాష్ట్ర తర్వాత ఎయిడ్సు బాధితులు ఎక్కువగా మన రాష్ట్రంలో ఉన్నారు. అయితే డిరెంట్ రూట్సులో ఎయిడ్సు వ్యాప్తి చెందుతోంది. సెక్స్ ట్రాన్స్‌మిషను ద్వారా 82.2 శాతం ట్రాన్స్‌మిట్ అవుతోంది. హెచ్ఐవి వైరస్ ఎక్కువ అవుతోంది. బ్లడ్ ట్రాన్స్‌మిషను ద్వారా ఇన్‌ఫెక్టెడ్ బ్లడ్ వల్ల 4 శాతం, ఇన్‌ఫెక్టెడ్ నీడిల్సు వాడటం వల్ల 4.2 శాతం, మదర్ అండ్ ఛైల్డ్ ట్రాన్స్‌మిషను ద్వారా 1.8 శాతం వస్తోంది. ఈ మధ్య సౌత్ ఆఫ్రికాలోను, ఇండియాలోను ఎయిడ్సు ఎక్కువ పర్సంట్ ఉంది. సౌత్ ఆఫ్రికా, మనం 20 శాతం ఎయిడ్సు పేషెంట్సును కాంట్రిబ్యూట్ చేస్తున్నాము. ప్రపంచంలోని 40 మిలియన్ల ఎయిడ్సు పేషెంట్సులో 20 శాతం సౌత్ ఆఫ్రికాతో కలిసి మనం కంట్రిబ్యూట్ చేస్తున్నాము. ఈ మధ్య 1.2 శాతం మదర్ టు ఛైల్డ్ ట్రాన్స్‌మిట్ అయ్యే డిసీజ్ ఉంది. దీనిని కంట్రోల్ చేసే అవకాశం ఉంది. నెవీరెపాన్ అనే drug ఇంటర్నేషనల్ మార్కెట్‌లో తయారవుతోంది. ఇది కాస్ట్‌లీ డ్రగ్. దీని వల్ల డెలివరీకి ముందు ఈ ఇన్‌జెక్షన్ ఇవ్వడం వల్ల the incidence rate of transmission of disease -- వైరస్ 30 శాతం నుంచి 12 శాతం తగ్గించవచ్చు. డెలివరీ తర్వాత, డెలివరీ ముందు -- the doctors who have experimented this have revealed the fact. అయితే ఈ పేటెంట్ డ్రగ్ లోకల్‌గా మన ఇండియాలో మన ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఉత్పత్తి చేసి, ఈ డ్రగ్ విరివిగా మన ప్రభుత్వం వారు కొని, రోగుల మీద వాడటానికి అవకాశం ఉంది. డబ్ల్యుటిఓ ఒక డిక్లరేషను ట్రిప్స్ మీద మాట్లాడుతూఇచ్చింది. ఎక్కడైతే ఈ పేటెంట్ డ్రగ్సు ఉన్నాయో where the health has become concern, we can over ride the patency. ఓవర్ రైట్ చేస్తూ డ్రగ్స్ మాన్యుఫేక్చర్ చేయవచ్చునని, డబ్ల్యుటిఓ డిక్లరేషను చేసింది. అందువల్ల మన ప్రభుత్వం కూడా WTO declaration ప్రకారం ఈ నెవీరెపాన్ ఇక్కడే మాన్యుఫేక్చర్ చేసి, 1.8 శాతం ట్రాన్స్‌మిషన్ మదర్ టు చైల్డ్ ఆపడానికి అవకాశం ఉంది. విరివిగా హాస్పటల్సులో, నర్సింగ్‌హోమ్సులో దీనిని పెట్టే ఏర్పాటు గవర్నమెంటు చేయాలని కోరుతున్నాను.

ఎయిడ్సు వ్యక్తిగత సమస్య కాదు. సామాజిక సమస్య అని మనకు తెలుసు. కనుక చాలామంది ఎయిడ్సుతో చనిపోతున్నారు. వాళ్ల పిల్లలు అనాధలు అవుతున్నారు. వీధుల్లో పడుతున్నారు. వారికి చదువు రావడం లేదు. వారిని టచ్ చేయడానికి గాని, ఆదుకోడానికి గాని ఎవరూ రావడం లేదు. వారు అస్పృస్యులుగా మిగిలిపోతున్నారు. అటువంటి పిల్లలను మన ప్రభుత్వం నుంచి హాస్టల్సును ఏర్పాటు చేసి, ఆదుకోవాలి. చాలా మంది డాక్టర్సు ఈ మధ్య ఎయిడ్సు ఎడ్వర్‌టైజ్‌మెంట్సు ద్వారా అన్‌స్క్రూప్యులస్ డాక్టర్సు ఎయిడ్సును నయం చేస్తామని పదే పదే చెబుతున్నారు. మెయిన్ పేపర్సులో పెద్ద పెద్ద అడ్వర్‌టెయిజ్‌మెంట్సు వస్తున్నాయి. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి , ఈ అడ్వర్‌టెయిజ్‌మెంట్సుకి మోసపోయి చాలమంది ట్రీట్‌మెంటు తీసుకోవడం జరుగుతోంది. దాని వల్ల వారు నష్టపోతున్నారు. ప్రాణాలు దక్కడం లేదు. ఇలా అడ్వర్‌టైజ్ చేసే డాక్టర్సును ప్రభుత్వం థరోగా చెక్ చేసి, వాళ్ల మీద యాక్షను తీసుకోవాలి. ఎందుకంటే చాలా మంది ఈ వ్యాధితో చాలా నష్టపోతున్నారు. ఆర్థికంగా నష్టపోయేవాళ్లు కనీసం ప్రభుత్వం తరఫున ఎటువంటి యాక్షను లేకపోతే, ఈ డాక్టర్సు అడ్వర్‌టెయిజ్‌మెంట్సుపేరుతో ఆ పేషంట్సు నుంచి డబ్బు దోచుకుంటున్నారు. కనుక వాళ్ల మీద ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచాలి. అలాగే చాలా బ్లడ్ బ్యాంకును రెగ్యులరైజ్ చేయాలి. ఇంకా అన్‌లైసెన్స్‌డ్ బ్లడ్ బ్యాంక్సు, కొన్ని నర్సింగ్ హోమ్సు వ్యాధిని పరీక్షించకుండా హెపటైటిస్, వైరస్ చెక్ చేయకుండా బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజ్ చేస్తున్నారు. జస్ట్ బ్లడ్ గ్రూపు చెక్ చేసి ఇన్‌ఫ్యూజింగ్ చేస్తున్నారు. ఇటువంటి వాళ్ల మీద ఎటువంటి యాక్షనూ తీసుకోవడం లేదు. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు చెప్పారు. నర్సింగ్ హోమ్సును స్ట్రీమ్ లైను చేస్తామన్నారు. రిజిస్టరు అయ్యేలాగా చేస్తామన్నారు. అది చాలా అవసరం. ఇటువంటి నర్సింగ్ హోమ్సు నన్నింటినీ రిజిస్టరు చేసి వాళ్లను గవర్నమెంటు రోల్‌లో తీసుకుని, వాళ్లు చేసే యాక్టివిటీని గమనించి, నెలకో, ఆరు నెలలకో రిపోర్ట్సును తెప్పించి చూస్తే, వాళ్ల ఫంక్షనింగును మనం చూడటానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

మ.1.20

ఎవరో ఒక్కరు చేస్తే దానికి ప్రివెంటు చేయగల్గుతాము లేకుంటే కంటైన్ చేయగల్గుతాము అంటే పొరపాటు. ఇక్కడ ఉన్నటువంటి పొలిటిషియన్సును, ప్రభుత్వ మిషనరీని పూర్తి స్థాయిలో ఉపయోగించాలి. అదే విధంగా ఎన్.జి.ఓస్‌కు విరివిగా గ్రాంట్సు ఇచ్చి వాళ్లను ఎంకరేజ్, చేయాల్సివుంటుంది. సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులను తీసుకొచ్చి వాళ్ల ద్వారా విరివిగా ప్రచారం చేయవలసిన అవసరం ఉంటుంది. ఎయిడ్స్ ఒక ప్రాంతానికి లిమిట్‌కాలేదు. ఈనాడు రెడ్‌లైట్ ఏరియా నుంచి సంసార గృహాలకు వచ్చింది. గల్లీ నుంచి నేషనల్ హైవేకు వచ్చింది. నేషనల్‌హైవే నుంచి గల్లీకి వెళ్లింది. ఏ ఒక్కరి బాధ్యతో కాదు మొత్తం ప్రభుత్వం, ఎన్.జి.ఓ.స్, పొలిటిషియన్సు, టీచర్సు, ఎడ్యుకేషనుస్టు, సైంటిస్టు అందరు కూడా ప్లెడ్జి తీసుకొని ఈ మహమ్మారిని ఆపడానికి ప్రయత్నం చేయాలి. హెచ్ఐవి వైరస్ గతంలో ఉన్నది కాని ఎప్పుడు కూడా వెలుగులోకి రాలేదు. 1986 నుంచి ఎయిడ్సు గురించి వింటున్నాము. ఫస్టు కేసు రిపోర్టెడ్ ఇన్ చెన్నై 1986. గతంలో ఈ హెచ్ఐవి కొన్ని మంకీలలోను, చింపాజిలలోను కనపడ్డదని అంటారు. వందసార్లు మ్యుటేషన్ తరువాత, హ్యూమన్ బీయింగ్ కూడా దానికి రెసిస్టెన్సు కావాలంటే 10 సార్లు మ్యుటేట్ కావాలి. 10 సార్లు మ్యుటేట్ అయితే కాని హ్యూమనిటీ రాదని సైంటిస్టుయొక్క ఆలోచన, వాళ్ల ఎక్స్పెరమెంటులో అన్ని రకాలు -- the only way to contain this virus is that we have to educate the people. ప్రతి ఒక్కరికి మెసేజ్ పోవాలి. స్కూలులో కూడా ఈ విషయం గురించి పిల్లలకు చెప్పవలసిన అవసరం ఉంటుంది . ఎయిడ్సు గురించి కార్యక్రమాలు తీసుకోవాలి అవి అన్నీ తీసుకోడానికి ప్రభుత్వం తరుపు నుంచి మదర్ టు చైల్డు ఖచ్చితంగా తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI YOUNIS SULTAN: Chairman sir, Acquired Immuno Deficiency Syndrome, which is popularly known as AIDS was first detected / originated from Africa about twenty years ago. The State has witnessed a very high incidence of HIV infection in the last few years. I would like to know the funding of the State Government. How much money is being allotted for treatment? How much money is allotted for publicity? What is the involvement of the Central Government in this programme? When the Government has taken up the programme, it is very important to know the facts.

There are no facilities to handle AIDS patients, no separate doctors are there in the hospitals situated in the district headquartrs. There are no accessories available, which are required for handling such patients. We are always talking about AIDS but literally there is nothing much been done practically for these patients.

In Khammam district alone the unofficial reports says that there are five thousand AIDS patients. I was talking about the situation in district headquarter hospitals. But a few months back the District Collector, Nalgonda referred a woman patient to NIMS and she was literally on the street for many days. Ultimately, the Women and Child Welfare Department came to her rescue. This is the attitute of all the Government Hospitals.

Let the State Government spell out and create some sort of a cell, a sort of quarantine cell in all the district headquarter hospitals, more particularly in Hyderabad where AIDS patients can be treated or can be handled. The Doctors always try to shun handling of AIDS patients because there is a sort of stigma attached to such patients. Since the Government has initiated this matter as a serious subject, let the Government create separate cells of quarantine pattern, atleast in district headquarter hospitals. The Government should also take up this issue on the lines of T.B. or Cancer patients. Let the Government spell out its policy.

*డా. జి.కుతూహలమ్మ: అధ్యక్షా, సమాజంలో ఏ కష్టం వచ్చినా కూడా మహిళలే బాదితులు అవుతున్నారు. ఈ నాటి నుండే కాకుండా పురాణ కాలం నుంచి ఏ విషయం వచ్చినా సమాజంలో జరిగే ప్రతి చర్యకు కూడా మహిళలే గురిఅవుతున్నారు. కొన్ని చోట్ల మహిళలే కారకులూ అవుతున్నారు. ఈనాటి చర్చాంశమైన ఎక్వైడ్ ఇమ్యునో డిఫిసియన్సీ సిండ్రోమ్ డిసీజ్ అని ఎయిడ్స్‌కు నిర్వచనం అట్లా వుంటే ఈరోజు ఆల్ ఇండియా డిసీజ్ సిండ్రోమ్ అని చెప్పుకొనే విధంగా తయారు అయినది. ఎయిడ్స్ వ్యాధి, దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా ఈ వ్యాధి గురించి భయపడుతున్నారు. మానవాళిని నాశనం చేసే వ్యాధి ఎయిడ్స్ అని ఐక్యరాజ్యసమితి పేర్కొంది . మన రాష్ట్రంలో తీసుకుంటే అనేక రంగాలలలో ముందుకు పోవలసి వుండగా ఎయిడ్స్ మాత్రం మహమ్మారిలాగా వ్యాపించి మానవాళిని నాశనం చేసే ఈ ఎయిడ్స్ వ్యాధి రెండవ స్థానానికి వచ్చింది. దక్షిణ ఆంధ్ర ప్రాంతం అయిన చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు బార్డర్‌గా వున్నది. పిలిగ్రిమ్ సెంటర్ తిరుపతికి వివిధ జిల్లాల నుంచే కాకుండా, అనేక రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా ప్రజానీకం వస్తావుంటారు. ఈ వ్యాధి ఇతర ప్రాంతాల నుంచి మా చిత్తూరు జిల్లా వాసులకు వ్యాపిస్తావున్నది. ఇది ఎప్పుడు వచ్చిందో ఎట్లా వచ్చిందో ఇంతకు ముందు సభ్యులు మాట్లాడినారు. నేను కొన్ని సూచనలు మాత్రమే చేయదల్చుకున్నాను. జనాభాలో సగ భాగం మహిళలు ఉన్నారు. ఈ వ్యాధి గురించి తీసుకొంటే ఎక్కువ మంది మహిళలే దీనికి బాధితులు అవుతున్నారు. ముఖ్యంగా బలహీనవర్గాలు, పేద వర్గాలకు చెందిన ప్రజానీకంలో ఈ వ్యాధి వ్యాపించి ఉన్నది. దీనికి కారణం పేదరికమే. ఈ పేదరికం రూపు మాపనదే ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించలేము. ఇంతకు ముందు సమాజంలో అసూయకు మందులేదని చెప్తూ ఉండే వాళ్లు. ఇప్పుడు చూస్తే ఎయిడ్స్ మందు లేని వ్యాధి అని చెప్పే పరిస్థితి వచ్చింది . దీనికి మందు లేదు. ప్రివెన్షన్ ఈజీ బెటర్ ద్యాన్ క్యూర్ అని ఒక సూక్తి వుంది. ఇప్పుడు ఆ సూక్తి దీనికి సరిగ్గా సరిపోతుంది. కాబట్టి పేదరికాన్ని నిర్మూలన చేసి మహిళలకు విద్యా రంగంలో అన్నీ రాయితీలు ఇచ్చి ఎక్కువ మంది మహిళలు విద్యావంతులు అయ్యే విధంగా తీర్చిదిద్దాలి. మహిళలో చైతన్యం వస్తేనే మానవాళి అభివృద్ది చెందుతుంది. అందువల్ల మహిళలను జాగృతి పరచవలసిన అవసరం వుంది.
మ.1.30

వైద్య రంగం విషయమై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. ప్రభుత్వం వైద్య సాంకేతిక పరిజ్ఞానం విషయంలో డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్ట్‌లు, విలేజ్ వర్కర్లకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించిందని నేను పత్రికలద్వారా తెలుసుకున్నాను. అది ఎంతైనా అవసరం. ప్రత్యేకించి ఎక్కువమంది వైద్యులకు ఇటువంటి శిక్షణ ఇప్పించి వారిని సాంకేతిక నిపుణులుగా తయారుచేయాలి. ''కుటుంబ సంక్షేమానికి ఒకరిద్దరు పిల్లలు ముద్దు '' అంటారు. డాక్టర్లు, ప్రైవేట్ ప్రాక్టీషనర్లు మరియు సంబంధిత వృత్తి చేసేవారు రోగులకు చెప్పాల్సిన విషయం మరొకటి ఉంది. ఎయిడ్స్ ఎక్కువగా రక్త మార్పిడి ద్వారా, సూదుల ద్వారా, ఇంజక్షన్ల ద్వారా వస్తోంది. కాని రోగులలో ఒక అపోహ ఉన్నది. ఎవరైనా ఒక రోగి డాక్టరువద్దకు వెళ్లినట్లయితే, డాక్టరు సూదిమందు వేయకపోతే, ఆ డాక్టరుకు సరిగా వైద్యం రాదు, సూదిమందు వేయలేదు, మాత్రలు మాత్రమే వ్రాశారని అంటూంటారు. కాన అలాంటి అపోహ వీడనాడేటట్లు''ప్రాణాంతకమైన సూదిమందు వద్దు, మాత్రలే ముద్దు'' అనే నినాదాన్ని ప్రవేశపెట్టినట్లయితే ఈ ఎయిడ్స్‌ను ఒక స్థాయిలో అరికట్టటానికి దోహదంచేస్తుంది. రక్తపరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణంలో, నాన్‌సెప్టిక్ ప్రికాషన్స్‌తో బ్లడ్ ట్రాన్స్‌మిట్ చేసే విధానాన్ని మెరుగుపరచాలి. రోగగ్రస్తులను కూడా మానవతా దృక్పథంతో చూడాలని వైద్య సిబ్బందికి సూచిస్తున్నాను. సెక్స్ వర్కర్స్ కూడా దారిద్ర్యంవల్ల, డబ్బుకు ప్రలోభపడి ఈ వృత్తిలోనికి వచ్చినవారే. అది చాలా నీచమైన వృత్తి అని, తమకుతామే కాలిపోతూ జనావళి ప్రాణం హరించే జబ్బుకు తాము రిజర్వాయర్‌లుగా పనిచేస్తున్నామనే విషయం వారు గ్రహించేట్లు చేయాలి. మహిళా సాధికారిక సంవత్సరంగా ఈ సంవత్సరాన్ని ప్రకటించారు కాబట్టి మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేవిధంగా, వారికి ఉపాధి కల్పించేవిధంగా వృత్తి శిక్షణ ఇచ్చేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

డా. డి. శివరాం: చాలా ముఖ్యమైన విషయాన్ని ఈ సభలో ప్రస్తావించటానికి నాకు అనుమతి ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు. క్రొత్తగా చెప్పనవసరం లేదు, ఎయిడ్స్ అనే వ్యాధి ఏ ప్రపోర్షన్‌లో ప్రపంచంలో ఉన్నదో చూస్తే చాలా బాధ వేస్తోంది. దీనిని ప్రజలందరి దృష్టికీ తీసుకువచ్చి ఈ తప్పుకు ట్రీట్‌మెంట్ లేదనే విషయాన్ని తెలియచెప్పాలి. ఎక్కువగా పబ్లిసిటీ చేసి ప్రజలందరికీ అవగాహన కలిగేవిధంగా చేయవలసిన బాధ్యత మానవ సమాజం మీద, ముఖ్యంగా ప్రభుత్వాల మీద ఉందనే విషయం మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రివెన్షన్ విషయానికి వస్తే ఈ జబ్బుకు పూర్తిస్థాయి ట్రీట్‌మెంట్ ప్రస్తుతం వరకు లేదు. ట్రీట్‌మెంట్ కొరకు ఎన్నో రకాల రీసెర్చ్ జరుగుతోంది. అల్లోపతి, హోమియోపతి, ఆయుర్వేదిక్ రీసెర్చ్ జరుగుతున్నది. ఈ జబ్బుకు మందు వచ్చేవరకు ప్రివెన్షన్‌పైన కాన్సన్‌ట్రేట్ చేయవలసిన అవసరం ఉన్నది. గత రెండు, మూడేళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వం "break your silence" అనే ఒక మంచి విధానాన్ని తీసుకువచ్చింది. సామాజికంగా ఈ వ్యాధి ఒక శాపంగా అవుతుంది. పురాతన ఆచారాలవల్ల, మూఢాచారాలవల్ల మనం పబ్లిక్‌గా మాట్లాడుకోలేని పరిస్థితి ఈనాడు ఉన్నది. దానిని బ్రేక్‌చేసి ఈ జబ్బు ఈవిధంగా ఉన్నదని తెలియచెప్పి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఇటువంటి అవగాహనను ప్రజాబాహుళ్యంలో కలిగించగలిగితే మనం ఈ వ్యాధి తీవ్రతను కొంతవరకు తగ్గించవచ్చు. సోదర శాసనసభ్యులు చాలా విషయాలను ప్రస్తావించారు. వాటిని రిపీట్ చేయకుండా కొన్ని క్రొత్త విషయాలను తమ దృష్టికి తీసుకురాదలచాను. హై రిస్క్ పాపులేషన్‌ను ఈ ఇస్యూనుండి డైవర్ట్ చేయాలి. 85% నుండి 90% వరకు ఈ జబ్బు sexual transmission వల్ల వస్తోంది. దీనిని మొదటగా ప్రివెంట్ చేయాలి.

Highly targetted groups కొన్ని ఉన్నాయి. ట్రక్ డ్రైవర్స్ , లేబర్ మొదలైన వారి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కండోమ్స్ వాడేట్లు చేయటం, ఇతరములైన ఎంటర్‌టైన్‌మెంట్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయటంవల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. వేరే ఎంటర్‌టైన్‌మెంట్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేసి ప్రజలను డైవర్ట్ చేయగలిగితే వారు దీనినుండి ఎంతో కొంత దూరం కావటానికి అవకాశం ఉంది. 85% నుండి 90% వరకు ఈ జబ్బు sexual transmission వల్లకాగా మిగిలిన 10% నుండి 15% other means of transmissionవల్ల వస్తోంది. నీడిల్స్‌వల్ల, ఇంజక్షన్స్‌వల్ల, బ్లడ్ ట్రాన్స్‌మిషన్‌వల్ల మరికొన్ని ఇతర మార్గాలద్వారా కూడా ఇది వచ్చే అవకాశం ఉన్నది. దీనిని కంట్రోల్ చేయడం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. డిస్పోజబుల్ నీడిల్స్ మరలా వాడుతున్నారు. Comprehensive ban has to be put on it. గవర్నమెంట్ హాస్పటల్స్‌కు కొన్ని కమిటీలు పరిశీలనార్థం వెళితే డిస్పోజబుల్ నీడిల్స్ మరలా వాడుకునే పరిస్థితి కన్పిస్తోంది. ఒకసారి వాడిన డిస్పోజబుల్ నీడిల్స్‌ను డిస్పోజ్ చేసే కార్యక్రమాన్ని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో చేపట్టాలి. బ్లడ్‌బ్యాంక్స్ విషయానికొస్తే గవర్నమెంట్ బ్లడ్‌బ్యాంక్స్‌లో కూడా సరైన వసతులు, క్లీన్‌లీనెస్ లేకపోవటంవల్ల , కొన్నికొన్ని అత్యవసర సమయాల్లో చేయాల్సిన టెస్ట్‌లన్నీ చేయకపోవటంవల్ల ఈ బ్లడ్‌బ్యాంక్స్‌లనుండి వచ్చే బ్లడ్‌ద్వారా కూడా ఈ జబ్బు వస్తోంది. నూటికి నూరు శాతం జాగ్రత్తలు తీసుకోవటంవల్ల ఈవిధంగా ఈ జబ్బు రాకుండా ఆపవచ్చును. గవర్నమెంట్ బ్లడ్‌బ్యాంక్‌లలోనే పరిస్థితులు సక్రమంగా లేకుంటే ధనం కోసం, లాభం కోసం పనిచేసే ప్రైవేట్ బ్లడ్‌బ్యాంకులు సరిగా ఉంటాయని భావించలేము. లైసెన్స్ లేకుండా రన్ చేస్తున్న బ్లడ్‌బ్యాంక్స్‌ను కంట్రోల్ చేయవలసిన అవసరం ఉన్నది. ప్రైవేట్ భాగస్వామ్యంలో బ్లడ్‌బ్యాంక్స్ అనుమతి ఇవ్వటం పూర్తిగా నిలిపివేయబోతున్నారు, మంచి పరిణామం. అన్‌అఫిషియల్‌గా కొన్ని ఆసుపత్రుల్లో బ్లడ్ తీసుకుంటున్నారు. ఇటువంటి కార్యక్రమాలను పూర్తిగా బ్యాన్ చేయవలసిన అవసరం ఉన్నది. మరొక విషయం ఏమంటే హెచ్.ఐ.వి. వైరస్ టెస్ట్ జిల్లా హెడ్‌క్వార్టర్లలో మాత్రమే ఉంటున్నాయి. మన రాష్ట్రంలో 80% జనాభా రూరల్ ఏరియాస్‌లో ఉంటున్నారు. కనుక ప్రతి ఏరియా ఆసుపత్రిలో ఈ టెస్టింగ్ సౌకర్యాన్ని కల్పించాలి. అసలు చిన్నచిన్న పి.హెచ్.సి.లలో కూడా ఈ టెస్ట్ చేసే అవకాశం ఉండాలి. లేదంటే కనీసం వారిదగ్గరలో ఉన్న ఆసుపత్రిలో ఈ సౌకర్యం కల్పించినచో టెస్టింగ్ కోసం అక్కడకు పంపించే అవకాశం ఉంటుంది.

మ.1.40

అధ్యక్షా, మేము 1991లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు పేషంట్లకు జనరల్ సర్జరీ చేసినప్పుడంతా ఈ హెచ్.ఐ.వి.టెస్ట్ కూడా చేయడం మొదలయింది. ఆ విధంగా చేసినప్పుడు అందులో దాదాపు ఒక శాతం హెచ్.ఐ.వి. పాజిటివ్ రావడం జరిగింది. ఆ కేసుల విషయంలో ఏమి చేయాలన్న విషయం మాకు అప్పుడు అర్థం కాలేదు. ఆ సందర్భంలో 1992-93లో ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ఐ.పి.ఎమ్.డైరెక్టర్ ఛైర్మన్‌గా ఒక ప్రోటోకాల్‌ను ఏర్పాటు చేసింది. వారు టెస్టులు చేసి మందులు కూడా చెప్పారు. కాని అటువంటి పేషంట్ల యొక్క సైకలాజికల్, సోషలాజికల్ పరిస్థితి ఏమిటన్నది కూడా ఆలోచించవలసినఅవసరం ఏర్పడింది. ఎందుకంటే అటువంటి పేషంట్లలో సైకలాజికల్, సోషలాజికల్ సిగ్మా ఒకటి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితి నుండి వారిని బయటపడేసే మార్గాలు ఆలోచించవలసిన అవసరం కూడా ఈ సమాజం మీద కానివ్వండి, ప్రభుత్వం మీద కానివ్వండి ఉంటుంది. ఈసైకలాజికల్, సోషలాజికల్ సిగ్మా ప్రభావం ఏవిధంగా ఉంటుందో నేను ఒక ఉదాహరణ చెబుతాను. మా నియోజకవర్గంలో టంగుటూరు అనే గ్రామం ఒకటి ఉంది. ఆ గ్రామంలో కొత్తగా పెళ్లైన జంట ఒకటి ఉండేది. వాళ్లకు ఎయిడ్స్ సోకిందని తెలిసిన వెంటనే పెళ్లై మూడు నెలలైనా కాకముందే ఆత్మహత్య చేసుకున్నారు. కాబట్టి ఈ ఎయిడ్స్ కేసులు డయాగ్నైజ్ అయిన తరువాత వాళ్లలో ఇటువంటి సైకలాజికల్, సోషలాజికల్ సిగ్మా నుండి దూరం చేయడానికి ఫ్యామిలీ కౌన్సెలింగ్‌ద్వారా వారికి సరియైన పద్ధతులలో నిపుణులతో వారిలో అటువంటి భావాలను తొలగించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ఈ జెనటిక్ డిసీజ్‌లు వస్తే క్యూర్ అయిన తరువాత కూడా వారిలో ఎటువంటి భయాందోళనలు, ఇతర ప్రాబ్లమ్స్ రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అందుకు అవసరమయితే స్వచ్ఛంద సంస్థలు, ఇతర ధార్మిక సంస్థల తోడ్పాటు కూడా తీసుకోవలసిన అవసరముంది. ముఖ్యంగా తల్లి నుండి పసి బిడ్డకు ట్రాన్స్మిట్ అయ్యేటటువంటి ఈ ఎయిడ్స్ లాంటివ్యాధుల పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ నాడు ఏ జబ్బుకూడా క్యూరబుల్ కానిది లేదు. ఒకప్పుడు క్షయ వ్యాధి లాంటివి క్యూరబుల్ కాదు. కాని ఇప్పుడు విజ్ఞాన శాస్త్రం విస్తృతంగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో మందులకు తగ్గని జబ్బులు లేవు. అయితే ఈ రీసర్చ్ అనేది ఎప్పటికప్పుడువిస్తృత ప్రాతిపదికన నిరంతరంగా కొనసాగే ప్రక్రియ కాబట్టి ఈ రీసర్చ్‌కు అధిక డబ్బును కేటాయించవలసిన అవసరముంది. ఇంతకుమునుపు ఒక గౌ.సభ్యులు కూడా చెప్పారు. మనం దేనినీ తేలికగా తీసుకోకూడదు. ఏవరైనా సరే ఏదైనా జబ్బును క్యూర్ చేస్తామన్నప్పుడు ప్రభుత్వం ముందుకొచ్చి అటువంటి వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. .001 శాతం అవకాశమున్నప్పటికీ అటువంటి వాటి మీద ఎక్కువ రీసర్చ్ చేయించి పరిష్కారం కనుగొనగలిగినట్లయితే మానవాళికి ఉపయోగపడే అవకాశముంది కాబట్టి ఎంత డబ్బయినా సరే ఈ రీసర్చ్ విషయంలో ఖర్చు చేయవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాకుండా వీటన్నింటిని దృ ష్టిలో పెట్టుకొని సైకలాజికల్ అసెస్మెంట్‌ను కూడా కొనసాగిస్తూ అటువంటి బాధితులకు తగిన కౌన్సెలింగ్ కూడా చేసి అటువంటి వారు జన బాహుళ్యానికి దూరంగా ఉండవలసిన అవసరం లేదు,ఈ వ్యాధి వల్ల వెంటనే వచ్చే ప్రమాదం కూడా ఏమీ లేదు,ఎటువంటి సంకోచం లేకుండా ఈ సమాజంలో సంచరించవచ్చు జనబాహుళ్యంతో మామూలుగానే కలిసి తిరగవచ్చనే ఫీలింగ్‌ను కూడా వాళ్లలో క్రియేట్ చేస్తూ వారిలో ఆత్మన్యూనతా భావాన్ని తొలగించడంలో కృషి చేయవలసిన బాధ్యత మనందరి పైనా ఉందని మనవిచేస్తున్నాను. ఇందుకు ఒక ఉదాహరణ మీకు తెలియజేస్తాను. యు.ఎస్.ఎ.లో ఒక ఫేమస్ బాస్కెట్ బాల్ ప్లేయర్ మైకేల్ జోడాన్ అనే వ్యక్తికి 1995-96లో ఎయిడ్స్ సోకినట్లు పేపర్లలో వచ్చింది. అటువంటి వ్యక్తి ఈ రోజు వరకు కూడా జీవించి ఉండడమే కాక హయ్యస్ట్ లెవెల్ కాంపిటీషన్లలో కూడా పాల్గొంటున్నాడు. ఇలాంటి ఉదాహరణలను ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో విస్తృ తంగా ప్రచారం చేసి వారిలో కూడా ఆత్మవిశ్వాసాన్ని కల్పించవలసిన బాధ్యత మన మీద ఉంది. ప్రభుత్వం ఇటువంటి వాటి విషయంలో వెనక్కు పోకుండా ఇలాంటి వాటి కోసం ఎక్కువ ఫండ్స్ కేటాయించాలి. రీసర్చ్ విషయంలో కాని, ట్రీట్‌మెంట్ విషయంలో కాని ఎయిడ్స్ బాధితులను ఆదుకోడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందనే సందేశానికి బహుళ ప్రచారం కల్పించవలసిన బాధ్యత కూడా మనందరి మీద ఉంది. ఈ సభలో అన్ని పార్టీల వారు కలిపి మొత్తం 23 మందో లేక 24 మంది శాసనసభ్యులు డాక్టర్లున్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సంబంధించి ప్రభుత్వం నిర్వహించే క్యాంపెయిన్ లేదా ప్రోగ్రామ్‌కు ఈడాక్టర్లయిన శాసన సభ్యుల సేవలు కూడా వినియోగించుకునే విషయాన్ని పరిశీలించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, అందరికీ ధన్యవాదాలు. మూడు రోజుల నుండి 304 క్రింద ఈ సబ్జెక్ట్ చర్చకు పెట్టడం, చర్చ జరగకుండా పోస్ట్‌పోన్ కావడం జరుగుతున్నది. ఈ సబ్జెక్ట్ ఎట్టకేలకు ఈ రోజున చర్చకు రావడం చాలా ఆనందగా ఉంది. ఈ సబ్జెక్ట్‌పై ఇంతవరకు డా.ఉమ, డా.లక్ష్మణ్, గాడ్‌ఫ్రే, డా.సుధాకర రావు, డా.రవీంద్రనాథరెడ్డి, యూనస్ సుల్తాన్, డా. కుతూహలమ్మ, డా. డి. శివరాం తదితరులు మాట్లాడుతూ చాలా చక్కటి మెసేజస్ ఈ హౌస్‌ద్వారా ప్రభుత్వానికి ఇవ్వటం జరిగింది. ఈ హెచ్.ఐ.వి. ఎయిడ్స్ గురించి ప్రజలలో విరివిగా అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. దాని కోసం ఈనాడు నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు కూడా ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఈ వ్యాధి వ్యాప్తి గురించి నివారణ చర్యల గురించి అపీల్ చేయవలసిన అవసరముంది.

అధ్యక్షా, మనందరికీ తెలుసు.ఈ హెచ్.ఐ.వి. ఎయిడ్స్ అనేది ఇన్‌ఫెక్షన్ ద్వారా సంక్రమిస్తుంది. ఇండివిడ్యువల్ నుండి సెమెన్ ద్వారా వెజైనల్ ఫ్లూయిడ్స్‌ద్వారా 70% వ్యాప్తి చెందుతుంది. కొంత హోమో సెక్స్ ద్వారా కూడా వ్యాప్తిచెందే అవకాశం ఉంది. ఇంజక్షన్లు తదితరములైనవి స్టెరిలైజ్ చేయకుండా, సరిగా శుభ్రం చేయకుండా వాడటం ద్వారా, అదేవిధంగా బ్లడ్‌ను కూడా సరిగా క్లీన్ చేయకుండా ఎక్కించటంవలన ఈ వ్యాధి ఒకరినుండి మరొకరికి సంక్రమించటానికి అవకాశం ఉన్నది. ఈ హెచ్.ఐ.వి. తల్లినుండి బిడ్డకు కూడా సంక్రమిస్తుంది. ముఖ్యంగా ఈ వ్యాధి ఏవిధంగా రాదు అనేది ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. అదేమంటే ఆర్డినరీ సోషల్ కాంటాక్ట్స్ ద్వారా అంటే షేకింగ్ ఆఫ్ హ్యాండ్స్, టాయిలెట్స్ వాడటం ద్వారా, ఒకే బస్సులో జర్నీ చేయడం ద్వారా, ఒకే చోట కలిసి భోజనం చెయ్యడం ద్వారా కాని మరియు ఇన్‌సెక్టిసైడ్స్ ద్వారా, మస్కిటోస్ ద్వారా ఇది వ్యాప్తి చెందదు. ఈ వ్యాధి బాధితులను దూరంగా ఉంచకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ వ్యాధిగ్రస్తులలో ఉన్న భయాందోళనలను తొలగించవలసిన బాధ్యత ప్రతిఒక్కరి మీద ఉంది. ఈ హెచ్.ఐ.వి. ఎయిడ్స్ అనేది ఎక్కువగా హైరిస్క్ గ్రూప్ అయిన ట్రక్ డ్రైవర్స్, సెక్స్ వర్కర్స్ ద్వారా సంక్రమిస్తున్నది. ఎస్.టి.డి.అయినటువంటి గనేరియా, సిఫిలిస్ జన్‌ట్రాల్ ట్రాక్స్‌నుండి అల్సర్స్ రావటంవల్ల, స్క్రాచెస్‌వల్లగాని, సెక్సువల్లీ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్ ఉన్న వారివద్దకు వెళ్లటంవల్లగాని ఇది ట్రాన్స్‌మిట్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నది.

మ 1.50

Sexually Transmitted Disease తో బాధ పడుతున్న రోగులు వెంటనే వైద్యం చేసుకుంటే దాన్ని కొంత వరకు స్ప్రెడ్ కాకుండా ఆపవచ్చు. ప్రెగ్నెన్సీ సమయంలో గాని, during labour time గాని డెలివరీ తర్వాత బేబీ తల్లి నుంచి బ్రెస్ట్ మిల్క్ తీసుకున్నపుడ ు గాని ఈ వ్యాధి బేబీకి వచ్చే అవకాశం వుంది. Mother నుండి child కు ట్రాన్స్‌మిట్ కాకుండా ప్రివెంట్ చేయడానికి ఒక డ్రగ్ వచ్చింది, ఆ డ్రగ్ కాస్ట్‌లీ అయినప్పటికీ దాని గురించి ఆలోచిస్తున్నాము.

రాష్ట్రంలో వున్నటువంటి 146 బ్లడ్ బ్యాంకుల్లో 46 గవర్నమెంటు బ్లడ్ బ్యాంక్స్, బయట మరో వంద వున్నాయి. బ్లడ్‌ను సేఫ్టీగా, సరిగా స్క్రీనింగ్ చేయడం లేదని ఆరు ప్రైవేటు బ్లడ్ బ్యాంకుల లైసెన్సులను క్యాన్సిల్ చేయడం, అదే విధంగా అయిదుగురిని ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. ఇంతకుముందే గౌరవ సభ్యులు శివరామ్ గారు మాట్లాడుతూ, కొన్ని బ్లడ్ బ్యాంకుల వాళ్లు ఎటువంటి లైసెన్సు లేకుండా ఇల్లీగల్‌గా బ్లడ్‌ను డ్రా చేస్తున్నారు, అటువంటి వారిని ఆపుజేయాలని కోరారు. వారు చెప్పినట్లుగా అక్కడక్కడ ఈ విధంగా జరుగుతున్న విషయం వాస్తవమే. దీని విషయంలో డాక్టర్స్ కమ్యూనిటీకి ఒక అప్పీల్ చేస్తున్నాను. ఎంత ఎమర్జెన్సీ వున్నా, హెచ్ఐవి ను దృష్టిలో వుంచుకుని, బ్లడ్ సరిగా స్క్రీనింగ్ చేయబడిందా లేదా అనే విషయాన్ని నిర్ధారణ చేసుకున్న తర్వాతే దాన్ని ట్రాన్స్‌ఫ్యూజ్ చేయాలని, ఆవిధంగా చేయని వారిపై చర్యలు తీసుకోవలసి వుంటుందని మనవి చేస్తున్నాను.

ఈ ఎయిడ్స్‌ను కంట్రోల్ చేయవలసిన బాధ్యత అందరి మీదా వుంది. ఇది ఒక్క పేద వారికి, ఒక మతం వారికి అని కాకుండా అందరికీ సమానంగా ట్రాన్స్‌మిట్ అవుతోంది. ఈ డిసీజ్‌కు సంబంధించి vulnerable group ఎవరంటే ముఖ్యంగా 15 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయస్సు గలవారు. ఈ age group లో వున్న వారికి ఈ డిసీజ్ ఎక్కుగా వస్తోంది. మన రాష్ట్రంలో 3.5లక్షల ఎయిడ్స్ బాధితులలో 3.4శాతం మంది below 14years వాళ్లు, 14 నుంచి 49 ఏళ్ల వయసు గల వారు 18శాతం మంది, above 50 years 9.4శాతం వున్నారు. 87శాతం మంది 15 నుంచి 40 సంవత్సరాల మధ్యగల వారున్నారు. This is productive age. కుటుంబం మొత్తం కూడా వీరి సంపాదన మీదే ఆధారపడి వుంటుంది. దేశ భవిష్యత్తుగాని, రాష్ట్ర భవిష్యత్తు గాని ఈ age group మీదే ఆధారపడి వుంటుంది. కావున ఈ age group ను మనం ప్రొటెక్ట్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. భారతదేశానికి చెందిన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మొదలైన దక్షిణ రాష్ట్రాలలో, అలేగా ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్ మరియు నాగాలాండ్‌లలో, సౌత్ ఈస్ ఏసియన్ దేశాలైన మియాన్మార్, థాయిలాండ్‌లలో ఈ వ్యాధి అత్యధికంగా వుంది. థాయిలాండ్‌లో ఈ డిసీజ్ విపరీతంగా స్ప్రెడ్ అయినప్పటికీ నూటికి నూరు శాతం కండోమ్స్ యూజ్ చేయడం వల్ల దాన్ని రెండు శాతానికి కంట్రోల్ చేయగలిగారు. మన రాష్ట్రంలో కూడా ఈ ఎయిడ్స్‌ను కంట్రోల్ చేయడానికి రేషన్ షాపుల ద్వారా కండోమ్స్ అందరికీ అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటున్నాం .

ముఖ్యంగా migrating labour ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళుతుంటారు. వీళ్లు ఒక్కొక్కసారి families కు చాలా దూరంగా వుంటారు. ఇటువంటి వాళ్లు కూడా తప్పకుండా కండోములను ఉపయోగించ వలసిన అవసరం ఎంతైనా వుంది. ఈనాడు కాంబోడియాలో కూడా థాయిలాండ్ వారిలాగేనే కండోమ్స్ వాడకం, ఉపయోగం గురించి విస్రృత ప్రచారం చేయడం వల్ల AIDS ను below 2% కు తగ్గించగలిగారు. తమిళనాడులో కూడా ఇదే విధంగా కండోముల వాడకం గురించి ప్రజలకు తెలియవచ్చేలా చర్యలు తీసుకోవడం వల్ల వాళ్లు కూడా చాలా వరకు దీన్ని కంట్రోలు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో కూడా Awareness Programmes ను టేకప్ చేస్తున్నాం . మన ముఖ్యమంత్రిగారు కూడా '' Break the silence - Talk about the AIDS'' - నిశబ్దాన్ని ఛేదించండి – ఎయిడ్స్ గురించి చర్చించండని స్లోగన్ ఇవ్వడం జరిగింది. ఏ మీటింగు జరిగినా దాంట్లో ఈ ఎయిడ్స్ గురించి మాట్లాడడం జరుగుతోంది. ప్రతి ఒక్కరూ ఏ మీటింగులో పాల్గొన్నా ఖచ్చితంగా ఎయిడ్స్ గురించి చర్చించుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ఎయిడ్స్ వ్యాధికి సంభంధించి స్టడీ టూర్‌లో నేను ఉగాండా కు వెళ్లాను. అక్కడ కొన్ని గ్రామాలలో చాలా హృదయవిదారకమైన సంఘటనలను చూశాం . 15-50 సంవత్సరాల మధ్య వున్న వాళ్లలో ఒక్కరు కూడా బ్రతికి వుండని గ్రామాలు ఎన్నో వున్నాయి. ఈనాడు ఆ దేశంలో పరిస్థితి చాలా భయంకరంగా వుంది. కొన్ని కుంటుంబాలలో పెద్దలందరూ చనిపోతే 9-10 years old child is the head of the family. కావున ఎయిడ్స్ మూలంగా పరిస్థితులు ఎంత భయంకరంగా మారుతాయో ప్రజలకు తెలియజెప్పవలసిన అవసరం వుంది. ఈనాడు మనం మన పిల్లలతో సెక్స్ గురించి మాట్లాడడానికి మొహమాట పడుతున్నాం . ఇందులో సిగ్గుపడవలసిన, మొహమాట పడవలసిన అవసరమేమీ లేదు, సెక్స్ అంటే ఏమిటి, ఎయిడ్స్ ఏవిధంగా ట్రాన్స్‌మిట్ అవుతుంది, డ్రగ్స్ వల్ల ఎటువంటి ప్రమాదాలు వస్తాయి, ట్రాన్స్‌విషన్ డిసీజెస్ ఏవిధంగా వస్తాయి అనే విషయాల గురించి పిల్లలతో ప్రతి ఇంట్లో చర్చ జరుపవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ ఎయిడ్స్ అన్నది చాప క్రింద నీరులా పూర్తిగా వ్యాప్తి చెందిన తర్వాత ఆలోచన చేస్తే ఉపయోగమేమీ వుండదు. ఆఫ్రికన్ కంట్రీస్‌లో పది సంవత్సరాల పాటు దీనికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 30శాతం పాప్యులేషన్‌కు హెచ్ఐవి సోకింది. దీనికి క్యూర్ లేదు. ఎలాంటి ట్రీట్‌మెంటు లేదు. కొన్ని దేశాలలో life expectancy 30-35 సంవత్సరాలకు పడిపోయిందంటే ఇది ఎంత భయంకరమైనదో అర్థం చేసుకోవాలి.

మన రాష్ట్రంలో health awareness camps కోసం ప్రభుత్వపరంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఎయిడ్స్ దుష్ఫలితాలను ప్రివెంట్ చేయడానికి సినిమా యాక్టర్స్ ద్వారా, స్పోర్ట్స్ మెన్ ద్వారా, ఆడియో, వీడియోల ద్వారా ప్రచారం విరివిగా చేయడం జరుగుతోంది. నేషనల్ హైవే 5, 7 లమీద తరచుగా వెళ్లే ట్రక్ డ్రైవర్స్‌లో ఎవేర్‌నెస్ తీసుకరావడానికి ఎన్.జి.ఓలను అదే పని మీద పెట్టాం . ట్రక్ డ్రైవర్స్‌తో మాట్లాడడం, ఎయిడ్స్ ఏవిధంగా వస్తుందనే విషయం గురించి వారికి తెలియజేయడం జరుగుతోంది. అదే గాకుండా సెక్స్ వర్కర్స్ దగ్గరకు ఎన్‌జీఓ లు వెళ్లి వాళ్లతో మీటింగులు పెట్టి వాళ్లలో ఈ డిసీజ్ గురించి ఎవేర్‌నెస్ తీసుకరావడం జరుగుతోంది . మన దేశంలోని కలకత్తాలో సోనాలిగట్టి అనే రెడ్ లైట్ ఏరియా ఒకటి వుంది. అక్కడ వుండే సెక్స్ వర్కర్స్ అంతా ఒక యూనియన్‌గా ఏర్పడి విటులు నూటికి నూరు శాతం కండోములు వాడేలా చేస్తున్నారు. ఎవరైనా కండోములు వాడకుండా బలవంతం చేస్తే వారిని తిరస్కరించి, కండోములు వాడేలా చేస్తున్నారు.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: మంత్రిగారు రెడ్ లైట్ ఏరియా ఎక్స్‌పీరియన్స్ గురించి చెబుతున్నారు. ఎప్పుడు విజిట్ చేశారో చెప్పాలని కోరుతున్నాను.

DR. N. JANARDHAN REDDY: I am appealing to my doctor friends Y. S. Rajashekhar Reddy and M.V. Mysoora Reddy…నేను ఎంతో బాధతో ఈ ఎయిడ్స్ దుష్ఫలితాల గురించి చెబుతున్నాను. ఈ విషయాలను చెప్పడానికి ఈ రాష్ట్ర వైద్యశాఖా మంత్రిగా నేను సిగ్గుపడవలసిన అవసరం లేదు. . Being the Minister concerned in the Government, I have to discuss about it. I have to discuss about it as to how AIDS is transmitting. I have also to discuss about the safer sex. I don't know why Dr. M.V. Mysoora Reddy is unnecessarily obstructing me.

మ. 2.00

రెడ్‌లైట్ ఏరియా గురించి పుస్తకాలలో చదివి తెలుసుకున్నాను. చిలకలూరి పేటలో అక్కడున్న సెక్స్ వర్కర్స్‌తో మాట్లాడాను. అది నా ధర్మం, నా డ్యూటీ. వేరే ప్రాంతాలకు కూడా వెళ్లి వస్తాను. మీరు రెడ్‌లైట్ ఏరియాకు వెళ్లినట్లయితే ఖచ్చితంగా కండోమ్ యూజ్ చేయండి.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి: మాకు వెళ్లవలసిన అవసరంలేదు. ఆయన శీలాన్ని నేను శంకించడం లేదు.

డా.ఎన్.జనార్థన్ రెడ్డి: సార్, మీరు బాధ పడితే క్షమించండి. నాకు అనాలని లేదు. మీరు జోక్ చేసినప్పుడు అనాలని అన్నాను. వాలంటరీ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్సు అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో 150 ప్లేసెస్‌లో పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ వరకు కొన్ని హాస్పిటల్సును సెలెక్ట్ చేసుకొని , మెడికల్ కాలేజిలకు వచ్చిన మదర్సును టెస్ట్ చేశాము. దానిలోని ఫిగర్సు ఒకసారి చదివి వినిపిస్తాను. నిమ్స్‌లో ఆగస్టు నుండి అక్టోబర్ 98 వరకు 400 కేసులు టెస్ట్ చేస్తే ఆరు కేసులు పాజిటివ్‌గా వచ్చాయి. అంటే 1.5 శాతం ఉంది. 1999లో ఆగస్టు నుండి అక్టోబరు వరకు జరిగిన సర్వేలో 400కేసులలో 2 పాజిటివ్ అంటే .5 శాతం వచ్చింది. 2000 లో ఆగస్టు నుండి అక్టోబర్ వరకు జరిగిన సర్వేలో 400 కేసులకు 8 పాజిటివ్‌గా 2 శాతం వచ్చింది. 2001లో 400 కేసులకు 2 పాజిటివ్‌గా అంటే .5 శాతం వచ్చింది. అదే విధంగా గుంటూరు మెడికల్ కాలేజీలో 1998మార్చి నుండి ఏప్రిల్ వరకు 400 కేసులలో 8 పాజిటివ్ అంటే 2 శాతం , ఆగస్టు నుండి అక్టోబర్ వరకు 400కేసులలో 11 పాజిటివ్‌గా 2.75 శాతంగా ఉంది, 1999లో ఆగస్టు నుండి అక్టోబర్‌లో 400కేసులలో 16 పాజిటివ్ 4శాతం, 2000లో ఆగస్టు నుండి అక్టోబరు వరకు 400కేసులలో 14 పాజిటివ్‌గా 3.5 శాతం, ఈ సంవత్సరం ఆగస్టు నుండి అక్టోబర్ వరకు 400 కేసులలో 21 పాజిటివ్ 5.25 శాతంగా ఉంది. దటీజ్ ది యాంటి నేటల్. ఇది ఎంత సీరియస్‌గా ఉందో అర్థం చేసుకోవాలి. అదే విధంగా రంగరాయ మెడికల్ కాలేజిలో 1998లో ఆగస్టు నుండి అక్టోబర్‌వరకు జరిగిన సర్వేలో 403 కేసులలో 8పాజిటివ్ అంటే 2 శాతం, 1999 ఆగస్టు నుండి అక్టోబర్ వరకు జరిగిన సర్వేలో 400 కేసులలో

8 పాజిటివ్ అంటే 2 శాతం , 2000లో ఆగస్టు నుండి అక్టోబర్ వరకు జరిగిన సర్వేలో 400 కేసులలో 8 పాజిటివ్ అంటే 2 శాతం , 2001లో ఆగస్టు నుండి అక్టోబర్ వరకు జరిగిన సర్వేలో 400 కేసులలో 16 పాజిటివ్ అంటే 4శాతం ఉన్నదని మనవి చేస్తున్నాను. కాకతీయ మెడికల్ కాలేజీలో పోయిన సంవత్సరం 400 కేసులకు 5 పాజిటివ్‌గా అంటే 1.25 శాతం, ఈ సంవత్సరం 400 కేసులకు 6 పాజిటివ్‌గా అంటే 1.5 శాతం, కర్నూలు మెడికల్ కాలేజిలో 400 కేసులకు 5 పాజిటివ్‌గా అంటే 1.25 శాతం, ఈ సంవత్సరం 400 కేసులకు 3 పాజిటివ్‌గా అంటే .75 శాతం, చిత్తూరు హెడ్ క్వార్టర్‌లో 400 కేసులకు 8 పాజిటివ్‌గా అంటే 2 శాతం, ఈ సంవత్సరం 400 కేసులకు 7 పాజిటివ్‌గా అంటే 1.75 శాతం, అనంతపూర్‌లో ఈ సంవత్సరంలో 400 కేసులకు 8 పాజిటివ్‌గా అంటే 2 శాతం, విజయనగరంలో 400 కేసులకు 5 పాజిటివ్‌గా అంటే 1.25 శాతం, ఆదిలాబాద్‌లో 400 కేసులకు 5 పాజిటివ్‌గా అంటే 1.25 శాతం ఉంది. ఈనాడు ఈస్ట్ గోదావరి జిల్లాలో అధికంగా నాటడల్ మదర్స్‌లో ఎక్కువగా రావడం జరిగింది. ఈ మదర్ టు ఛైల్డ్ ఏ విధంగా వస్తుందో యునిసెఫ్ ఆర్గనైజెషన్ ద్వారా గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, నయాపూల్‌లో ట్రయల్ ప్రాజెక్టు చేయడం జరిగింది. దాని రిపోర్టు రాలేదు. వచ్చిన తరువాత తెలియచేస్తాను. కెపాసిటీబిల్డింగు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి టీచింగ్ హాస్పిటల్సులో ఉన్న డాక్టర్లకు, ప్రైమరీ హెల్త్ సెంటర్సుకు, నర్సింగ్ సెంటర్సుకు ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ఆ విధంగా మనలను మనం రక్షించుకోవాలి. వెన్ వి ఆర్ ఇన్ ది ప్రొఫెషన్, వి హావ్ టు టేక్ ప్రివెంటివ్ మెజర్స్. యూత్ కోసం కాలేజిలలో ఉండే స్టూడెంట్సు ఎన్ఎస్ఎస్ వాలంటీర్సు , మహిళా మండళ్లు, డ్వాక్రా, సిఎమ్ఇవై సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లు అవేర్ నెస్ కోసం ఎన్నో చర్యలు చేపట్టడం జరుగుతుంది. 9 నుండి 10వ తరగతి స్టూడెంట్సు కోసం వచ్చే సంవత్సరం నుండి విద్యాభ్యాసాలలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌరవ సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. ఈ వ్యాధి వల్ల బాధ పడుతున్న వారి కోసం ఐదు కేర్ అండ్ సపోర్టింగ్ సెంటర్సు ప్రారంభించడం జరిగింది. అవసరమైతే మరిన్ని సెంటర్సును ఓపెన్ చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. అదే విధంగా ఫ్యామిలీ అవేర్‌నెస్ హెల్త్ కాంపెయిన్‌ను ఫిబ్రవరి ఫస్టు నుండి 15 నుండి 49 సంవత్సరాల ఏజ్ ఉన్న వారికి అవేర్‌నెస్ తీసుకురావడానికి ఈ కాంపెయిన్ చేపట్టడం జరుగుతుంది. నేను ఇప్పుడే ముఖ్యమంత్రిగారిని రెక్వెస్ట్ చేయడం జరిగింది. ఆల్ పొలిటికల్ పార్టీల లీడర్సుతో మీటింగ్ పెట్టడం ప్రభుత్వం యొక్క బాధ్యత. కాబట్టి ఇది మనందరి బాధ్యత. రెలిజియస్ సభలలో దీని గురించి చర్చ జరగాలి దీని గురించి అందరికి అవేర్‌నెస్ తీసుకురావాలి. ఆ విధంగా వారి సహకారాన్ని తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయమై అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంధని తెలియచేస్తున్నాను. ఇంటర్‌సెక్టరల్ కొలాబరేషన్ దీని కోసం పోలీసు, రైల్వేస్, వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, యూత్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ వారి సహకారంతో అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను చేపట్టడం జరుగుతుంది. వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే ఎవ్రీ ఇయర్ అక్టోబర్ ఫస్టుకు వస్తుంది. కాండిల్ లైట్ మూవ్‌మెంట్ ప్రతి సంవత్సరం మే మూడవ ఆదివారంలో ఉంటుంది. దానిలో అందరం పార్టిసిపేట్ చేయాలని కోరుతున్నాను. వరల్డ్ ఎయిడ్స్ డేను డిసెంబర్ 1న చాలా చక్కగా జరుపుకోవడం జరిగింది. ప్రతి ఒక కాలేజిలో దీని గురించి పార్టిసిపేషన్ జరగాలి. మనందరం కూడా ఈ రాష్ట్రంలో బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులము కాబట్టి మన జిల్లా లోపల , కాన్‌స్టిట్యుయెన్సీలలో, మండలాలలో, గ్రామాలలో ఎయిడ్స్ అవేర్‌నెస్ కోసం కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. 2వ తేది నుండి జరిగే జన్మభూమిలో మనందరం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవేర్‌నెస్ కార్యక్రమాలను తీసుకురావాలి.

మ. 2.10

ఈ నాడు మనందరికీ తెలుసు. గతంలో గ్యాస్ట్రో ఎంటరైటిస్ కానీ మలేరియాలతో రాష్ట్రం అట్టుడిగిపోతున్నది. ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకుని కంట్రోల్ చేశాము. కానీ ఇది ఇండివిడ్యువల్ బిహేవియర్ మీద ఆధారపడి ఉంటుంది. బిహేవియర్ ఛేంజ్ అవసరం. కేవలం అవేర్‌నెస్ ద్వారానే సాధ్యం అవుతుంది కనుక అవేర్‌నెస్ ప్రోగ్రాం పెద్దయెత్తున చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు ముఖ్యంగా త్రాగిన వారు విచక్షణా జ్ఞానాన్ని కోల్పోవడం వల్ల సేఫ్ సెక్స్‌కు పాల్పడకపోవడం వల్ల ఈ వ్యాధి వస్తోంది. శ్రద్ధ తీసుకోవాలి. సింగిల్ గోల్ పెట్టాలి. రేపటి నుంచి అని కాకుండా ఈ రోజు నుంచే అవేర్‌నెస్ ప్రోగ్రాం తెచ్చి కంటిన్యుయెస్‌గా అమలు చెయ్యాలి. రెస్ట్‌లెస్‌గా పని చేస్తే, మన రాష్ట్రంలో ప్రజలకు ఆరోగ్యం ఇవ్వగలుగుతాము. మన పార్ట్‌నర్‌కు ఫెయిత్‌ఫుల్‌గా ఉండడం వల్ల

చాలా ఉపయోగం. దాని వల్ల ఈ రోగం రాకుండా ఉంటుంది. మేల్, ఫీమేల్ రేషియో 4:1గా ఉంది. మేల్ ఎక్కువగా ఈ రోగం బారిన పడుతున్నారు. కనుక దయచేసి ప్రతి ఇంట్లో ముఖ్యంగా యువత ఉంటుంది కనుక they must be taught about AIDS and also as to how it spreads. గౌరవ సభ్యుల సూచనలను నోట్ చేసుకోవడం జరిగింది. వారి సూచనల ద్వారా మరింత ప్రయోజనకరంగా ఈ అవేర్‌నెస్ ప్రోగ్రాంను తేవడానికి, ప్రభుత్వ కార్యక్రమంగా చేపట్టడానికి ముందుకు పోతామని తెలియచేస్తున్నాను. కనుక ఖచ్చితంగా ఎయిడ్స్ కంట్రోల్ చేయగలమనే నమ్మకంతో ఉన్నామని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, ఎయిడ్స్ భయంకరమైన వ్యాధి అని అందరికీ తెలుసు. దీనికి మందు లేదు. ముందు జాగ్రత్త తీసుకుంటే తప్ప, కంట్రోల్ చెయ్యలేమని అందరం చెబుతున్నాము. అటువంటి భయంకరమైన వ్యాధికి ప్రభుత్వపరంగా చాలా పెద్ద యెత్తున కార్యక్రమం తీసుకోవాలని అనుకుంటున్నాము. నేను ఒక సూచననిస్తున్నాను. ఈ వ్యాధి చాలా పేద వర్గాలలో ఎక్కువగా ఉంది. సెక్స్ వర్కర్స్‌గా మారుతున్నారు. దీనికి కారణం ఆర్థిక స్థోమత లేక, జీవనోపాధి లేక, మారుతున్నారు. పేదలలో మార్పు రావాలి. అందుకు చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. గ్రామాలలో ఈ వ్యాధి ఉందనేది కనుక్కోడానికి దగ్గరలో పరీక్ష చేసేందుకు ఏర్పాటు ఉండాలి. అటువంటి కేంద్రాలు ప్రస్తుతం లేవు. ఎక్కడో డిస్ట్రిక్ట్ లెవెల్‌లోనో, హైదరాబాదులోనే ఉన్నాయి. నా సూచన ఏమంటే గ్రామ స్థాయి నుంచి, ఈ వ్యాధి విషయంలో నిర్ధారణకు పరీక్షా కేంద్రాలు ఉండాలి. సబ్‌సెంటర్స్ ద్వారా ప్రభుత్వ పరంగా ఎవరయినా పరీక్ష చేసే విధానం పెట్టాలి. పి.హెచ్.సి లెవెల్‌లో దీనిని టెస్ట్ చేసే సౌకర్యం కల్పించాలి. దీనికి మందు లేదు. పబ్లిసిటీ ద్వారా ప్రతి గ్రామంలో ఆడ, మగ తేడా లేకుండా ఈ వ్యాధి వల్ల ప్రాణాలు పోతాయని, బ్రతకరనే విధంగా చేస్తే తప్పకుండా కంట్రోల్ అవుతుందని ఆలోచన. మా మండలంలో ఒకరికి ఈ వ్యాధి వచ్చింది. తాండాలో వచ్చింది. ఆ గ్రామంలో వారు కానీ తాండాలో వారు కానీ, దగ్గర బంధువులు కానీ అతని వద్దకు పోలేదు. ఇప్పటికే ఇది చాలా ప్రమాదకరమైనదని అందరికీ తెలిసింది. ఏ కారణం వల్ల వస్తుందనేది చదువుకున్న వారికీ, చదువు లేని వారికీ కూడా అందరికీ తెలిసింది. దీనిని మరింతంగా ప్రచారం చేస్తే కంట్రోల్ చెయ్యవచ్చు. జన్మభూమి కార్యక్రమంలో ఇదొక భాగంగా తీసుకోవాలి. ప్రత్యేకంగా పి.హెచ్.సి లెవెల్‌లో డాక్టర్స్, నర్సులు, ఎఎన్ఎంలు, సర్పంచ్, ఎం.పి.పిలు అందరినీ ఇన్‌వాల్వ్ చేసి, గ్రామసభల ద్వారా ఏర్పాటు చేసి అవేర్‌నెస్ కార్యక్రమం తీసుకోవాలని కోరుతున్నాను. వీలయితే టెంపరేచర్ చూడడానికి ఉన్నట్లుగా చీప్‌గా ఈ వ్యాధిని కనుక్కోడానికి పరికరాన్ని కనుగొంటే బాగుంటుంది. మశూచి భయంకరమైన వ్యాధి. దానికి వ్యాక్సిన్ ఇచ్చి నియంత్రణ చేస్తున్నాము. ఆ రకంగా ఏదయిన కనుక్కునేందుకు సైంటిస్టులకు ఆదేశాలిస్తే బాగుంటుంది.

SRI YOUNIS SULTAN: I have asked for a specific announcement from the State Government. I would like to know as to what is the amount allocated for the treatment and for bringing in public awareness with regard to AIDS ? I would request the Hon'ble Minister to announce that provision would be made at least in the district headquarters for the treatment of AIDS patients.

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డి: అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా డ్రగ్ విషయం చెప్తాను. సోర్స్ ఆఫ్ ఇన్‌ఫెక్షన్, 1984 నుంచీ సెక్స్యువల్ ట్రాన్స్‌మిషన్ ఎక్కువగా ఉంది. మిగతాది బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్, మదర్ టు చైల్డ్ వస్తుంది. నియోనేటల్ చిల్డ్రన్. సెక్స్ ట్రాన్స్‌మిషన్‌ను సెక్స్ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రాం ద్వారా కంట్రోల్ చెయ్యవచ్చును. బ్లడ్ ట్రాన్స్‌ఫ్యుజన్ విషయంలో బ్లడ్ బ్యాంక్స్‌ను, నర్సింగ్ హోంలను స్ట్రీంలైన్ చెయ్యాలి. మదర్ టు చైల్డ్‌కు సంబంధించి డైరెక్ట్‌గా గవర్నమెంట్ ఇంటర్‌విన్ అయి కంట్రోల్ చెయ్యడానికి అవకాశం ఉంది. సౌత్ ఆఫ్రికాలో నెవిరాపెయిన్ అని డ్రగ్ ఇస్తున్నారు. మదర్‌కు ఒకటి, చైల్డ్‌కు ఒకటి ఇంజెక్షన్ ఇస్తారు.దాని వల్ల 30 శాతం నుండి 12 శాతానికి తగ్గిస్తున్నారు. అక్కడి మాదిరిగానే మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కూడా నెవిరాపెయిన్ ఇంజక్షన్‌ను హాస్పటల్స్‌లో పెట్టడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్) : అధ్యక్షా, ఈ ఎయిడ్స్ మహమ్మారి క్యాన్సర్ కంటే భయంకరమైనదిగా ఉంది. ఈ వ్యాధి పేద వారిలో ఎక్కువగా వచ్చే పరిస్థితి ఉంది. బాంబే, వైజాగ్, దూర ప్రాంతాల నుంచి లారీల ద్వారా ట్రాన్స్‌పోర్ట్ చేసే వారు ఉంటారు. నేషనల్ హైవేలలో దాబాల వద్ద విటులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా వచ్చే దానికి ఎక్కువ అవకాశం ఉంది. దాని వల్ల ఈ వ్యాధి రావడానికి అవకాశం ఎక్కువగా ఉంది. అటువంటి చోట్ల ఎక్కువగా ప్రచారం చెయ్యాలి. డ్రయివర్స్ ఏదో రకంగా ఆకర్షించబడి, ఈ వ్యాధికి గురి కావడం జరుగుతోంది. ట్రాన్స్‌పోర్టేషన్‌లో డ్రైవర్స్ రోజుల తరబడి ఇల్లు వదలి ప్రయాణం చెయ్యడం, ఏదో రకంగా ఇటువంటి వాటికి ఆకర్షింపబడతారు. అటువంటి ప్రదేశాలలో దీనిపై మంచి మెసేజ్ ఇచ్చే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యాలి. లేకపోతే ప్రక్కన గ్రామాలకు వ్యాధి వ్యాపించే ప్రమాదం ఉంది. గ్రామాలలో ఈ వ్యాధి వచ్చినా, బయటకు చెప్పకుండా ఊరుకుంటారు. దీనిని కంట్రోల్ చెయ్యడానికి ఏ విధంగా చర్య తీసుకుంటారో తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారికి అనేక సమస్యలున్నాయి. రైతులకు మినిమం ప్రైస్ విషయంలో, ఫుడ్ ఫర్ వర్క్ ఈ రకంగా చాలా ఉన్నాయి. వారు అన్నిటి మీద ఆసక్తి చూపుతున్నారు. దీని విషయంలో కూడా ఎక్కువగా ఆసక్తి చూపి, ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొని, ప్రజలను చైతన్యవంతులను చెయ్యాలని కోరుతున్నాను.

మ . 2.20

డా . ఎం .ఎస్ . పార్థసారథి (కదిరి) :- ముఖ్యముగా , ఈ ఏడ్స్ వ్యాప్తికి మూల కారణం అయిన , వ్యభిచారానికి కారణమైన అమ్మాయిలను తరలించే బ్రోకర్సు వున్నారు . ఎక్కువ భాగం వ్యభిచారుల సెల్ఫ్ ఇంటరెస్టు కంటె, బ్రోకర్సు చెప్పే మాయమటలు ఎక్కువగా వున్నాయి. నా కాన్‌స్టిట్యుయెన్సిలో, పక్కన వున్న నల్లమడ కాన్‌స్టిట్యుయెన్సిలో జరుగుతున్నది . వారినిపట్టుకునివచ్చినా కూడా చట్టంలో వున్న లొసుగుల కారణంగా వారు వేగంగా బయటకు వస్తున్నారు. టిమీద పనిష్‌మెంటు ఎక్కువగా లేకపోవడం వల్ల బయటపడుతున్నారు . ఆ చట్టాలను చాలా స్ట్రింజెంటుగా చేయాల్సిన అవసరం వుంది . హండ్రెడ్‌మర్డర్స్ చేసిన వ్యక్తికన్నా ఏయిడ్సు గల ఒక వ్యక్తి ప్రమాదకారి – ఒక స్త్రీ ద్వారా కొన్ని వందల మందికి వినాశనం కలుగుతుంది . కాబట్టి, ఆ బ్రోకర్స్‌పై చాలా స్ట్రింజెంటుగా చట్టాలు చేయవలసిన అవసరం వుంది . చట్టంలో చాలా లాప్స్ ఉన్నాయి . మా ఏరియా నుంచి ఒక ఎస్ . ఐ వెళ్లి బాంబె రెడ్‌లైట్ ఏరియా నుంచి మొత్తం 15 మందిని తీసుకొచ్చి స్టేషన్‌లో పెడితే – పట్టుకోగలిగినా, 7 రోజులో బెయిల్ వచ్చింది . ఇక్కడికి తీసుకువచ్చారు . మళ్లీ మాకు అక్కడికి పంపించాలి . మేము వెళ్లిలేము – వెళ్లడానికి డబ్బులు ఇస్తావా లేదాయని చెపితే కలక్టు చేసి ఇవ్వడం జరిగింది . లేకుంటె, మీ మీద 15 మంది దాడి చేసే పరిస్థితి వుందని అన్నారట . కాబట్టి, తీసుకుని వచ్చినా కూడా ఏమి చేయలేకపోయారు . బ్రోకర్లు మాయమాటలు చెప్పినా సరె, పనికోసం వచ్చామంటున్నారు . సింపుల్ కారణం చెప్పి చట్టం నుంచి బయటకు వచ్చే పరిస్థితి వుంది . అందుకు చట్టం చేయవలసినఅవసరం వుంది . ఆయుర్వేదం, హోమియోపతి, అల్లోపతిలో కూడా ఇంతవరకు మెడిసిన్ తయారురు చేయలేదు . అటువంటి క్లిష్టమైన వ్యాధికి ఆయుర్వేదం, హోమియోపతిలో అనేకరకాలైన పరిష్కార మార్గాలు వున్నాయి . కాబట్టి, గవర్నమెంటు దానికి ఫండ్సు కేటాయించి చేసినట్లయితే రెమిడిస్ వస్తాయి . అందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను . ఈ మైక్రో వైరస్ అనేది ఉపయోగంలోకి తీసుకురావడానికి వీలు వుందా లేదా? వీలు వుంటె, మనం ఎయిడ్స్ వైరస్‌పై ప్రయత్నం చేస్తున్నామా లేదా? ఇంకొకటి, మన దగ్గర హైదరాబాదులో, ఆంధ్రలో ఈ హైడ్రోడ్రగ్స్ ప్రైవేటు కంపెని 14 రకాలైన ఆంటి డ్రగ్స్‌ను తయారు చేస్తున్నది . ఫార్ములేషన్ కొరకు మరియు టాక్సు ఎగ్జంప్షన్ కొరకు అడగడం జరిగింది . దాని విషయంలో ఏమైనా ప్రయత్నం చేశారా? కొద్దొగొప్పో పేషంట్సు సర్వైవ్ కావడానికి అవకాశం వుంది . దానికి సంబంధించిం ఆలోచన వుందా? ఈ రెండు విషయాలను చెప్పాల్సిందిగా కోరుతున్నాను .

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, చాలా మంది మాట్లాడారు . అది కాకుండా, కొన్ని మంచి సజెషన్స్ కూడా వారు మాట్లాడినప్పుడు వచ్చాయి . ఈ సజెషన్స్ అన్ని కూడా చాలావరకు ఉపయోగపడతాయి . మినిష్టరుగారు చాలావరకు డేటా ఇచ్చారు . అయితే, మనం ఆలోచించవలసింది ఇప్పుడు ఎయిడ్స్ కేసులు వస్తే చాలా మందిని ఎనాలిసిస్ చేశాము . వేల మంది చనిపోవడం జరుగుతున్నది . ఇప్పటికి అయితే డ్రగ్స్ లేవు . ఉన్నాయని చెప్పి చాలా వరకు పబ్లిసిటి ఇచ్చుకొని కొంత మంది మోసం చేయడం జరుగుతున్నది . ఇది, ఆల్ ఇంటర్వెన్షన్ పెట్టి కంట్రోలు చేస్తే తప్ప ఏ మాత్రం ఆపలేము . మల్టిపుల్ ఎపిడమిక్స్ అవుతున్నది . ఒక జిల్లాలో వుంది, ఒక జిల్లాలో లేదు అని కాదు . స్లోగా అది స్ప్రెడ్ అయ్యే ప్రమాదం వుంది . ఇంతకు ముందు శ్రీ రెడ్యానాయక్ చెప్పినట్లు, తండాల్లో కూడా స్ప్రెడ్ అయ్యే పరిస్థితి వుంది . ఏ విధంగా పోతుందో అర్థం చేసుకోవలసిన అవసరం వుంది . ఎస్‌టిడి . అయితే (సెక్సుయుల్ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్) లేటెస్టుగా ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఆగస్టు, అక్టోబరులో ఎనాలిసిస్ చేస్తే 250 మందిలో 96 మందికి వుంది . అంటె, 38 .4 పర్సెంటు వుంది . ఎస్.వి.మెడికల్ కాలేజీలో 12 . 9 పర్సెంటు వుంది . ఉస్మానియా మెడికల్ కాలేజీలో 41.6 పర్సెంటు వుంది . అంటె మీరు ఎనాలిసిస్ చేసుకోవలసిన అవసరం వుంది . నూటికి 42 మంది ఎవరు అయితే వున్నారో, వారు ఈ సెక్సు వర్కర్స్ కావచ్చు, ఎవరు అయినా కావచ్చు . కొంత మంది అలవాటు అయిపోయి వుండవచ్చు . వేరే ఆల్టర్‌నేటివ్ లేదు . దీనిని ప్రమాదం చేస్తున్నారు . దీనిని ఎనాలిస్ చేసుకోవలసిన అవసరం వుంది .ఎఎన్‌సి – ప్రిగ్నెంటు లెడిస్ వచ్చినప్పుడు టెస్టు చేస్తే, లెడిస్ గుంటూరులో 5. 25 వుంది . 100 ప్రిగ్నెంటు లెడిస్‌కు 5 .25 పర్సెంటు వున్నారు . అంటె, ఇది చాలా సీరియస్‌గా ఎనాలిసిస్ చేసుకోవలసిన అవసరం వుంది . అదేమాదిరిగా, రంగరాయ మెడికల్ కాలేజీలో 4 పర్సెంటు, అనంతపూర్‌లో 2 పర్సెంటు ఈ విధంగా అన్ని జిల్లాలలో కూడా ఇది ఎక్కువగా వుంది . కౌన్సెలింగు గురించి, టెస్టింగు సెంటర్సు గురించి చాలా మంది అడిగారు . ఇది ఎనాలిసిస్ చేస్తే చాలా జిల్లాలలో హై రేటులో వుంది . ఎవరు అయితే డౌట్ వచ్చి, మాకు ఎయిడ్స్ వుందని ,టెస్టు చేసుకుని, డిస్కస్ చేసుకున్నది, ఎనాలిసిస్ సెంటర్సులో శ్రీకాకుళంలో 30 .79 పర్సెంటు వుంది, విశాఖపట్నంలో 38. 46 వుంది, ఈస్టుగోదావరిలో52 .89 పర్సెంటు, కృష్ణాలో 46.51, గుంటూరులో 46.91, ఈ విధంగా ఖమ్మంలో 36.73, కరీంనగర్‌లో 43.0 పర్సెంటు ఉన్నారు . ఖమ్మం హాస్పిటల్‌లో 47 .73 పర్సెంటు, హైదరాబాదులో 388 మందికి టెస్టు చేస్తే 165 మందికి వుంది . 42.33 పర్సెంటు వచ్చింది . 127 మంది అని తెలిసింది . అదేమాదిరిగా, 146 బ్లడ్ బ్యాంక్సు వున్నాయి . శ్రీకాకులంలో వాలంటరిగా ఇచ్చే బ్లడ్‌లో 4 .45 వుంది, శ్రీకాకుళంలో 472 కేసులో 121 పాజిటివ్ వుంది . అంటె 4 .45, ఈస్టు గోదావరిలో 2.43, కృష్ణాలో 1 .12, గుంటూరులో 1 . 56 , ప్రకాశంలో 1 . 59 వుంది . అదేమాదిరిగా, కడపలో 1 . 07, కర్నూలులో 3 .39, చిత్తూరులో 1 . 64 వుంది, ఈ విధంగా అధ్యక్షా, ఆల్‌మోస్టు ఆల్ వుంది . ఖమ్మంలో 1 . 13 వుంది . బ్లడ్‌కు వచ్చే వారిలో 2001లో 1 పర్సెంటు వుందని తేలింది . ఇవన్ని ఎనాలిసిస్ చేసుకోవలసిన అవసరం వుంది . ఇది చాలా ముఖ్యమైన సమస్య . మనం మర్చిపోవొచ్చు గాని, సమస్య మాత్రం మర్చిపోదు . చాపకింద నీరు లాగా వుంది . ఇది ఒక ఎగ్జాంపుల్‌గా తీసుకుంటె, సౌత్ ఆఫ్రికాలో 5 సంవత్సరాలు ఇగ్నోర్ చేశారు . సీరియస్‌గా తీసుకోలేదు అప్పుడు . 5 సంవత్సరాలో మల్టిప్లై అయింది . 3 పర్సెంటు నుంచి 20కి రీచ్ అయింది . అంటె, 100 మందిలో 20 మందికి వచ్చింది . ఇంతకు ముందు మినిష్టరుగారు చెప్పారు . నలుగురిలో ఒక ముగ్గురు మగవారు, ఒక లేడీ వుంది . ఆ విధంగా చూసినప్పుడు, విపరీతంగా ఎరిగింది . ఇది సుడాన్, ఉగాండా, కెన్యా, ఈ దేశాలలో కూడా వుంది . దీనిని రివర్సులో ఆలోచిస్తే, అరికట్టలేము . కాని మనం దీనిని కంట్రోలు చేయడానికి అవకాశం వుంది . ఈరోజు థాయిలాండులో 3 పర్సెంటుకు రీచ్ అయింది . 3 పర్సెంటుకు రీచ్ అయినా కూడా 100 పర్సెంటు కండోమ్సును ప్రమోట్ చేశారు . అందరు మాట్లాడారు, చర్చించారు, డిస్కస్‌చేశారు – అక్కడ పొలిటికల్ పార్టీస్ అందరు కూడా దీనిని ఒక ఉద్యమంలాగా తీసుకుని కంటేన్ చేయగలిగారంటె, దానిని టు పర్సెంటుకు కంట్రోల్ చేశారు . సేమ్ ఎక్సుపిరిమెంట్సు ద్వారా కంబోడియా వారు కూడా 2 పర్సెంటుకు తెచ్చుకోగలిగారు . ఇవన్ని చూసినప్పుడు, తమిళనాడు, ముందుగానే డిస్కస్ చేశారు . ఇవన్ని చేశారు . మనకంటె ఎక్కువగా వారు చేసినా, ఎన్‌జివొ, గవర్నమెంటు గాని, ఎస్‌టిడి కేర్‌గాని, కండోమ్ గాని ఇవన్ని ముందుకు పోయారు . ఈరోజు కంటేయన్ చేయగలిగారు . రెండు పర్సెంటులో వున్నారు . మహరాష్ట్రలో 2 పర్సెంటు కంటె ఎక్కువగా వుంది . మనం కూడా 2 పర్సెంటు రీచ్ అయ్యాము . కర్నాటకలో కూడా బిలో 2

పర్సెంటు వున్నారు . ఎనాలిస్ చేసుకుంటె, చాలా ప్రమాదంగా వుంది . కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, నేషనల్ హైవేస్ ఎక్కడెక్కడ వున్నాయో, అక్కడ బాగా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం వుంది . ఇంతకు ముందు మినిస్టరుగారు చెప్పారు . ఇది కూడా ఎనాలిసిస్ చేసుకోవాలి . 14 సంవత్సంల కంటె లోపు వున్న వారికి 3–3 . 5 శాతం వస్తుంది . 15 నుండి 40 సంవత్సరాల వారికి 87 పర్సెంటు, ఎజ్‌గాని, ప్రొడక్టివిటి ఏజ్ గాని, సెక్సు యొక్క సామర్థ్యాన్ని గాని, తీసుకుంటె, 80 పర్సెంటు వస్తుంది దిసి ఈజ్ ది బిగ్గెస్టు కన్‌సన్. మంచి శక్తివంతంగా వుంటారు . దేశానికి ప్రొడక్టివిటి పర్పస్‌లో వుంటారు . జాతి నిర్వీర్యం అయ్యే పరిస్థితి వుంది . ఇది అందరు ఆలోచించాలి . దీనిని ఏ విధంగా అరికట్టాలో ఆలోచించుకోవాల్సిన అవసరం వుంది . ఈ విషయాలు చూస్తే, ఏ విధంగా స్ప్రెడ్ అవుతోంది అని చూస్తే, హెటిరో సెక్సుయుల్‌గా 82 .5 పర్సెంటు కారణం – ఒక మాట చెప్పాను . 100 పర్సెంటు కండోమ్స్ వాడితే ఈ 82 . 5 పెర్సెంటును తగ్గించే అవకాశం వుంది .

మ 2.30

అదే మాదిరిగా 146 బ్లడ్ బ్యాంక్స్ ఉన్నాయి. దానిని మనం ఇంకా కంట్రోలు చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు గవర్నమెంట్ లెవల్లో 46 ఉన్నాయి. ఛారిటబుల్ అండ్ ఆల్సో గవర్నమెంటాఫ్ ఇండియా రెండూ చూస్తే 11 ఉన్నాయి. ప్రైవేట్‌వి 89 ఉన్నాయి. గవర్నమెంట్‌వి హైదరాబాదులో 12 ఉన్నాయి. అన్ని డిస్ట్రిక్ట్స్ కలిపి 34 ఉన్నాయి. ఇవి కూడా కంట్రోలు చేయగలిగితే 5 శాతం కంట్రోలు చేసుకునే అవకాశం ఉంది. డ్రగ్స్ వాడుతున్న వారిలో 4.5 శాతం. బార్బర్స్ ద్వారా షేవింగ్ చేయించుకునే వారికి వస్తుంది. అలాగే సిరంజెస్, నీడిల్స్ ద్వారా ఇంజెక్షన్స్ ఇచ్చేదాని ద్వారా స్ప్రెడ్ అవుతున్నది. మదర్ టు చైల్డ్ వల్ల మొత్తం 8 శాతం స్ప్రెడ్ అయ్యే అవకాశం ఉంది. ఇంతకు ముందు రవీంద్రనాధ్ రెడ్డి గారు మంచి పాయించ్ చెప్పారు. చాలా సంతోషం. మదర్ అండ్ చైల్డ్‌ని ఐడెంటిఫై చేయాలి. ప్రెగ్నెంట్ లేడీని ఐడెంటిఫై చేసి ఈరోజు సౌత్ ఆఫ్రికాలో 30 నుంచి 12 శాతానికి వచ్చారు. ఈ క్యాటగిరీలో మనం తేవచ్చు. కానీ ఓవరాల్‌గా ఆల్ ఇంటర్వెన్షన్స్ అవసరం. అయితే మీరు చెప్పిన దాని ప్రకారం ప్రివెంటివ్ డ్రగ్ చైల్డ్‌కి మదర్‌కి కూడా ఇవ్వడం కోసం ఎక్జామిన్ చేయడం కొంచెం కాస్ట్ అవుతుంది. అయినా కూడా ఎక్జామిన్ చేసి we will implement it. It is a very good suggestion. I thank him. సెక్స్ గురించి మాట్లాడారు. బ్రోకర్స్ ఎవరైతే ఉన్నారో వారు తీసుకు వస్తున్నారు. ఈ సెక్స్ వర్కర్స్‌పై చట్టం కూడా సరిగా యాక్ట్ చేయలేకపోతున్న విధానం ఉంది. దీనిని చర్చించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే సెక్స్ వర్కర్స్‌ను ఒక ప్లేస్ నుంచి ఇంకో ప్లేస్‌కు మార్చినంత మాత్రాన, అరెస్టు చేసినంత మాత్రాన వీరి యాక్టివిటీ ఆగడం లేదు. యాక్టివిటీ ఆగకపోగా డిసీజ్ ట్రాన్స్‌ఫర్ అవుతున్నది. ఒక ప్లేస్ నుంచి ఇంకో ప్లేస్‌కు తీసుకుపోతే అక్కడ కూడా అర్థం కాకుండా స్ప్రెడ్ అయ్యే అవకాశం ఉంది. దీనిని ఏ విధంగా ఆలోచన చేయాలన్నప్పుడు ఇంతకు ముందు మంత్రి గారు చెబితే నవ్వారు కాని ఎవరైతే సెక్స్ వర్కర్స్ ఉన్నారో వారు సెంట్ పర్సెంట్ కండోమ్స్ ఉపయోగించాలి. అదర్‌వైజ్ ఎలా చేయకపోతే చాలా వరకు కంట్రోలు చేసే అవకాశం ఉంటుంది. దానిని చాలా సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. పోలీసులు హెరాస్ చేయడం అక్కడ నుంచి తెచ్చి వదిలిపెడితే దాని వల్ల తగ్గడం లేదు. ఇంకా పెరిగే ప్రమాదం ఉంది. అదే మాదిరిగా వేణుగోపాల రెడ్డి గారు స్టిగ్మా గురించి మాట్లాడారు. దీనకి ఏ విధంగా పబ్లిసిటీ ఇవ్వాలో చెప్పారు. సుల్తాన్ గారు ఎంత ఖర్చు పెట్టారు అని అడిగారు. రు.21.71 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఐఇసి క్రింద ఇందులో కూడా మీరు చూస్తే రు. 2.6 కోట్లు ఖర్చు పెడుతున్నాము. హయ్యర్ ఎయిడెడ్ గ్రూప్స్ క్రింద రు.10.6 కోట్లు ఖర్చు పెడుతున్నాము. బ్లడ్ సేఫ్టి క్రింద రు.2.09 కోట్లు ఖర్చు పెడుతున్నాము. నేను ఒక్కటే ఆలోచిస్తున్నాను. దీని మీద ఎంత ఖర్చు పెట్టినా ఇది అవసరం. ఎందుకంటే ఒక్కసారి ఎపిడిమిక్ పెరిగిపోయిన తరువాత ఎవరమూ కంట్రోల్ చేయలేము. రాబొయే బడ్జెటులో ఎంత డబ్బు కావాలన్నా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిని ఏ విధంగా కంట్రోలు చేయాలో ఆలోచించండి. ఇంటర్వెన్షన్స్ హండ్రెడ్ పర్సెంట్ కండోమ్స్ ప్రమోట్ చేయడం కాని ఇవన్నీ చేయాలని చెప్పడం జరిగింది. ఇవన్ని వర్కవుట్ చేస్తున్నామని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. రెడ్యా నాయక్ గారు డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు లెవల్లో డయాగ్నస్టిక్ సెంటర్స్, పిహెచ్‌సిలో పెడతారా అని అడిగారు. మనం ఒక్క విషయం ఆలోచించ వలసిన అవసరం ఉంది. ఇంతకు ముందే చెప్పాను. ఇక్కడ మనం మెయిన్‌గా చేయగలిగింది సెక్స్యువల్ ట్రాన్స్‌మిషన్ డిసీజెస్‌ను ఎనలైజ్ చేయడం కోసం అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో

పెట్టగలిగినట్లయితే అది ఏ విధంగా స్ప్రెడ్ అవుతుంది అన్న అవగాహన వస్తుంది. We wanted to start at the District Head Quarters. ఇప్పుడైతే కొన్ని లిమిటెడ్‌గా ఉన్నాయి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో స్టార్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము.

ఎవరైతే ప్రెగ్నెంట్ లేడీస్ ఉన్నారో యాంటీ నేటల్ సెంటర్స్ జిల్లాల వారీగా దానిని ప్రివెంట్ చేయడానికి అన్ని జిల్లాల్లో దీనిని స్టార్ట్ చేయవలసిన అవసరం ఉంది. అదే మాదిరిగా కౌన్సిలింగ్ అండ్ టెస్ట్ సెంటర్స్ 26 మాత్రం ఉన్నాయి. వీటిని ఎనలైజ్ చేసుకుని కనీసం నియోజక వర్గాలలో ఉండే రిఫరల్ హాస్పిటల్స్ ఆర్ మేజర్ పిహెచ్‌సిలలో పెట్టగలిగినా, అలాగే ప్రతి కాన్‌స్టిట్యుయన్సీలో ఒక సెంటర్ పెట్టగలిగినా డేటా వస్తుంది. అది కూడా కాన్‌స్టిట్యుయన్సీకి ఒక సెంటర్ పెట్టడానికి నిర్ణయం తీసుకుంటున్నాము. ఆ విధంగా ఎవ్రీ కాన్‌స్టిట్యుయన్సీలో ఒక సెంటర్ ఉంటుది. అదే మాదిరిగా బ్లడ్ బ్యాంక్స్ 146 ఉన్నాయి. అన్ని జిల్లాల్లో ఉన్నాయి. ఇవన్నీ కూడా రీజియనల్ సెంటర్స్‌లో ఫ్రూట్‌ఫుల్‌గా చేయవలసిన అవసరం ఉంది. ఈ 146 బ్లడ్ బ్యాంక్స్‌ను ఎనలైజ్ చేసుకుంటే చాలా వరకు కంట్రోలు చేసుకునే అవకాశం ఉంటుంది. ఏదైతే లోకల్ బాడీస్ జడ్‌పిటిసిలను, పిహెచ్‌సిలలో ఉన్న డాక్టర్లను, ఎఎన్‌ఎమ్ లను అందరినీ సెన్సిటైజ్ చేయవలసిన అవసరం ఉంది. వీటిని సెన్సిటైజ్ చేసినప్పుడు – ఇటీవల డయల్ యువర్ సిఎమ్ ప్రోగ్రామ్‌లో చాలా మంది రెస్పాండ్ అయ్యారు. సమస్య యొక్క తీవ్రతను వారు గుర్తించారు కానీ దీనిపైన అడిషనల్‌గా ఇంకా సమాచారం కావాలన్న పరిస్థితికి వచ్చారు. బ్రోచర్స్ కాని, పాంప్లేట్స్ కాని, ఇన్‌ఫర్మేషన్ కాని ప్రతి ఒక్కరికి అందుబాబులోకి తీసుకురావలసిన అవసరం ఉంది. అందుకే ప్రభుత్వం కూడా ఆలోచించింది. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో డిస్పోజబుల్ నీడిల్స్‌ను ఉపయోగించమన్నాము. అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆలోచన చేస్తే 70, 80 పైసలవుతుంది. అయినా కూడా ఫర్వాలేదు. ఎంత చేయగలిగితే అంతా చేస్తే చాలావరకు కంట్రోలవుతుంది అనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం కూడా తీసుకున్నామని తెలియజేస్తున్నాను.

పంచాయతీరాజ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్‌ను, స్కూల్స్‌ను, యూనివర్శిటీస్‌ను, కాలేజీలను సెన్సిటైజ్ చేయడం కోసం పెద్ద ఎత్తున ప్రోగ్రామ్ తీసుకోవాలని అనుకుంటున్నాము. అదే విధం గా ప్రిజన్స్‌లో ఉండే వారిలో అవగాహన కలుగజేయాలి. కమర్షియల్ సెక్స్ వర్కర్స్‌లో కూడా దీనిపైన అప్రోచ్ తీసుకురావలసిన అవసరం ఉంది. వారిని ఊరికే హెరాస్ చేస్తే కాదు. వారి యొక్క ఓరియెంటేషన్ లో మార్పు తీసుకురావాలని, వారు కండోమ్స్ ఉపయోగించుకునే విధంగా దానిని కూడా ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. రెలీజియస్ లీడర్స్ మాట్లాడితే బాగా ఉపయోగపడుతుంది. ప్రజలు నమ్ముతారు. అన్నిటికంటే ముఖ్యంగా పొలిటికల్ పార్టీ లీడర్స్ , ఎమ్‌ఎల్‌ఏలు, ఎమ్‌పిలు ప్రతి మీటింగ్‌లో లాస్ట్‌లో రెండు, ఐదు నిముషాలు దీని గురించి మాట్లాడగలిగితే బ్రహ్మాండమైన మెసేజ్ పోతుంది. నేను మిమ్ములను అందరినీ కోరుతున్నాను. ఇది మన బాధ్యతగా తీసుకుందాము. ఇది స్ప్రెడ్ అయిన తరువాత ఎవరూ కాపాడలేరు. దీనిని పెద్ద ఎత్తున మనం ప్రోగ్రామ్ తీసుకోవలసిన అవసరం ఉంది. మీకు అందరికీ లిటరేచర్ టైమ్ టు టైమ్ పంపిస్తాము. దయచేసి మీరు కూడా దానిని గురించి మాట్లాడవలసిందిగా మిమ్ములను కోరుకుంటున్నాను.

అదే మాదిరిగా ఈ రోజు వాలంటరీ ఎన్‌జిఓస్ కాని ఇంకా మిగిలిన వారిని అందరినీ కూడా ప్రమోట్ చేయాలనుకుంటున్నాము. వారిని అందరినీ పెద్ద ఎత్తున ప్రమోట్ చేసి ఈ రోజు ఇన్‌ఫర్మేషన్ కూడా ఎనలైజ్ చేస్తున్నాము. ఫోర్ టైప్స్ ఆఫ్ క్యాటగిరీస్ నేను ఇంతకు ముందు చెప్పాను. మొత్తం ఇన్‌ఫర్మేషన్ గ్యాదర్ చేసి ప్రతి నెల మానిటర్ చేయాలి. అవసరం అయితే ఎమ్‌ఎల్‌ఏలకు బ్రోచర్స్ పంపిస్తాము. మీ మీ నియోజకవర్గాలలో మీకు ఐడియా ఉంటుంది. మీ ప్రాంతంలో ఏ విధంగా ఉందీ తెలుసుకుని మీ ఆలోచనలతో ప్రజలను చైతన్యవంతం చేయవచ్చు. చాలా మంది చాలా సూచనలు చేశారు. నేను కూడా ఈ సభ ద్వారా కోరుతున్నాను. అవసరం అయితే దీనిని గురించి మూడు, నాలుగు నెలలకు ఒకసారి చర్చించవలసిన అవసరం ఉంది. ఈ రోజు శాసన సభలో మనం చర్చిస్తున్నామంటే ప్రజలలో సీరియస్‌నెస్ వస్తుంది. ఆ విధంగా ప్రజలలో ఒక అలవాటు అవుతుంది. సమాచారం ఈజీగా తెలుస్తుంది. ప్రభుత్వం ఈ విషయంలో దృఢ సంకల్పంతో ఉన్నాము. మీరు ఇచ్చిన సూచనలు

దృష్టిలో పెట్టుకుని, ఇవన్ని దృష్టిలో పెట్టుకుని యాక్షన్ ప్లాన్ చేసి అవన్ని ఇంప్లిమెంట్ చేద్దాము. ప్రతి ఒక్క నెలా ఏ పరిస్థితిలో ఉన్నాము, తగ్గిందా, పెరిగిందా అని పరిశీలించుకోవాలి. పోయిన సంవత్సరం కంటే తగ్గించగలిగాము. కర్టయిల్ చేయగలిగాము. ఇవన్ని కూడా చేస్తామని తెలియజేస్తున్నాను. అయితే ఈ రోజే మారిపోతుంది, ఈ రోజే మనం చేస్తాము, మొత్తం తగ్గిపోతుంది అని కాదు. కనీసం కర్టెయిల్ చేయవచ్చు. ఎయిడ్స్ వచ్చిన వ్యక్తికి చనిపోయేవరకు కంటిన్యూ అవుతుంది. ఒకవేళ అతను స్ప్రెడ్ చేస్తే భయంకరంగా వచ్చే పరిస్థితి. అవేర్‌నెస్ వస్తే చాలావరకు కంట్రోల్ అవుతుంది. ఎయిడ్స్ వచ్చిన వ్యక్తిని అన్‌టచ్‌బుల్‌గా చూడడం, ఊరినుంచి వెలివేయడం , ఆ వ్యక్తిని చిత్రహింసలు పెట్టడం, హాస్పిటల్‌లో అడ్మిట్ చేయకుండా ఉండడం ఇవన్నీ చూస్తున్నాము.
మ. 2.40

ఇది సోషల్ స్టిగ్మా. మనం అంతా ముందుండి వీరిని ఆదుకోవలసిన అవసరం వుంది. వారి పట్ల , వారి కుటుంబాల పట్ల మనం ఉదారంగా వుంటూ , ఆదుకోవాలి. వారిని అన్ని విధాలా ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని, అందరూ సహకరించాలని కోరుతున్నాను. నేను ఒకటే కోరుతున్నాను. ఇంతకుముందు అసెంబ్లీలో ఎయిడ్స్ గురించి స్లోగన్ యిచ్చాము. Let us break the silence and talk about AIDS and let us protect our people. This is my request. తప్పకుండా మీరందరూ ఈరోజు నుండి మాట్లాడతారని, పూర్తిగా సహకరిస్తారని భావిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి కన్సెర్న్ విన్నాము. ఇట్ ఈజ్ అన్‌ఫార్చునేట్ అధ్యక్షా. Presently, we have the dubious distinction of being in the second place among the States in the country. మీరు యిచ్చిన ఫిగర్స్ ప్రకారం మూడున్నర లక్షల known ఎయిడ్స్ కేసెస్ వున్నట్లు తెలుస్తోంది. అన్‌నౌన్ ఎయిడ్స్ కేసెస్ ఎన్ని వున్నాయో తెలియదు.

డా. యన్. జనార్ధనరెడ్డి: They are HIV cases. ఎయిడ్స్ కేసెస్ 1222 మాత్రమే. మూడున్నర లక్షలని చెప్పింది హెచ్ఐవి కేసెస్.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: బేసిక్ సమస్యల్లా హెచ్ఐవి ఎటాక్ అయిన తరువాత ఫుల్ బ్లోన్ ఎయిడ్స్ రావడానికి నాలుగు సంవత్సరాల దాకా పడుతుంది. అక్కడ మేజర్ ప్రాబ్లం వుంది. ఈ మూడు, నాలుగేళ్లలో మేజర్ డ్యామేజ్ జరుగుతుంది. బ్లడ్ టెస్టింగ్ సెంటర్స్ చాలినన్ని వున్నాయని, బ్లడ్ టెస్ట్‌లు చేయించుకోవచ్చునని మీరు అంటున్నారు. Number of centres wherein blood tests can be conducted వాటి సంఖ్యను ఎంత ఎక్కువ పెంచుతే అంత మంచిది. ప్రతి పిహెచ్‌సిలో ఈ సదుపాయం వుండాలి. Money should not become a constraint for this programme at all. ప్రతి పిహెచ్‌సిలో ఈ కార్యక్రమం పెట్టండి. యాంటీ నేటల్ ప్రోగ్రామ్‌లో 5 శాతం వుందని చెప్పారు. Let every ante-natal centre everywhere and anywhere ప్రతి చోట ఈ టెస్ట్ కంపల్సరీ చేయండి. ఈయొక్క సెంటీబ్యాక్టీరియల్ పీరియడ్‌లో సఫిషియంట్ డ్యామేజ్ జరుగుతుంది. దాన్ని కర్బ్ చేయడానికి చాలా ఎక్కువగా కృషి చేయాలి. ఈ పరిస్థితుల్లో ఎయిడ్స్ గ్రోత్‌ను అరికట్టడం కోసం అసెంబ్లీలో చర్చ చేసినంతమాత్రాన సరిపోదు. 11వ అసెంబ్లీలో యిది మూడవసారి చర్చించడం . ఈ చర్చల వల్ల ఫలితాలు రావడం లేదు. డ్యూబియస్ డిస్టింక్షన్ పెరుగుతోంది. మనం దేశంలో ఈ గ్రోత్‌లో రెండవ స్థానంలో వున్నాము. నంబర్ ఆఫ్ టెస్టింగ్ సెంటర్స్ పెరగాలి. ప్రతి పిహెచ్‌సి లెవెల్‌లో టెస్ట్ చేయబడాలి. యాంటీ నేటల్ వుమెన్‌ను ప్రతి ఒక్కరినీ టెస్ట్ చేయాలి. కనీసం ఇంటర్‌మీడియేట్ లెవెల్‌లో సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది. ప్రతి ఒక్కరు ఎయిడ్స్ గురించి కనీస అవగాహన కలిగి వుండాలి. ప్రతి వ్యక్తికి చదువు ఎంత కంపల్సరీనో, సెక్స్ ఎడ్యుకేషన్ కూడా అంతే కంపల్సరీ అవుతేనే తప్ప ఈ మినేస్‌ను టోటల్‌గా కంట్రోల్ చేయలేము అనే భయం నాకుంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు యిది ఒక సోషల్ స్టిగ్మా. మొత్తం సొసైటీనే నిర్వీర్యం చేసే పరిస్థితి వస్తుంది. ఒక ఇంటిలో ఒక వ్యక్తికి హెచ్ఐవి వుంటే, కుటుంబం మొత్తాన్ని దూరంగా

వుంచే ప్రమాదం వుంది. ఇటువంటి పరిస్థితుల్లో మనం చాలా జాగ్రత్తగా వుండాలి. We are now in the second place. Whether one likes it or not. One has to know about it. This has become a big social stigma. If anyone contacts HIV or AIDS the entire family is down the line. Therefore, no amount of money should become a constraint for this programme. అవసరమైతే, డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు ఆపి అయినా సరే, ఈ మహమ్మారిని అరికట్టడం కోసం ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించి, చర్యలు తీసుకోవాలి. దేశంలో వున్న పెద్ద రాష్ట్రాలలో ఎయిడ్స్‌కు సంబంధించి మనది చిట్టచివరి రాష్ట్రం కావాలనేది నా కోరిక. ఎయిడ్స్‌కు సంబంధించి ఎంత ఎక్కువ చేతనయితే అంత ఎక్కువ కృషి ఈ ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారు చెప్పినట్లు సెక్స్ ఎడ్యుకేషన్, ప్రజలను ఎడ్యుకేట్ చేయడం చాలా అవసరం . డిపార్ట్‌మెంట్ వారిని యాక్షన్ ప్లాన్ తయారుచేయండని అన్నాము. వేరియస్ ప్రాజెక్టుల ద్వారా ఆల్ ఓవర్ ది వరల్డ్ ఎలా చేశారు, మనం ఎలా చేయాలనేది గమనిస్తున్నాము. ప్రజలను ఎడ్యుకేట్ చేసే విషయంలో స్కూల్స్, కాలేజెస్, యింటర్‌మీడియేట్ ఆన్‌వర్డ్స్ ఎలా చేయాలో, అలా చేస్తున్నాము. యాంటీ నేటల్ కేర్‌కు సంబంధించి సెకండ్ టెస్టింగ్ చేయాలనే పాలసీ కూడా వుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరఫున యన్ఎసివో, సెంటినల్ సర్విలెన్స్ సెంటర్స్ వున్నాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వుంది చేయకూడదని. It is purely annonomous and un-linked with this. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ చాలా క్లియర్‌గా చెప్పింది '' మీరు టెస్ట్ చేసి ఫలానా వారికి వుందని చెబితే వారి జీవితం నరకం అవుతుంది'' అని. మనం అయినా చాలా జాగ్రత్తగా ఎవేర్‌నెస్ బిల్డప్ చేయడానికి చేస్తున్నాము. అది డిలింక్ చేయవలసి వున్నది. అన్నీ నియోజకవర్గాల్లో కౌన్సిలింగ్, టెస్టింగ్ సెంటర్స్ పెట్టుకుంటే బాగుంటుంది. మీరు చెప్పిన యిన్‌ఫర్మేషన్ వాడుకుంటాము.రాజశేఖరరెడ్డిగారు డిస్కషన్స్ వినకముందు చాలా ఈజీగా తీసుకున్నారు. చర్చలో పాల్గొన్న తరువాత మార్పు కనబడుతోంది. వారిని రియల్‌గా అప్రిషియేట్ చేస్తున్నాను. డెప్త్‌కి పోనప్పుడు ఈజీగా తీసుకుంటాము. మనం అందరం ఈ యిస్యూకి సంబంధించి ఎప్పటికప్పుడు ఆలోచించుకుందాము. కావాలంటే యింకా ఏవిధంగా చేయాలో చేద్దాము. చర్చ విస్తృతంగా జరుగుతే తప్ప , ప్రతి ఒక్కరిలో అవగాహన పెరుగుతే తప్ప పూర్తిగా కంట్రోల్ చేయలేము. It is a reality. మరొకసారి పూర్తిగా సహకరించవలసిందిగా మీ అందరినీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్: హౌస్‌ను రేపు ఉదయం 8. 30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి 27.12.01 ఉదయం 8. 30 గంటలకు సమావేశమగుటకు గాను, మధ్యాహ్నం 2. 47 నిముషములకు వాయిదా పడింది. )